www.manatelangana.news

Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 236 | గురువారం | 15 ఫిబ్రవరి, 2018

...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00



10

థైరాయిడ్‌కు సముద్ర ఉత్పత్తులతో చికిత్స



- త్వరలో ఔషధ ఉత్పత్తి
- కోచి సముద్ర చేపల పరిశోధన సంస్థ వెల్లడి



బహుదూరపు బాటసారులు

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి, పరిసర గ్రామాల్లో సైబీరియా పక్షుల సందడి

మన తెలంగాణ / తుంగతుర్తి: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని మారుమూల పల్లెల్లో సైబీరియన్ పక్షుల సందడి మొదలయింది. వేల మైళ్ల దూరం నుంచి వచ్చే అతిథులతో చెరువుల పరిసర ప్రాంతాలు, గ్రామాలలోని వృక్షాలు కళకళలాడుతున్నాయి. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పస్తాల, బండ రామారం గ్రామాల్లో ఈ మొదలైంది. డిసెంబర్, జనవరి నెలల నుండి పక్షులరాక ప్రారంభమైందని ఆయాగ్రామాల వారు చెబుతున్నారు. సైబీరియన్ పక్షుల రాకను గ్రామస్థులు శుభసూచకంగా భావిస్తారు. ఏ ఒక్క సంవత్సరమైనా ఈ పక్షులు రాకుంటే ఆ ఏడాది కరువు వస్తుందని ఆయా గ్రామాల ప్రజల విశ్వాసం. జనవరి నెల నుండి సైబీరియన్ పక్షులు తరువాయి 6లో

ఢిల్లీలో ముజాహిదీన్ ఉగ్రవాది కరీజ్ ఖాన్ అరెస్టు

10



నీటివాటాపై నిలదీద్దాం



ప్రాజెక్టుల వారీ కేటాయింపుల తర్వాతనే కృష్ణ, గోదావరి బోర్డుల పరిధిని నిర్ణయించాలని డిమాండ్

పోలవరం ముంపు ముప్పుపై అధ్యయనం జరిపించేలా కేంద్రంపై ఒత్తిడి • నేటి ఢిల్లీ జలవనరుల సమావేశానికి రాష్ట్ర వ్యూహం ఖరారు


మన తెలంగాణ/ హైదరాబాద్: కృష్ణా, గోదావరి నదుల్లో రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన వాటాపై గట్టిగా పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం జరుగనున్న సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై బుధవారం జలసౌధలో ఇరిగేషన్ అధికారులతో మంత్రి హరీశ్‌రావు సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపుల ప్రక్రియ అనంతరమే కృష్ణా, గోదావరి బోర్డుల పరిధిని ట్రిబ్యునల్ ద్వారా ఖరారు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరనుంది. రైతుల ప్రయోజనాలకు నష్టం కలిగే విధంగా ఆంధ్రప్రదేశ్ చేసిన ప్రతిపాదనలను తిప్పికొట్టే అంశంపై కూడా చర్చ జరిగింది. పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల రాష్ట్రంలోని చారిత్రక భద్రాచలం సీతారామ స్వామి దేవాలయం సహా పలు గ్రామాలు, బొగ్గు గనులు, మణుగూరు హెవి వాటర్ ప్లాంట్ తదితర ముఖ్యమైన ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని మంత్రి ప్రస్తావించారు. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావిత ప్రాంతాలు, తలెత్తే సమస్యలను అధ్యయనం చేయాలంటూ పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ)ని ఆదేశించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి కోరారు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరంకు జలసంఘం అనుమతులు ఇచ్చిన తర్వాత నాగార్జునసాగర్ ఎగువన ఉన్న రాష్ట్రాలకు 45 టిఎంసిల నీటిని వినియోగించుకునే హక్కు దక్కుతుందన్నారు. ప్రస్తుతం కేంద్రమే జాతీయ ప్రాజెక్టుగా పోలవరంను చేపట్టినందున ఆ 45 టిఎంసిల నీటిని రాష్ట్రానికి కేటాయించాలని హరీశ్ కోరారు. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల కింద 36.45 లక్షల హెక్టార్ల సాగుయోగ్యమైన భూములు ఉన్నప్పటికీ కేవలం 5.71 (15 శాతం) లక్షల హెక్టార్ల భూమికి తరువాయి 6లో


భూ పరిహార బకాయిలు ఈ ఏడాదిలో చెల్లించాలి

- రూ.457.78 కోట్లను ఆరువిడతల్లో తీర్చాలి
- హైకోర్టు ఉత్తర్వులు జారీ



మన తెలంగాణ/ హైదరాబాద్: పలు అవసరాల కోసం రైతుల నుంచి సేకరించిన భూములకు ఇవ్వాల్సిన రూ.457.78 కోట్లను ఈ ఏడాది చివరి నాటికి తెలంగాణ సర్కార్ చెల్లించాల్సిందేనని హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 తేదీ వరకు ఆరు విడతల్లో రైతులకు భూ పరిహార చెల్లింపులు చేయాలని ఆదేశాలిచ్చింది. భూపరిహారం చెల్లించాలని తామిచ్చిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అమలు చేయడం లేదని, దాంతో రైతులు దాఖలుచేసే ఎగ్జిక్యూషన్ పిటిషన్లు (ఇపి) తరువాయి 6లో





పిఎన్‌బిలో కుంభకోణం

బ్యాంకు ముంబయి బ్రాంచ్‌లో బయటపడిన రూ.11,400 కోట్ల మేరకు మోసపూరిత లావాదేవీలు

ఇతర బ్యాంకుల ద్వారా విదేశాలకు తరలిన భారీ మొత్తం

ప్రముఖ నగర డిజైనర్ నీరవ్ మోడీ వైపు అనుమానపు ముల్లు



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) ముంబయి బ్రాంచ్‌లో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రూ.11,400 కోట్లు విలువ చేసే మోసపూరిత లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ బిలియనీర్ నీరవ్ మోడీ, జువెలరీ కంపెనీలపై దర్యాప్తు సంస్థ సిబిఐ ఫిర్యాదులు అందుకుంది. అంతర్జాతీయ సెలబ్రిటీలలో ఒకరిగా నీరవ్ మోడీకి పేరుంది. ఆయనపై తగిన చర్యలు చేపట్టేందుకు ఇప్పటికే సిబిఐ సిద్ధమైంది. ఇంతకుముందే పిఎన్‌బి బ్రాంచ్ వద్ద రూ.282 కోట్లు (44 మిలియన్ డాలర్లు) విలువచేసే మోసపూరిత లావాదేవీల ఆరోపణలకు సంబంధించి ఆయనపై సిబిఐ విచారణ జరుపుతోంది. తాజాగా ముంబయి శాఖలో పలు మోసపూరితమైన, అనధికారిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని స్టాక్ ఎక్ఛ్సేంజి బిఎస్‌ఇకి బ్యాంక్ సమాచారం అందించింది. ఈ మొత్తాన్ని ఖాతాదారులు ఇతర బ్యాంకుల ద్వారా విదేశాలకు తరలించినట్లు తెలుస్తోందని, ఈ ఘటనపై దర్యాప్తు సంస్థలకు సమాచారమిచ్చినట్లు బ్యాంక్ పేర్కొంది. ఈ కుంభకోణం ప్రభావం ఇతర రుణదాతలపైనా పడే అవకాశముందని బ్యాంక్ తెలిపింది. అయితే ఈ మోసానికి పాల్పడిన రుణదాతలు ఎవరు, ఇతర అంశాలను పిఎన్‌బి తరువాయి 6లో

10 కానిస్టేబుళ్ల పదోన్నతులకు మార్గదర్శకాలు

- ఎఆర్ నుంచి సివిల్‌కు వచ్చిన వారిలో ఆందోళన

కొడంగల్ జెడ్‌పిటిసి ఎన్నిక చెల్లదు

- నారాయణపేట సబ్‌కోర్టు తీర్పు



మన తెలంగాణ/ కొడంగల్ : వికారాబాద్ జిల్లా కొడంగల్ జెడ్‌పిటిసి శరణమ్మ ఎన్నిక చెల్లదని నారాయణపేట సబ్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పు చెప్పారు. 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో శరణమ్మ జెడ్‌పిటిసిగా గెలుపొందారు. అయితే ఆమెకు ముగ్గురు సంతానమని, ఎన్నికను రద్దు చేయాలని ప్రత్యర్థి అభ్యర్థి ఎల్లమ్మ కోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఎన్నిక చెల్లదని బుధవారం తీర్పును వెల్లడించింది. రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థి ముదిగిండ్ల ఎల్లమ్మను జెడ్‌పిటిసిగా ప్రకటించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

రాష్ట్రంలో 52 రైలు వంతెనలు

రైల్వేతో కలిసి ఉమ్మడి వ్యయం ప్రాతిపదికన ఈ ఏడాది నిర్మాణం



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో రైల్వే లెవెల్ క్రాసింగుల వద్ద ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ అంతరాయాలు తగ్గించేందుకు ఈ ఏడాది దాదాపు రూ.2700 కోట్లతో 52 రైల్వే రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఒబి)లను నిర్మించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ వ్యయాన్ని రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం చెరి సగం భరించనున్నట్లు వెల్లడించింది. మొత్తం 460 ఆర్ఒబిలను దశల వారీగా నిర్మించాలని రైల్వేశాఖ చేసిన ప్రతిపాదనలలో 52 ఆర్ఒబి నిర్మాణ ప్రతిపాదనలను పరస్పరం ఆమోదించినట్లు రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఆర్ఒబి, ఆర్‌యుబి నిర్మాణాలపై రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన జలసౌధలో బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రవాణా శాఖమంత్రి పి. మహేందర్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ, దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సిఆర్) జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్‌తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఒబి, ఆర్‌యుబిల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైల్వే శాఖ, రోడ్లు, భవనాల శాఖల సమన్వయంతో నిర్మాణాలు త్వరగా చేపట్టేందుకు మార్గం సుగమమైందన్నారు. రాష్ట్రంలో 4 లైన్ల రోడ్ల నిర్మాణాలు పెద్దఎత్తున చేపడుతున్నందున 4 లైన్ల ఆర్ఒబిల నిర్మాణానికి రైల్వే శాఖను ఒప్పించినట్లు మంత్రి తెలిపారు. పాత ఆర్ఒబిలకు, ట్రాఫిక్ రద్దీ ఉన్న ఆర్ఒబిల పునరుద్ధరణకు నిధులు సమకూర్చాలని రైల్వే జిఎంను కోరామన్నారు. రైల్వే శాఖ ప్రతిపాదించిన మేరకు ఆర్ఒబిలు నిర్మాణాలను పూర్తిగా రాష్ట్ర పరిధిలోని రహదారులు, భవనాల శాఖ చేపట్టనున్నట్లు తుమ్మల చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 16 ఆర్ఒబిల స్థితిగతులపై తరువాయి 6లో

కుంచెపోటు



బిజెపి కంటే ఈయన నోరే మనకు పెద్ద శత్రువు సార్..!

నేడు ఇరాన్ అధ్యక్షుడు రాక



మన తెలంగాణ/ హైదరాబాద్: రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇరాన్ అధ్యక్షులు డాక్టర్ హసన్ రౌహానీ గురువారం హైదరాబాద్ వస్తున్నారు. ఆయన పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో ఇరాక్ అధ్యక్షుని పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. డాక్టర్ హసన్ రౌహానీ పర్యటన సందర్భంగా తగు భద్రత, ట్రాఫిక్ తరువాయి 6లో

బయ్యారం ఉక్కు మా హక్కు

- విభజన చట్టంలో హామీ మేరకు కర్మాగారానికి త్వరగా అనుమతి ఇచ్చి సహకరించాలి
- కేంద్రాన్ని కోరిన మంత్రి కెటిఆర్
- హైదరాబాద్‌లో ప్రారంభమైన మూడు రోజుల 'మైనింగ్ టుడే' అంతర్జాతీయ సదస్సు



మన తెలంగాణ / హైదరాబాద్ : మొత్తం దక్షిణ భారత దేశంలోనే బొగ్గు గనులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం తెలంగాణేనని, గ్రానైట్, ఇనుము, ఇతర ఖనిజ నిక్షేపాలు కూడా విస్తారంగా ఉన్నాయని రాష్ట్ర మైనింగ్ శాఖమంత్రి కెటి రామారావు చెప్పారు. ఖనిజాల తవ్వకాల్లో డ్రోన్, జియో ట్యాగింగ్, జియో ఫెన్సింగ్ టెక్నాలజీలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లా బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తమకు సహకరించాలన్నారు. అపార ఖనిజ నిక్షేపాలు ఉన్న ఈ రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం ఆవశ్యకత ఉన్న విషయాన్ని కేంద్రం కూడా గుర్తించిందని, రాష్ట్ర విభజన చట్టం హామీల్లోనూ తెలంగాణలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని పేర్కొందని కెటిఆర్ గుర్తుచేశారు. మైనింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఫిక్కి, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే తరువాయి 6లో

ఏసిబికి చిక్కిన సంక్షేమ అధికారులు

11

పథకాల అమలు అధికారులకు ఎక్సలెన్స్ అవార్డులు

- సెర్చ్ కమిటీ ఏర్పాటు 11

11 ఏపి ఎన్‌జిఒ అధ్యక్షుడికి కోర్టు ధిక్కరణ నోటీసు

ప్రతి కుటుంబానికి 'మన తెలంగాణ–మన చరిత్ర' పుస్తకాల పంపిణీ



మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర చరిత్రను ప్రతి కుటుంబానికి తెలిపేలా 'మన తెలంగాణ – మన చరిత్ర' పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారి తెలిపారు. అరచేతిలో ఇమిడేలా ఉండే ఈ పుస్తకాలను ఉగాది పర్వదినం మార్చి 18 నుంచే పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓఎస్‌డి దేశపతి శ్రీనివాస్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణతో కలిసి రమణాచారి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రచురించిన పాకెట్ సైజ్ పుస్తకాలు అందరినీ ఆకట్టుకున్నాయని, దీంతో చరిత్ర, భాష, సంస్కృతి, కళలు, సాహిత్యం వంటి అంశాలపై మరో పాకెట్ సైజ్ పుస్తకాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని వివరించారు. దీంతో స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రైనింగ్ (ఎస్‌సిఈఆర్‌టి) ఆధ్వర్యంలో దేశపతి శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్యాకెట్ సైజ్ పుస్తకాన్ని రూపొందిస్తున్నామని రమణాచారి తెలిపారు. మన చరిత్ర, మన రాష్ట్రం, మన తెలుగుపై కరదీపిక మాదిరిగా పుస్తకం ఉంటుందన్నారు. దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ పుస్తకాలు కూడా వాడుక భాషలో ఉండేలా చూస్తామన్నారు. ఉగాది నుంచి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పంపిణీ చేసే ఈ పుస్తకానికి సిఎం కెసిఆర్ స్వయంగా పేరు పెడతారని స్పష్టం చేశారు.

సమర్థవంతంగా శాఖ నిర్వహణ

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర పునర్నిర్మాణంలో నీటిపారుదల శాఖ బాధ్యతలను శైలేంద్ర కుమార్ జోషి సమర్థవంతంగా నిర్వహించారని ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రశంసించారు. ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా బుధవారం మంత్రి హరీశ్‌తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు ఆయనను సన్మానించారు. జలసౌధలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జోషి చిత్తశుద్ధిని, నిబద్ధతను ముఖ్యమంత్రి గుర్తించి సిఎస్‌గా నియమించారన్నారు. క్లిష్టమైన పనులెన్నో సునాయాసంగా పరిష్కరించారన్నారు. ఎస్‌కె జోషి మాట్లాడుతూ తన 34 ఏళ్ల సర్వీసులో ఎందరో మంత్రులను చూశానని, కానీ హరీశ్‌రావు వంటి మంత్రిని చూడలేదన్నారు. ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయడానికి మంత్రి పడుతున్న శ్రమను సిఎస్ కొనియాడారు.

రుణమాఫీ వడ్డీభారం కథ కంచికి!

- రైతులపై ఎటువంటి భారం పడలేదు
- బ్యాంకులు వడ్డీ వసూలు చేయలేదు
- కాంగ్రెస్ ఇచ్చిన రైతుల దరఖాస్తులపై పరిశీలన జరిపిన వ్యవసాయశాఖ
- ప్రభుత్వానికి నివేదిక

మన తెలంగాణ/హైదరాబాద్ : వ్యవసాయ రుణ మాఫీ వడ్డీ భారం కథ కంచికి చేరే సూచనలు కనిపిస్తున్నాయి. రైతులపై ఎటువంటి వడ్డీ భారం పడలేదని, బ్యాంకులు కూడా ఎటువంటి వడ్డీ వసూలు చేయలేదని వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి నివేదించడమే ఇందుకు నిదర్శనం. నాలుగు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో వడ్డీ భారం పడిందని, దానిని ప్రభుత్వమే భరించాలని కాంగ్రెస్, ఇతర పక్షాలు డిమాండ్ చేయగా, గత అసెంబ్లీ సమావేశాల్లో వ్యవసాయం, పంట రుణమాఫీపై జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా 'వడ్డీ భారం పడిన రైతుల దరఖాస్తుల అంశాన్ని సభ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి మాఫీ చేస్తా'మని సిఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ఈ మేరకు స్పీకర్ కార్యాలయానికి కాంగ్రెస్ 24,342 మంది రైతుల దరఖాస్తులను, టిడిపి సభ్యులు మరికొన్ని దరఖాస్తులను పంపగా వాటిని అధికారులు వ్యవసాయ శాఖకు పంపారు. మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండ, వరంగల్, వికారాబాద్, యాదాద్రి, కరీంనగర్, సూర్యాపేట జిల్లాల రైతుల నుంచి కాంగ్రెస్ పార్టీ సేకరించిన దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, వీటిలో అధికంగా ప్రాథమిక సహకార సంఘా(ప్యాక్స్)లకు చెందినవి ఉన్నాయని, వాటికి కోర్ బ్యాంకింగ్ వ్యవస్థ లేకపోవడంతో వడ్డీ భారం పడిందీ లేనిదీ స్పష్టంగా తెలియరాలేదని పేర్కొన్నారు. అయితే పావలా, వడ్డీ లేని రుణాల కింద చెల్లించాల్సిన మొత్తాన్ని విడుదల చేస్తే రైతు ఖాతాలో వేయనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. అలాగే ముదిగొండకు చెందిన కొంతమంది రైతులు రుణాలు రీషెడ్యూల్ చేసుకోవడంతో రుణమాఫీకి అర్హత కోల్పోయినట్లు తెలిపారు. కాంగ్రెస్ సేకరించిన దరఖాస్తుల్లో 2 శాతం మాత్రమే ప్రైవేట్ బ్యాంకులకు సంబంధించినవి ఉన్నాయని, సరైన సమయంలో రుణాన్ని రెన్యువల్ చేసుకోకపోవడంతోనే వారిపై వడ్డీ భారం పడిందని పేర్కొన్నారు. దీనికీ ప్రభుత్వ రుణమాఫీకీ సంబంధం లేదని నివేదించారు. అలాగే కొన్నిచోట్ల అర్హత ఉండి కూడా రుణం మాఫీ కాని వాటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు మాఫీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఖమ్మం లో 17646 మంది రైతులకు రూ. 84.43 కోట్లు మాఫీకి చేయాల్సి ఉన్నట్లు నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం 35.3 లక్షల మంది రైతులకు నాలుగు విడతలుగా మొత్తంగా రూ. 16,374 కోట్లు రుణం మాఫీ చేసింది. రైతులపై వడ్డీ భారం పడలేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో రూ.25 వేలు మాఫీ చేసినపుడు రైతులు రుణాన్ని రెన్యువల్ చేసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాఫీ సొమ్మును బ్యాంకులు వడ్డీతో పాటు మొత్తానికి జమ చేసుకున్నాయి. తరువాత రూ. ఒక లక్షకు సరిపోయే విధంగా మాఫీకి ప్రభుత్వం ఇచ్చిన సొమ్ముకు అనుగుణంగా రూ. 10 వేల నుంచి రూ. 20 వేల మధ్య మాత్రమే బ్యాంకులు రుణంగామంజూరు చేశాయి. దీనిని దృష్టిలో పెట్టుకున్న చాలా మంది రైతులు రెన్యువల్ చేసుకోవడంతో తక్కువ మొత్తం రుణంగా ఇస్తున్నారని ఆందోళన చెంది, రెండో విడత మాఫీ సొమ్ము వచ్చినపుడు రెన్యువల్ చేసుకోలేదు. ప్రభుత్వం మొత్తం రుణం మాఫీ చేసే వరకు ఉంచి, పాసు పుస్తకాలు తీసుకోవాలని భావించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాలకు అర్హత కోల్పోయారు. చివరకు వడ్డీ భారం తడిసి మోపెడై కథ మొదటికి చేరింది. ఈ విషయం తమకు తెలియదని రుణం మొత్తం మాఫీ అయింది అనుకుంటే పాసు పుస్తకాలు తీసుకునేందుకు రూ. 45 వేలు కట్టాల్సి వచ్చిందని ఒక రైతు "మన తెలంగాణ"తో వాపోయారు. అయితే ప్రభుత్వం రెన్యువల్ చేసుకోకపోవడం రైతుల తప్పు అని తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తోంది. వచ్చే మే నెల నుంచి పెట్టుబడి పథకం కింద ఎకరాకు రూ.4వేలు ఇవ్వనున్నందున వడ్డీభారాన్ని రైతులు పెద్దగా పట్టించుకోరనే భావనతోనే ప్రభుత్వం దీని నుంచి తప్పించుకోవాలనుకుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.



త్వరలో అభయ హస్తాన్ని మించిన బీమా పథకం

- స్వయం సహాయక మహిళల కోసం తీసుకురానున్న నూతన పథకం
- చివరి దశలో విధి,విధానాల రూపకల్పన
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి



మన తెలంగాణ/ హైదరాబాద్ : త్వరలో స్వయం సహాయక గ్రూపుల మహిళల కోసం అభయ హస్తంను మించిన బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ పథకంపై ముఖ్యమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారని, విధి విధానాల రూపకల్పన చివరి దశలో ఉందని వెల్లడించారు. దీని కింద 44 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలతో పాటు, వారి భర్తలకు కూడా మొత్తం 77 లక్షల మందికి బీమా కల్పిస్తామని, సహజమరణానికి రూ.75వేలు, ప్రమాద మరణానికి రూ.4లక్షలు ఇస్తారని వివరించారు. సామాజిక భద్రత కింద గతంలో కాంగ్రెస్ ఇచ్చిన పెన్షన్‌ల కంటే తమ ప్రభుత్వం 600 శాతం ఎక్కువ పెన్షన్‌లు ఇస్తున్నదని, అలాంటిది పెన్షన్‌లు ఇవ్వడం లేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడడం దారుణమన్నారు. టిఆర్‌ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏ అంజయ్య యాదవ్‌తో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అన్నీ పెంచేస్తామని ఉత్తమ్ మాట్లాడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మబోరని అన్నారు. కాంగ్రెస్ నేతలవి ఊకదంపుడు ఉపన్యాసాలు, ఉత్తర ప్రగల్భాలేనని మండిపడ్డారు. కాంగ్రెస్ హాయంలో దాదాపు రూ.800 కోట్లు పెన్షన్ల కోసం కేటాయిస్తే, తమ ప్రభుత్వం రూ.5,301 కోట్ల కు పైగా కేటాయించామని తెలిపారు. గతంలో సమగ్ర సర్వే పెన్షన్ల సంఖ్య తగ్గించేందుకే అని కాంగ్రెస్ పార్టీ నేతలు బద్నాం చేశారని, వాస్తవానికి ఆ తరువాత పెన్షనర్ల సంఖ్య పది లక్షలు అదనంగా పెరిగి 39 లక్షలకు చేరుకుందన్నారు. గత నెల పెన్షన్‌ల పంపిణీలో ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని, బ్యాంకుల్లో ఇబ్బందులు, సరిపడా కరెన్సీ అందకపోవడం ఇందుకు కారణమని చెప్పారు. మహిళా సంఘాలకు ఇంకా వడ్డీ లేని రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలు కూడా పెరిగాయని తెలంగాణ ఏర్పడే ముందు 14 ఏళ్ళలో మొత్తం రూ.16వేల కోట్లు రుణాలు ఇవ్వగా, మూడున్నరేళ్ళలో తమ ప్రభుత్వం రూ. కోట్లు ఇచ్చిందన్నారు. సెర్ప్ ఉద్యోగులకు వేతనాలను రూ.6 వేల నుండి రూ.12వేలకు పెంచామన్నారు. కాంగ్రెస్ గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని, తాము ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా కళ్యాణ లక్ష్మి, ఒంటరి మహిళలకు పెన్షన్ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నిక యాత్రలు చేసినా, ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు నమ్మబోరని, మరో మూడు, నాలుగు టర్మ్‌లు టిఆర్‌ఎస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు.

కేంద్రం వల్లే ఉపాధి హామీ బకాయిలు : కేంద్ర ప్రభుత్వం తన వంతు నిధులు సక్రమంగా ఇవ్వనందునే ఉపాధి హామీ పథకానికి బకాయిలు ఉన్నాయని జూపల్లి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ విషయాన్ని ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. రహదారులకు సంబంధించి గత ఏడాదికి చెందిన నిధులు కూడా ఇవ్వలేదని, అయినప్పటికీ కేంద్ర ఇవ్వాల్సిన మెటీరియల్ కాంపొనెంట్ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసి పనులు చేయించిందన్నారు. అసైన్ మెంట్ భూముల గురించి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అంజయ్య యాదవ్ అన్నారు.

ఏ పార్టీకి మద్దతు ఇవ్వం

- టిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లతో పొత్తు ప్రసక్తే లేదు
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



మన తెలంగాణ/హైదరాబాద్ :రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో టిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, అలాగే ఏ పార్టీకీ మద్దతు ఇవ్వబోమని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. గత 25 ఏళ్లుగా రాజకీయ పొత్తులు, ఎత్తుగడల వల్ల తమ పార్టీ నష్టపోయి బలహీనపడిందని, కాబట్టి భవిష్యత్తులు అలాంటి విధానాలు అవలంభించొద్దని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర మహాసభలు ముగిసిన అనంతరం తొలిసారిగా బుధవారం ఎం.బి.భవన్‌లో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం జరిగింది. అనంతరం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, టి.జ్యోతి, బి.వెంకట్‌తో కలిసి తమ్మినేని మీడియాతో మాట్లాడారు. టిఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక తాను గుడ్డలేనని, వాటి ఆర్థిక విధానాల్లో తేడా లేవని, ఈ కారణంగానే తాము వచ్చే ఎన్నికల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా పని చేస్తామన్నారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఏక తాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బిజెపితో టిఆర్‌ఎస్ అంటకాగుతూ రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నదని ఆయన ఆరోపించారు. విభజన హామీలుపై కేంద్రం మొండి చేయి చూపినా, బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం చేసినా టిఆర్‌ఎస్ రాజకీయ ప్రయోజనాల కోసమే సిఎం కెసిఆర్ నోరు విప్పడం లేదన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. బిఎల్‌ఎఫ్ తరపున ఎన్నికల్లో పోటీ చేయడానికి ఫ్రంట్‌లోని ఏదో ఒక పార్టీలో చేరాల్సిన అవసరం లేదని, తమ ఎజెండా నచ్చే వారు వ్యక్తిగతంగా కూడా పనిచేయవచ్చన్నారు. ఈ నెల 20న సంగారెడ్డిలో, 25న మహబూబ్‌నగర్‌లో బిఎల్‌ఎఫ్ ఆవిర్భావ సదస్సులను నిర్వహించనున్నట్లు తమ్మినేని చెప్పారు. బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కార్యాలయాన్ని త్వరలో నగరంలోని ముషీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ టిజెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ పార్టీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కోదండరామ్, పవన్ కళ్యాణ్ పార్టీల విధానాలను బట్టి తమ పార్టీ వైఖరిని వెల్లడిస్తామన్నారు.

విజయా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
వెస్ట్ మారేడ్‌పల్లి బ్రాంచ్
డోర్ నం. 10-2-42/ఎ&సి, ఎల్ జి టవర్స్, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ- 500026

డిమాండ్ నోటీస్

[illegible]

... (Other than in the Ordinary course of your business) ... ఈ నోటీసు సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13 (2)కు అనుగుణంగా జారీ చేయబడినది.

ప్రదేశము: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి
తేది: 01.02.2018 — విజయాబ్యాంక్, వెస్ట్ మారేడ్‌పల్లి బ్రాంచ్

ఆంధ్రా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సంజీవ రెడ్డి నగర్ బ్రాంచ్
ఎస్.ఆర్. నగర్ హైదరాబాద్-500038

డిమాండ్ నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు యాక్ట్ 54 ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

1. రుణగ్రహీత పేరు : శ్రీ శిశిర్ కుమార్ ఘోష్, ఎఫ్3, 1-4-72/ఎఫ్3, ఎజి హైట్స్, వసంత విహార్ కాలనీ, హబ్సిగూడ, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా - 500007 సహదరఖాస్తుదారు : శ్రీమతి రోజా ఘోష్ ఎఫ్3, 1-4-72/ఎఫ్3, ఎజి హైట్స్, వసంత విహార్ కాలనీ, హబ్సిగూడ, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా - 500007. డిమాండ్ నోటీసు తేది : 01.02.2018
ఖాతా నెం.052230100037676 పరిమితి : రూ.15,00,000/- NPA తేది : 23.01.2018
రావల్సిన బకాయి మొత్తము : 01.02.2018 నాటికి రూ.14,45,400.30 + వడ్డీ & ఖర్చులు.
తాకట్టు పెట్టబడిన ఆస్తి వివరణ : రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, వసంత విహార్ కాలనీ, ఎజి హైట్స్, ఎఫ్3, 1-4-72/ఎఫ్3 ... [illegible]

2. ... ఖాతా నెం.052230100035270 ... పరిమితి : రూ.12,00,000/- ... NPA తేది : 31.01.2018 ... 01.02.2018 నాటికి రూ.11,28,114.05 + వడ్డీ & ఖర్చులు. [illegible]

3. ... ఖాతా నెం.159830100005996, పరిమితి : రూ.24,50,000/- ... ఖాతా నెం.052230100126396, పరిమితి : రూ.13,50,000/- ... 02.01.2018 నాటికి రూ.32,39,918.89 + వడ్డీ & ఖర్చులు. [illegible]

4. ... ఖాతా నెం.159830100002005, పరిమితి : రూ.5,00,000/- NPA తేది : 31.01.2018 ... 01.02.2018 నాటికి రూ.4,95,847 + వడ్డీ & ఖర్చులు. [illegible]

5. ... ఖాతా నెం.052230100033786, పరిమితి : రూ.16,00,000/- NPA తేది : 31.01.2018 ... 01.02.2018 నాటికి రూ.15,75,807.55 + వడ్డీ & ఖర్చులు. [illegible]

6. ... ఖాతా నెం.159830100005464, పరిమితి : రూ.13,00,000/- NPA తేది : 16.01.2018 ... 01.02.2018 నాటికి రూ.11,49,484.11 + వడ్డీ & ఖర్చులు. [illegible]

[illegible]

తేది : 15.02.2018, ప్రదేశం : హైదరాబాద్, — సం/- అధీకృత అధికారి, ఆంధ్రాబ్యాంక్

RAASI REFRACTORIES LIMITED
Regestered Office : H.NO. 15-145/9, KODANDARAM NAGAR, SAROOR NAGAR, HYDERABAD-60 CIN : L26920TG1981PLC003339

EXTRACT FORM THE STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER 2017 (Rs. in Lakhs)

Sl No.	Particulars	Quarter ended 31.12.2017 Unaudited	Nine months Ended 31.12.2017 Unaudited	Quarter ended 31.12.2016 Unaudited
1	Total Income from operations (net)	783.76	1647.16	133.68
2	Net Profit / (Loss) from ordinary activities after tax	55.90	(310.07)	(109.81)
3	Net Profit / (Loss) for the period after tax (after Extra- Ordinary Items)	55.90	(310.07)	(109.81)
4	Equity Share Capital	471.31	471.31	471.31
5	Reserve (excluding Revaluation Reserve as shown in balance sheet of previous year) *	-	-	-
6	Earnings per share (before extra ordinary items) (of Rs. 10/- each) (not annualised)			
	a. Basic	1.19	(6.58)	(2.33)
	b. Diluted	1.19	(6.58)	(2.33)
7	Earnings per share (after extra ordinary items) (of Rs. 10/- each) (not annualised)			
	a. Basic	1.19	(6.58)	(2.33)
	b. Diluted	1.19	(6.58)	(2.33)

* Reserve excluding Revaluation Reserves for the year ended 31st March 2017 was Rs.2654 lakhs.

Notes:
The above is an extract of the detailed format of Quarterly /Nine Months Financial Results filed with the Stock exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly / Nine Months Financial Results are available on the Stock exchange website www.bseindia.com.

for Raasi Refractories Limited
Sd/-
Kapuganti Satyanarayana
Director
DIN NO 07959357

Place : HYDERABAD
Date : 14.02.2018

టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
TATA
నమోదిత చిరునామా : వన్ ఫోర్బ్స్, డాక్టర్ వి.బి.గాంధీ మార్గ్, ఫోర్ట్, ముంబయి-400001.
బ్రాంచ్ చిరునామా: 7వ అంతస్తు, వీడియోకాన్ టవర్, ఝండేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూ ఢిల్లీ - 110055

అమ్మకము ఖరారు ప్రకటన/ ఇ-వేలము
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద)

... SARFAESI యాక్ట్ 2002 ... దిసెంబరు 7, 2016 ప్రకారము SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ... రూ. 1,50,18,822.00 ... 1) శ్రీ రాజేంద్ర కుమార్ ఇధమ్, 8-1-398/99, లక్ష్మీ సదన్, టోలిచౌకి, ... హైదరాబాద్ - 500008, ... వారు 06.03.2018 సా.గం. 6.00 గంటలకు ... [illegible]

క్రమ.సం.	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు(రూ.)
1	... న్యూ ఢిల్లీ - 110026, ... ప్లాట్ నెం.6, ... (సుమారుగా 1300చ.అ. ...) ... (గురించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.10453, తేది: ఆగస్టు 11, 2006 ప్రకారం ...) [illegible]	రూ.94,35,000/- [illegible]	రూ.9,43,500/- [illegible]

[illegible] ... టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ...
సదరు ఇ-వేలము మా పోర్టల్ https://sarfaesi.auctiontiger.net లేదా auctiontiger మొబైల్ యాప్ (ఆండ్రాయిడ్) ద్వారా తేది: 06.03.2018 మ. 2.00గం.ల నుండి 3.00గం.ల మధ్య ...
... Telangana@auctiontiger.net & Parthiv@auctiontiger.net ... Ajay.Pandey@tatacapital.com ... 9250009636 ... [illegible]

తేది : 14.02.2018 — సం/- (అజయ్ పాండే) అధీకృత అధికారి
ప్రదేశం: న్యూ ఢిల్లీ — టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -I OF ANDHRA PRADESH :TRIVENI COMPLEX, THIRD FLOOR, ABIDS, HYDERABAD
O.A. NO. 721 of 2017
Between:
Canara Bank, Bhongir Branch, Nalgonda Dist. ....Applicant
AND
1. Sri Karan Singh and another ..... Defendants
To
D1. Sri Karan Singh S/o Sri Baban Singh, aged about 53 years, R/o. H.No. 3-3-352, Rangaraz Bazar, Sec Bad.

SUMMONS

Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks & Financial Institutions Act,1993 against you for recovery of a sum Rs1057215/- together with current and feature interest and other relief's . You are hereby informed that the said matter posted to 21.02.2018,for your appearance, at 10.30 A.M, either in person or by a pleader/ Advocate, failing which appropriate orders will be passed in the said application . Please take notice, that in case of default the application will be heard and determined in your absence.

By order of Hon'ble Registrar, DRT -I, Hyderabad .
Registrar
Debts Recovery tribunal-I, Hyd.
D. Gangadharam, Advocate,
11-9-244, Ground Floor, S.B.I. Colony, Kothapet, Hyderabad.



యాసంగి సాగు 31.03 లక్షల ఎకరాలు

మన తెలంగాణ/హైదరాబాద్ : యాసంగి సాగు ఈసారి ఈ ఏడాది 31.03 లక్షల ఎకరాలలో నమోదైంది. ఈ మేరకు వ్యవసాయ శాఖ బుధవారం నివేదికను విడుదల చేసింది. లక్ష్యంతో చూస్తే 98 శాతం సాగైంది. రాష్ట్రవ్యాప్తంగా 18.31 లక్షల ఎకరాల్లో రైతులు వరినాట్లు వేశారు. సాధారణంలో చూస్తే 20 శాతం అధికంగా నాట్లు పడ్డాయి. యాసంగిలో సాధారణ సాగు విస్తీర్ణం 31.55 లక్షల ఎకరాలుగా ఉంది. ఇందులో ఆహార ధాన్యాల సాగు 25.52 లక్షల ఎకరాలు ఉండగా, ఇందులో పప్పుధాన్యాలు 2.91 లక్షల ఎకరాలుగా ఉంది. నూనె గింజలు 3.87 లక్షల ఎకరాలుగా నమోదైంది. రెండు వారాల వ్యవధిలో సాగు విస్తీర్ణం పెరగడంపై వ్యవసాయ నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశంలో జిలా వ్యవసాయాధికారులపై ఒత్తిడి తేవడంతోనే సాగు పెరిగిందనే విమర్శలు వస్తున్నాయి. సాగు నిజంగా పెరిగిందా లేక తప్పుడు లెక్కలు సమర్పిం చారా అనేది పంటకోతలో తెలియనుంది.

22180

ఒకేరోజు వర్షానికి వేల ఎకరాల్లో పంట నష్టం

- మూడు జిల్లాల్లో కడగండ్లు మిగిల్చిన అకాల వర్షం
- భారీగా నష్టపోయిన రైతాంగం
- నష్టాన్ని ప్రాథమికంగా నిర్ధారించిన వ్యవసాయ శాఖ
- కేంద్రానికి నివేదించనున్న రాష్ట్ర ప్రభుత్వం



వర్షానికి తడిసి రంగుమారిన పత్తి (ఫైల్)

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ నెల 12న కురిసిన అకాల వర్షం రైతాంగానికి కడగండ్లను మిగిల్చింది. దాదాపు 22,180 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రాథమికంగా నిర్ధారించింది. మొక్కజొన్న, జొన్న, వరి, వేరుశనగ పంటలకు తీరని నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం 29 మండలాల పరిధిలో ఉన్న 245 గ్రామాలలో వడగండ్లు కురిసాయి. వీటి ప్రభావం 12432 మంది రైతులపై పడినట్లు ప్రభుత్వానికి అధికారులు నివేదించారు. అత్యధికంగా 10,294 ఎకరాలలో మొక్కజొన్న పంటకు, తరువాత జొన్న పంట 7507 ఎకరాల్లో, వేరుశనగ 2446 ఎకరాలలో వడగండ్లతో దెబ్బతిన్నాయి. నిర్మల్ జిల్లాలో 10,645 ఎకరాల్లో, నిజామాబాద్‌లో 10,613 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఈ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించనుంది. చేనులో ఉన్న పంటకు ఏ క్షణం ఏమవుతుందోనని అన్నదాత బిక్కుబిక్కుమంటున్నాడు. ఒకప్పుడు వానలు, వడగండ్లు ఏ సమయంలో పడుతాయి, ఎండల తీవ్రత ఎలా ఉంటుందో వారికి వారే అంచనాకు వచ్చే అన్నదాతలు ఇప్పుడు వాతావరణాన్ని పసిగట్టలేక పోతున్నారు. దీని ప్రధాన కారణం కాలుష్య ప్రభావంతో చోటు చేసుకుంటున్న మార్పులేనని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రతి ఏటా వడగండ్లతో పంటలకు నష్టం వాటిల్లుతున్నా ప్రభుత్వం రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చి ఆదుకోవడంలో విఫలమవుతుందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.



ఆదిలాబాద్ జిల్లాలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట (ఫైల్)

పంటల వారీగా నష్టం అంచనా..

పంట పేరు	విస్తీర్ణం (ఎకరాల్లో)
మొక్కజొన్న	10294
జొన్నలు	7507
వేరుశనగ	2446
వరి	1423
నువ్వులు	210
ఇతర పంటలు	296
మొత్తం	**22180**

'టిఆర్‌టి' సవరణకు మరో అవకాశం

- **19 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్**

మన తెలంగాణ/హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పరీక్ష (టిఆర్‌టి) దరఖాస్తుల్లో దొర్లిన పొరపాట్లను సరిదిద్దుకునేందుకు టిఎస్‌పిఎస్‌సి అభ్యర్థులకు మరో అవకాశం కల్పించింది. ఈ నెల 15న ఉదయం 5 గంటల నుంచి 16 ఉదయం 5 గంటల వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులను సవరించుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపింది. దరఖాస్తుల సవరణకు రెండుసార్లు అవకాశం కల్పించినా పెద్ద సంఖ్యలో అభ్యర్థులు వారి మీడియం, జెండర్ తదితర పొరపాట్లను సరిచేసుకోవడం లేదని, అందుకే మూడోసారి అవకాశం కల్పిస్తున్నామని పేర్కొంది. ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది. అలాగే దరఖాస్తుల్లో 31 జిల్లాలకు అనుగుణంగా జిల్లాను ఎంపిక చేసుకుని, 10 జిల్లాలకు అనుగుణంగా మార్పు చేసుకోని అభ్యర్థులు ఈ నెల 15న జిల్లాను మార్చుకోవాలని కమిషన్ కార్యదర్శి ఎ.వాణిప్రసాద్ పేర్కొన్నారు.

19 నుంచి టిఆర్‌టి హాల్‌టికెట్లు: టిఆర్‌టి హాల్ టికెట్ల డౌన్‌లోడ్ ఈ నెల 19 నుంచి ప్రారంభమవుతుందని టిఎస్‌పిఎస్‌సి తెలిపింది. అభ్యర్థులు టిఎస్‌పిఎస్‌సి వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి.

నయీమ్ కేసు మూసివేతకు కుట్ర

- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి**



మన తెలంగాణ/హైదరాబాద్: నయీమ్ కేసు మూసివేతకు ప్రభుత్వ కుట్ర చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. నయీమ్ దుశ్చర్యలకు సహకరించిన వారు ఎంతటి పెద్దవారైనా వదిలిపెట్టబోమని, వారిపై చట్టపరమైన చర్యలు సీరియస్‌గా ఉంటాయని శాసనసభలో ప్రకటించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ఆ వ్యవహారంలో మౌనం వహించడంలోని ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. నయీమ్ కేసులో దోషులను శిక్షించి, బాధితులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిట్ కూడా నయీమ్ ముఠా గుట్టును రట్టు చేయడానికి డబ్బులు, డాక్యుమెంట్లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, డైరీలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించినా అందులోని సమాచారాన్ని గోప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తున్నదని చాడ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా నయీమ్ కేసును నిర్వీర్యం చేసేందుకు, సిట్ 197 కేసులు పెట్టి కింది పోలీసు అధికారులకు నోటీసులిచ్చి చేతులు దులుపు కోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. బాధితులకు అండగా ఉండేందుకు తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నదన్నారు. పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్‌ది మైండ్‌గేమ్ : రావుల



మన తెలంగాణ/హైదరాబాద్: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోసం టిడిపి నేతలు ప్రయత్నిస్తున్నట్లు 'మన తెలంగాణ'లో బుధవారం ప్రచురితమైన వార్తను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. టిఆర్‌ఎస్ మాదిరి గా కాంగ్రెస్ కూడా మైండ్ గేమ్ మొదలుపెట్టిందని, అందులో భాగంగానే ఇలా తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎన్‌టిఆర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ చేరే ప్రసక్తి లేదని, అటువంటి ప్రయత్నం కూడా ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసి రాజకీయంపై దృష్టి సారించిందని విమర్శించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయకుండా కేంద్రంపైనే నెట్టివేస్తోందన్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రైతుల పంటల సమాచారం ఉందా అని ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్రంతో మన రాష్టం ధరలను పోల్చుకుంటే చాలా తేడా ఉందన్నారు. రైతుల దగ్గర పంటంతా పోయాక ఇప్పుడు ప్రభుత్వం మేల్కొని ఢిల్లీకి పోయి మద్ద తు ధర అంటున్నారు. రాష్ట్రంలో మూతపడ్డ పేపర్ మిల్లులను తెరిపించడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సిఎం కెసిఆర్‌కు తాము లేఖ పంపుతున్నట్లు చెప్పారు. మెట్రో జాప్యం ఇంత జరిగినా కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించలేకపోయిందన్నారు. ప్రభుత్వం ఎల్‌అండ్‌టితో చేసుకున్న ఒప్పందాలను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

మన తెలంగాణ/హైదరాబాద్:ఆత్మహత్యలు చేసుకున్న పోడు భూముల గిరిజన రైతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ డిమాండ్ చేశారు. గిరిజనులకు కాంగ్రెస్ హయాంలో పట్టాలు ఇచ్చిన పోడు భూములను హరిత హారం పేరుతో అటవీ శాఖ అధికారులు లాక్కుంటున్నారని విమర్శించారు. ఎక్కువగా బయ్యారం, గూడూరులలో ఈ ఘటనలు జరిగాయన్నారు. గాంధీభవన్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్చి, పత్తి చివరకు వరి పంటలో నకిలీ విత్తనాలు రాజ్యమేలుతున్నాయని, కల్తీ విత్తనాల ఎనుక అధికార పార్టీ ఎంఎల్‌సి హస్తం ఉందని ఆరోపించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించాలని మాజీ ఎంపి రవీంద్ర నాయక్ డిమాండ్ చేశారు.

కోదండరామ్‌కు ఎంఎల్‌ఎల పరామర్శ



మన తెలంగాణ/హైదరాబాద్: టిజెఎసి చైర్మన్ ప్రొ.కోదండరామ్‌ను కాంగ్రెస్ నాయకులు డా. జి.చిన్నారెడ్డి, ఎ.రేవంత్‌రెడ్డిలు బుధవారం ఆయన నివాసంలో వేర్వేరుగా కలిసారు. ఇటీవల ప్రమాదానికి గురైన కోదండరామ్‌ను చిన్నారెడ్డి పరామర్శించారు. కాగా తన సోదరుని కుమారుడి వివాహానికి కోదండరామ్‌ను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. అనంతరం ఇద్దరు కాసేపు భేటీ అయ్యారు. రేవంత్‌రెడ్డి వెంట మాజీ ఎంఎల్‌ఎ వేం నరేందర్‌రెడ్డి,రాజారామ్ యాదవ్ ఉన్నారు.

సుబాబుల్ రైతులకు 'మద్దతు'

మన తెలంగాణ/హైదరాబాద్: రైతుల ద్వారా వచ్చే సుబాబుల్ సరకును ఐటిసి కంపెనీ నేరుగా కొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఐటిసి సంస్థ ఇప్పటికే నియమించిన ఏజెంట్లను, దళారులను తొలగించాలన్నారు. సుబాబుల్ రైతుల కష్టాలు, మద్దతు ధర అంశాలపై మంత్రి హరీష్ రావు అధ్యక్షతన ఎర్రమంజిల్‌లోని జలసౌధలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఐటిసి కంపెనీ అందించే రూ. 4508 మద్దతు ధర లభించేలా చూడాలన్నారు. రైతులకు ఐ.టి.సి కంపెనీ మధ్య సమన్వయానికి ఒక నోడల్ ఆఫీసర్ నియమించనున్నట్లు తెలిపారు.

15 రోజులైనా పట్టించుకోవట్లేదు

- ఎర్రజొన్న, పసుపుకు గిట్టుబాటేది?
- కాంగ్రెస్ హయాంలోనే రైతాంగానికి న్యాయం
- మాజీ స్పీకర్ సురేశ్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: నిజామాబాద్ జిల్లాలో ఎర్రజొన్న, పసుపు రైతులు గిట్టుబాటు ధర కోసం 15 రోజులుగా రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నాయకుడు, మాజీ స్పీకర్ కె.ఆర్. సురేశ్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు ఈరావత్రి అనిల్ కుమార్, రాజారాం యాదవ్‌లతో కలిసి ఆయనబుధవారం ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో మాట్లాడారు. రైతులు గిట్టుబాటు ధర కోసం ఇబ్బంది పడుతున్నారని, రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుమ్మక్కయ్యాయేమోనని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు న్యాయం జరగలేదని టిఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో జిఒ 153 ద్వారా రైతులను ఆదుకున్నామని చెప్పారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ గిట్టుబాటు ధర కోసం యువ రైతులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని, దీనికి ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాలన్నారు. ఆర్మూర్‌లో గురువారం నాడు రాజకీయాలకు అతీతంగా ధర్నా జరుగుతుందని, ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాజారాం యాదవ్ మాట్లాడుతూ నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో పసుపు, ఎర్రజొన్న రైతులు ఇబ్బందుల్లో ఉన్నా ఎంపి కవిత పట్టించుకోవడం లేదన్నారు.

రైతులు విపక్షాలను నమ్మొద్దు : కవిత



ఎర్రజొన్న రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల తప్పుడు మాటలను నమ్మవద్దని నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ప్రతి బస్తాను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుందని ఆమె తెలిపారు. కొద్దిరోజులుగా ఎర్రజొన్న రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఎంపి కవిత ఈ విషయంపై మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే ఎర్రజొన్న రైతుల బకాయిలను చెల్లించిన విషయాన్ని గుర్తుచేశారు. పంటలకు కరెంటుతో పాటు మార్కెటింగ్ సౌకర్యం, సాగునీటి వనరులను కల్పించిన విషయం రైతులకు తెలుసునన్నారు.

'సీతారామ' పనులపై సమీక్ష



మన తెలంగాణ/హైదరాబాద్: కృష్ణా, గోదావరిని అనుసంధానంచేయనున్న 16 ఎల్, 18 ఎల్ కాలువల పనులు వెంటనే పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రులు హరీశ్ రావు, తు మ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన సర్వే పనులు ముగించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలోని సీతారామ ఎత్తిపోతల పథకం ఫేజ్ 1లో 3 పంప్‌హౌస్‌ల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ సంవత్సరం చివరికి మూడు పంపుహౌస్‌లు పూర్తి చేయాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులపై బుధవారం నాడు జలసౌధలో మంత్రులు సమీక్షించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అనుమతులు, పంపుహౌస్‌లు, కెనాళ్లు, ఇతర పనుల పురోగతిని తెలుసుకున్నారు. పనులు మంద కోడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ రూపొందించి, వాటి ప్రకారం పనులు, భూసేకరణ, సహాయం, పునరావాస కార్యక్ర మాలను వేగంగా పూర్తిచేయాలని హరీశ్‌రావు ఆదేశించారు. త్వరలోనే మరోసారి సీతారామ ప్రాజెక్టుపై సమీక్ష జరుపుతామన్నారు. అలాగే సత్వర సాగునీటి ప్రయోజన పథకం (ఎఐబిపి) కింద రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. కేంద్రం మంజూరు చేసిన నిధుల వ్యయానికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు వెంటనే జారీచేయాలని సంబంధిత సిఇలకు స్పష్టం చేశారు. అలాగే వచ్చే జూన్ నాటికి భీమా, నీల్వాయి, కుమ్రం భీం, ఎస్‌ఆర్‌ఎస్‌పి కాలువ, మార్చి నాటికి గొల్లవాగు, దేవాదుల, మే లోపు పాలెంవాగు ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఆదేశించారు. రబిలో రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షల ఎకరాలకు సాగు నీరివ్వాలని అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పిఎంకెఎస్‌వై) కింద దేశవ్యాప్తంగా ప్రాధాన్యతా ప్రాజెక్టుల జాబితాలో ఉన్న రాష్ట్రానికి చెందిన 11 ప్రాజెక్టులకు 'క్యాడ్‌వామ్' పథకంలో రూ.1,000 కోట్లు వస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు గ్రాంటు, రుణాల రూపంలో పిఎంకెఎస్‌వై ద్వారా లభిస్తాయని చెప్పారు. పూర్తయిన ప్రాజెక్టులకు సంబంధించి సర్టిఫికెట్లు మార్చి నెలాఖరుకల్లా కేంద్రానికి సమర్పించాలని మంత్రి హరీశ్‌రావు కోరారు. అనంతరం గతంలో ఎఐబిపి కింద మంజూరైన ప్రాజెక్టులలో ఇంకా మిగిలి ఉన్న పనులు, సమస్యలను మంత్రి సమీక్షించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్ సుధాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ తదితరులున్నారు.

లాభదాయక పదవులు.. రేవంత్ పిటిషన్‌పై విచారణ

వచ్చే నెల 14లోగా కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశం




మన తెలంగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో పలువురు రిటైర్డు అధికారులు, అధికార పార్టీ నేతలు లాభదాయక పదవుల్లో క్యాబినెట్ ర్యాంకుల్లో కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. ఢిల్లీలో అప్ ఎమ్మెల్యేలు 20 మందిపై కేంద్ర ఎన్నికల సంఘం అనర్హత వేటు వేసిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో పలువురికి క్యాబినెట్ హోదా ఇవ్వడాన్ని విపక్ష శాసనసభ్యుడు రేవంత్‌రెడ్డి సవాల్ చేసిన పిల్‌ను బుధవారం హైకోర్టు న్యాయమూర్తులు వి.రామసుబ్రమణియన్, అమర్‌నాథ్ గౌడ్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. ప్రతివాదులంతా తమ వాదనలతో వచ్చే నెల 14లోగా కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని బెంచ్ ఆదేశించింది. గతంలో నోటీసులు జారీ చేసినవి అందని వారికి పిటిషనర్ రేవంత్‌రెడ్డే అందజేసేందుకు బెంచ్ అనుమతించింది. రాజ్యాంగంలోని 164 (1ఎ) అధికరణం ప్రకారం శాసనసభ్యుల్లో 15 శాతానికి మించి క్యాబినెట్ హోదా పొందకూడదని, అందులోనే సీఎం కూడా ఉండాలన్న నిబంధనను తెలంగాణ సర్కార్ ఉల్లంఘించిందని రేవంత్‌రెడ్డి తరపు లాయర్ వాదించారు. సముద్రాల వేణుగోపాలాచారి, కేవీ రమణాచారి, దేవులపల్లి ప్రభాకర్‌రావు, గోయల్,రామలక్ష్మణ్, పాపారావు,పేర్వారం రాములు, కొప్పుల ఈశ్వర్, పదమర్తి రవి, వివేకానంద, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, బాలకిషన్ ఇలా పలువురికి క్యాబినెట్ ర్యాంక్ ఇవ్వడంతోపాటు జీతభత్యాలు చెల్లించడం రాజ్యాంగ వ్యతిరేకమని పిటిషనర్ వాదన. విచారణ మార్చి 14కి వాయిదా పడింది.

పురుషోత్తంరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను అడ్డుకునేందుకు కసరత్తు

మన తెలంగాణ/హైదరాబాద్: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో పరారీలో ఉన్న హెచ్‌ఎండిఎ ప్లానింగ్ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డికి ముందస్తు బెయిల్ లభించకుండా ఎసిబి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పురుషోత్తంరెడ్డి హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఎసిబి ఈ దిశగా ప్రయత్నం చేస్తుండడం గమనార్హం. ఎసిబి అధికారులు కౌంటర్ పిటిషన్‌ను పకడ్బందీగా తయారు చేస్తున్నారు. నేడో,రేపో హైకోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయనున్నారు. పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించిన హైకోర్టు అధికారులకు నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలంటూ తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది. పురుషోత్తంరెడ్డి సస్పెన్షన్‌కు గురైనా ఎసిబి అధికారులు ఆతడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

మలయాళ నటి ప్రియా ప్రకాశ్‌పై కేసు

- ముస్లింల మనోభావాలను గాయపరిచారంటూ ఫిర్యాదు



మన తెలంగాణ/హైదరాబాద్: మహ్మద్ ప్రవక్త ఆయన భార్య ఖాదీజపై 'ఒరు అడార్ లవ్' చిత్రంలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పలువురు ముస్లిం యువకులు చేసిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పోలీసులు మలయాళ నటి ప్రియా ప్రకాశ్‌పై కేసు నమోదు చేశారు. ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా ఓ పాటలో ఆమె నటించారంటూ ఫిర్యాదులో వారు ఆరోపించారు. కేవలం 26 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియో టీజర్ సోషల్ మీడియా సంచలనంగా మారింది. 'ఒరు అడార్ లవ్' చిత్రంలో ఆమె నటించిన ఓ సన్నివేశంలో స్టేడియంలో జరుగుతున్న ఒక ఈవెంట్‌లో ప్రియుడు, ప్రియురాలు కంటి సైగలతో సంభాషించుకోవడం, 'మాణిక్య మలరాయ పూవి' అని పాడుకునే పాట ఒక ప్రాంతానికి చెందిన ముస్లింల సంప్రదాయాన్ని కించపరిచేదిగా ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మలబార్ ప్రాంతానికి చెందిన ముస్లింలు ప్రతి యేటా సంప్రదాయంగా జరుపుకునే కొన్ని పండుగలలో ఈ పాటను పాడుకుంటూ ఉంటారని, దీనిని సినిమాలో అభ్యంతరకరమైన దృశ్యాలతో చిత్రీకరించి మనోభావాలను కించపరిచారని పేర్కొన్నారు. ఈ పాటను మహమ్మద్ ప్రవక్త, అతడి భార్య ఖదీజా ప్రేమకు చిహ్నంగా పాడుకున్నారని ముస్లింలలో ఒక విశ్వాసం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ పాటను ఈ చిత్రంలో ప్రియుడు, ప్రియురాలు వాడుకోవడం అభ్యంతరకరమని పేర్కొన్నారు.







• కళ్లకు గంతలతో..!

ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన దేవబత్తిని తేజశ్రీ కళ్లకు గంతలు కట్టుకొని పేపర్, పుస్తకాలు చదవడం, రాయడంతో పాటు ఫోన్ మెసేజ్‌లు చదువుతూ అందరినీ అబ్బురపరుస్తోంది. యూనివర్సల్ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న తేజశ్రీ తండ్రి దేవబత్తిని సత్యం ప్రోత్సాహంతో ఏడాది కాలంగా ఇలా సాధన చేసినట్లు తెలిపింది. ఇందులో ఉపాధ్యాయులు ప్రోత్సాహం కూడా ఉందని చెబుతోందీ చిన్నారి.

- మన తెలంగాణ/తల్లాడ

"జమ్మూ–కాశ్మీర్‌లో టెర్రరిజానికి సంబంధించిన సంఘటనల్లో గడిచిన 5సంవత్సరాలతో పోల్చితే 2017లో మరణించిన వారి సంఖ్య 358. 2013లో ఈ సంఖ్య 181 మాత్రమే."

టెర్రరిజానికి అంతం లేదా?

సంపాదకీయం

పాకిస్థాన్‌లో శిక్షణ పొందిన రెండు టెర్రరిస్టు బృందాలు జమ్మూ–కశ్మీర్‌లోని రెండు సైనిక స్థావరాలపై మూడ్రోజుల్లో జరిపిన రెండు దాడులను మన సైన్యం విజయవంతంగా తిప్పికొట్టటం సంతోషించాల్సిన విషయం. అయితే అదే సమయంలో ఐదుగురు టెర్రరిస్టులను హతమార్చిన మన సైన్యం ఆర్గురు సైనికులను కోల్పోవటం అత్యంత బాధాకరం. వారితో పాటు ఒక సాధారణ పౌరుడుకూడా మరణించాడు. పాక్ స్థావరం గా పనిచేస్తున్న టెర్రరిస్టు సంస్థ లస్కరే తోయిబా ఈ దాడులకు బాధ్యత స్వీకరించింది. జమ్మూలో, శ్రీనగర్‌లో సాయుధ దళాల స్థావరాల్లోకి టెర్రరిస్టుల చొరబాటు యత్నాలను సకాలంలో పసిగట్టటంవల్ల పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం నివారించబడింది. జమ్మూలోని సుంజువాన్ సైనిక శిబిరంలో కుటుంబ క్వార్టర్లపై, శ్రీనగర్‌లో కరణ్‌నగర్ ప్రాంతంలోని సిఆర్‌పిఎఫ్ 23వ బెటాలియన్ క్యాంప్ వద్ద చొరబాటు యత్నాలు జరిగాయి.

జమ్మూ–కశ్మీర్‌లో భద్రతా పరిస్థితితో, అలాగే రాజకీయ పరిస్థితితో వ్యవహరించటంలో మోడీ ప్రభుత్వంలో ఏదో తెలియని సందిగ్ధావస్థ లేదా లోపం ఉన్నట్లు కనిపిస్తున్నది. ప్రధాని అంతర్జాతీయ వేదికలపై, విదేశీ నేతలతో ద్వైపాక్షిక చర్చల్లో పాకిస్థాన్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం సమస్యను లేవనెత్తుతున్నారు. టెర్రరిజానికి మతం, ప్రాంతం లేదు, అందరం కలసికట్టుగా పోరాడి అంతం చేద్దాం అని కోరుతున్నారు. అయితే తమకున్న మినహాయింపువల్లనో లేక ఉమ్మడి పోరాటం ఎలాగో తెలియకో విదేశీ నేతలనుండి మాటమాత్రపు సంఘీభావం తప్ప నిర్దిష్ట తోడ్పాటు లభించటం లేదు. భారత ప్రభుత్వాన్ని ఆత్మీయ మిత్రునిగా భావిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సైతం, టెర్రరిజంపై గట్టి చర్యలు తీసుకోకపోతే సహాయం నిలిపివేస్తామని పాకిస్థాన్‌కు హెచ్చరికలతో సరిపెడుతున్నారు. టెర్రరిజంపై భద్రతా మండలి తీర్మానాలను పాకిస్థాన్ పాటించటం లేదంటున్న ట్రంప్ తమ వార్షిక బడ్జెట్‌లో పాకిస్థాన్‌కు 286 మిలియన్ డాలర్ల పౌర సహాయాన్ని, 80 మిలియన్ డాలర్ల సైనిక సహాయాన్ని ప్రతిపాదించారు. కేవలం 10 మిలియన్ డాలర్లు కోతపెట్టారు. ఐరాస నిషేధించిన టెర్రరిస్టు సంస్థలను తమ దేశంలో నిషేధించేందుకు నిరాకరిస్తూ వచ్చిన పాకిస్థాన్ ప్రభుత్వం అందుకు అంగీకరిస్తూ శుక్రవారం అధ్యక్ష డిక్రీ జారీ చేసింది. దీంతో 2008లో ముంబైపై టెర్రరిస్టు దాడి వ్యూహకర్త హఫీజ్ సయీద్ టెర్రరిస్టు జాబితాలోకి వచ్చాడు. అతడి సంస్థలు జమాత్ ఉద్ దవా, ఫలహ్ ఏ ఇన్‌సానియత్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. ఇది వాస్తవంగా జరుగుతుందా లేక పారిస్‌లో జరిగే ఐరాస కమిటీ సమావేశం ఒత్తిడి నుంచి బయటపడటానికి వ్యూహాత్మకమా వేచిచూడాలి.

2016 జనవరి 1న పఠాన్‌కోట వైమానిక స్థావరంపై దాడితో మొదలైన సీమాంతర టెర్రరిస్టు దాడులు ఆ తదుపరి మరికొన్ని సైనిక కేంద్రాలపైకి గురిపెట్టబడ్డాయి. జమ్మూ శివారులోని నగ్రోటలో 15 కోర్ హెడ్‌క్వార్టర్స్‌పై దాడి వాటిలో ఒకటి. ఎల్‌ఒసి దాటివెళ్లి పాకిస్థాన్ సైనిక స్థావరాలపై భారత సైన్యం జరిపిన 'సర్జికల్ దాడి' వాస్తవంలో శత్రువుకు చేసిననష్టం కన్నా ఎక్కువగా ప్రచారానికి ఉపయోగపడింది. ఎందుకంటే, ఆ దాడి అనంతరం టెర్రరిస్టుదాడులు, పాకిస్థాన్ రేంజర్ల కాల్పుల విరమణ ఉల్లంఘనలు పెరిగాయి.

ఈ పరిస్థితికి కేంద్రప్రభుత్వంలోని సందిగ్ధావస్థ తప్ప సైనిక వైఫల్యం ఎంతమాత్రం కారణం కాదు.జమ్మూ–కశ్మీర్ భద్రతా పరిస్థితి మెరుగుపడాలంటే పాకిస్థాన్‌తో చర్చలు ప్రారంభించాలని బిజెపి భాగస్వామిగా ఉన్న ప్రభుత్వనేత మహబూబ ముఫ్తి పదేపదే కోరుతున్నారు. కాగా, టెర్రరిజం, చర్చలు పొసగవు అనే వైఖరి మోడీ ప్రభుత్వం తీసుకుంది. ముఫ్తీ అన్నట్లు పాకిస్థాన్‌తో చర్చలు కోరేవారిని జాతి వ్యతిరేకులు గా ముద్రవేసే ప్రమాదం ఉంది. అయితే గత చరిత్రను చూచినపుడు, పాకిస్థాన్‌తో చర్చలు జరుగుతున్న కాలంలో సీమాంతర టెర్రరిస్టు చర్యలు అదుపులో ఉన్నాయి. మోడీ ప్రభుత్వం పాకిస్థాన్ వ్యతిరేకతను స్వీయ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోకుండా చర్చల పునఃప్రారంభం గూర్చి ఆలోచిస్తుందని ఆశించుదాం.

యుపిఎ పునరుద్ధరణే మార్గం!

చూపు

భారతీయ జనతాపార్టీ(బిజెపి)ని తిరిగి రాకుండా కట్టడి చేయాలని కలగంటున్న కాంగ్రెస్ ముందు ఉన్న కీలక సవాలు వచ్చే లోక్‌సభ ఎన్నికల ముందు మళ్లీ ఐక్య ప్రగతిశీల సంఘటన(యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్–యుపిఎ)కు ప్రాణం పోయడమే. ఇంతవరకు నోట్ల రద్దు, సరుకులు– సేవల పన్ను(జియస్‌టి)పై తప్ప ఇతర తీవ్ర అంశాలపై ప్రభుత్వంతో పోరాడే శక్తి ప్రతిపక్షానికి కొరవడింది. గత ఏడాది జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో క్రాస్ ఓటింగ్ ఒక బలమైన ఉదాహరణ. బిజెపి వ్యతిరేక ఐక్య వేదిక ద్వారానే మోడీ దూకుడును ప్రతిపక్షంఅరికట్ట గలదు. పనికివచ్చే మంత్రదండం అదొక్కటే. ప్రస్తుత రాజకీయ సన్నివేశాన్ని బట్టి ప్రతిపక్షం ఎన్నటికీ ఐక్యం కాలేకపోతోందన్నది స్పష్టంగా తెలుస్తోంది.2014 సార్వత్రిక ఎన్నికలలో బిజెపి కేవలం 31శాతం ఓటుతో అధికారంలోకి వచ్చింది. 69శాతం ప్రజలు ప్రతిపక్షానికే ఓటు వేశారు. ఈ వాస్తవంతో నిమిత్తం లేకుండా ప్రతిపక్షంలో ఐక్యత కొరవడింది.



కాంగ్రెస్ బలహీనపడడంతో అనేక ప్రాంతీయ శక్తులు రాజకీయ క్రీడను శక్తిమంతంగా ఆడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గమనిస్తే ఏ పార్టీ లేదా కూటమి బిజెపికి గట్టి పోటీని ఇచ్చే పరిస్థితిలో లేవు. ఇది ఆ పార్టీని బలోపేతం చేస్తున్న అంశం. ప్రతిపక్షాలను ఐక్యం చేస్తూ యుపిఎను మళ్లీ కూటమిగా పునరుద్ధరించడం కాంగ్రెస్ ముందున్న మొదటి సవాలు. 2004లో వాజ్‌పేయి ప్రభుత్వంపై దీటుగా తలపడడానికి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ సంకీర్ణ కూటమిని విజయవంతంగా కూర్చగలిగారు. ఇప్పుడు దృశ్యం మారింది. ఆమె ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉంది. పార్టీ సారథ్యాన్ని కుమారుడు రాహుల్‌గాంధీకి అప్పగించారు.

శరత్‌పవార్, మమతాబెనర్జీ, ములాయం సింగ్ యాదవ్ లేదా మాయావతి వంటి ప్రతిపక్ష నేతలు రాహుల్ సారథ్యం కింద పనిచేయడానికి ఇష్టపడడంలేదు. అందుకే సోనియా ఇటీవలి మోడీకి వ్యతిరేకంగా బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేసే కృషి చేపట్టారు. ఇటీవలి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు, రాజస్థాన్ ఉప ఎన్నికలలో రాహుల్‌గాంధీ శక్తిమంతమైన నేతగా గుర్తింపు సాధించినప్పటికీ చాలామంది యుపిఎ భాగస్వాములు సోనియాగాంధీనే ఆమె కొడుకు కంటే బలంగా కోరుకుంటున్నారు.అయితే ఆమె సారథ్యంలో తిరిగి కూటమి కట్టాల్సినంత బలమైన అంశాలు ఏవీ వారికి కనపడడంలేదు. రెండో సవాలు ఏమిటంటే–ప్రతిపక్ష ఐక్యతకోసం 'పిల్లిమెడలో గంటకట్టేవారు ఎవరు' అన్నది.

బలహీనపడిన కాంగ్రెస్‌కు ప్రాధాన్యతనివ్వడం ప్రాంతీయ పార్టీలకు ఇష్టం లేదు. గత నెలలోనే ఎన్‌సిపి అధిపతి శరద్‌పవార్ ప్రతిపక్ష ఐక్యతకోసం పిలుపునిచ్చారు. 'రాజ్యాంగాన్ని రక్షిద్దాం' పేరిట మహారాష్ట్రలో చెప్పుకోదగ్గ యాత్రను నిర్వహించారు. ఆ యాత్రలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నప్పటికీ వారికి ఎన్‌సిపి తరువాతి స్థానంలో నిలవడం ఇష్టం లేకపోయింది. ఎన్‌సిపి కేవలం ప్రాంతీయ పార్టీ మాత్రమే అని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇది జరిగిన కొద్ది రోజులకే సోనియా గాంధీ ముందు వరుసలో నిలిచి పార్లమెంటులో ప్రతిపక్షాల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం సాగుతుండగానే ఐక్య ప్రతిపక్షానికి మమతాబెనర్జీ సారథ్యం మంచిది కదా అని తృణమూల్ కాంగ్రెస్ శిబిరంలో వినిపించింది. అందుచేత ప్రతి ఒక్కరిని ఐక్యత గొడుకు కిందకు చేర్చడం ఎలా అన్నది కాంగ్రెస్ ఆలోచించాలి.

మూడవ సవాలు ఏమిటంటే – ప్రధాని అభ్యర్థి విషయంలో అంగీకారానికి రావడం. ప్రాంతీయ పార్టీలతో విస్తృత కూటమికి కాంగ్రెస్ అంగీకరించినా, ప్రధాని అభ్యర్థి ఎవరు అన్న ప్రశ్న సమస్యలను సృష్టించవచ్చు. ఏ ఇతర పార్టీ నాయకుడిని ప్రధాని పదవికి కాంగ్రెస్ అంగీకరించదు. అలాగే రాహుల్‌గాంధీని ప్రధాని అభ్యర్థిగా ఇతర పార్టీలు అంగీకరించకపోవచ్చు. మమతాబెనర్జీ వంటి కొందరు ప్రాంతీయ నేతలు గట్టిగా తెరమీదకు వచ్చే అవకాశం ఉంది. వారు విడిగా ఫ్రంట్‌గా ఏర్పడి ప్రధాని అభ్యర్థి ఎవరు అన్న అంశాన్ని ఎన్నికల తర్వాత నిర్ణయానికి వదిలిపెట్టవచ్చు. అయితే ప్రధాని అభ్యర్థి పేరు చెప్పకుండా ఏర్పడే ఫ్రంట్ బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ ముందు, దాని నేత మోడీ ముందు వెలవెలబోవడం ఖాయం.

నాలుగో సవాలు ఏదంటే దక్షిణ భారతదేశం, ఈశాన్యంలో బిజెపిని చొచ్చుకురాకుండా నిరోధించడం. కేవలం ఏడు రాష్ట్రాలలోనే కాంగ్రెస్, బిజెపి నువ్వా, నేనా అన్న పరిస్థితిలో ఉన్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా 12 పెద్ద రాష్ట్రాలలో బిజెపి ఈ సరికే ఉచ్ఛస్థితిలో ఉంది. రాజస్థాన్ ఉప ఎన్నికల తర్వాత ఎన్‌డిఎకు లోక్‌సభలో గల మొత్తం 336 సంఖ్యాబలంలో 272 ఆ రాష్ట్రాలవే. ఉత్తర భారతదేశంలో కూడా బిజెపి అగ్రస్థానంలో ఉంది. అందుకే మరింతగా విస్తరణకు దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలపై అది దృష్టి సారించింది. ఈశాన్య ప్రాంతంలో మొత్తం 25లోక్‌సభ సీట్లు ఉన్నాయి.

ఒకప్పుడు కాంగ్రెస్ ఇంచుమించు ఈ మొత్తం సీట్లను గెలుచుకుంది. కానీ ఇప్పుడు ఏడు ఈశాన్యరాష్ట్రాలకు ఐదింట బిజెపి, దాని మిత్రపక్షాల హవా నడుస్తోంది. దక్షిణ భారతదేశంలో బిజెపి తలెత్తకుండా కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేయవలసి ఉంది. వచ్చేనెల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న కర్ణాటకను కాంగ్రెస్ తిరిగి గెలుచుకోవడం చాలా అవసరం. ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో ఉన్న రెండు పెద్ద రాష్ట్రాలు కర్నాటక, పంజాబ్ మాత్రమే. ఒకానొకప్పుడు దక్షిణ భారత దేశం కాంగ్రెస్‌కు పెట్టనికోటగా ఉండేది. క్రమంగా ఆ పార్టీ స్థానాన్ని ప్రాంతీయ పార్టీలు ఆక్రమించాయి.1967నుండి తమిళనాడులో డిఎంకె లేదా ఎఐఎడిఎంకె తో అంటకాగి అస్తిత్వాన్ని కాంగ్రెస్ నిలుపుకుంటోంది. కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్(యుడిఎఫ్) లేదా వామపక్షాల సారథ్యంలోని ఫ్రంట్(ఎల్‌డిఎఫ్) మధ్య అధికారం బదిలీ అవుతోంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఒకప్పుడు చాలా బలంగా ఉండేది. అయితే తెలుగుదేశంపార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డాక అది తీవ్రంగా బలహీనపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీలిపోయాక ఆ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ కంటికి కనపడని స్థితికి క్షీణించింది. ప్రతీ ఒక్క అంశంపై ప్రతిపక్షాలను ఏకత్రాటిపై నిలపడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదని ఒక గ్రంథావిష్కరణ సభలో ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థికమంత్రి చిదంబరం చేసిన వ్యాఖ్య సరైనదే. 'కొన్ని అంశాలలో చాలామంది కూడతారు. చాలా అంశాలలో కొద్దిమంది కూడతారు. ప్రతి ఒక్క అంశంపై కాంగ్రెస్ వేదిక మీదికి దాదాపు 7, 8 దాకా ఉన్న రాష్ట్రస్థాయి ప్రాంతీయ పార్టీలు రావడం అన్నది అసాధ్యం అని నేను భావిస్తాను' అని చిదంబరం అన్నారు. అందుచేత యుపిఎను పునరుద్ధరించడం ఒక్కటే చీలిపోయి ఉన్న ప్రతిపక్షాలన్నిటినీ కలిపే ఏకైక మార్గమని పరిశీలకులు భావిస్తున్నారు.

*** కళ్యాణి శంకర్**

అంకెల గారడీ అభివృద్ధా?



బి.కొండల్ రెడ్డి
(రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధి)
9948897734

లేనిది ఉన్నట్టుగా చూపించి దానిని విస్తృతంగా ప్రచారం చేసుకోవటం కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే దేశంలో రైతు ఆత్మహత్యలు 50% తగ్గినట్టు చెప్పి ఆ విషయాన్ని జాతీయ మీడియాలో ఉదరగొట్టింది. ఐతే రైతు ఆత్మహత్యల గురించి, జాతీయ నేర గణాంకాల విభాగం(NCRB) డేటా గురించి కొంత పరిజ్ఞానం ఉన్న ఎవ్వరికైనా అది శుద్ధ అబద్ధం అని అట్టే అర్థమై పోతుంది. 2014లో జరిగిన రైతుఆత్మహత్యల వివరాలను విడుదల చేసిన ప్రభుత్వం అంతవరకు ఒకే కేటగిరిలో వస్తున్న రైతు ఆత్మహత్యలను రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలు అనే మూడు విభాగాలు చేసి అందులో రైతు ఆత్మహత్యలు 50% తగ్గినట్టు చూపించింది. రైతు సంఘాలు, మేధావులు ఇది వాస్తవం కాదు అని చెప్పేసరికే జాతీయ మీడియా రైతు ఆత్మహత్యలు ఒక్క సంవత్సరంలోనే తగ్గినట్టు ప్రచారం చేసింది. ఇక ఇప్పుడు ఏకంగా బడ్జెట్‌లో రైతులు పంటలకు పెట్టే ఖర్చునే తగ్గించి చూపించి మద్దతు ధర ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు.

2018–19 బడ్జెట్‌ను రైతుల బడ్జెట్‌గా ప్రభుత్వం చెప్పుకోవటం ఒక పెద్ద జోక్ లాంటిది. మోడీ ప్రభుత్వం మిగిలిన ఎన్నికల వాగ్దానాలవలె రైతులకు చేసిన ఎన్నికల వాగ్దానాలన్నింటినీ తుంగలో తొక్కేసింది. మరో వైపు దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలు బలోపేతమవుతున్న క్రమంలో వాటికి తలొగ్గి కేంద్రప్రభుత్వం తప్పనిభాగ్యంగా తమ ఎన్నికల వాగ్దానాలైన రైతు డిమాండ్లను ఆ మాత్రమైన బడ్జెట్ ప్రసంగంలో పొందుపరచింది. బడ్జెట్‌లో రైతు డిమాండ్ల ప్రస్తావన దేశవ్యాప్త రైతు ఉద్యమాల ఫలితమే. జాతీయ స్థాయిలో 190 రైతు సంఘాలతో కలిసి ఏర్పడ్డ AIKSCC(అఖిల భారత రైతు పోరాట సమన్వయ కమిటీ)ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగిన కిసాన్ ముక్తి యాత్ర నవంబర్ 20,2017 నాడు ఢిల్లీలో జరిగిన చరిత్రాత్మకమైన కిసాన్ ముక్తి సంసద్ ఉద్యమం, ఇప్పటికి వివిధ రాష్ట్రాలలో కొనసాగుతున్న రైతు సదస్సులు కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి పెంచుతున్నాయి. 2014 ఎన్నికల ప్రచారంలో భా.జ.పా. రైతుల పంటకు కనీస మద్దతు ధరను తమ ఎన్నికల వాగ్దానంగా పేర్కొని, గత నాలుగు సంవత్సరాలుగా వాయిదా వేస్తూ, ఆ వాగ్దానం నుండి వెనక్కు మళ్లుతూ 2015 లో సుప్రీంకోర్టులో అఫిడవిట్ కూడా దాఖలు చేసింది. 2017 జూలైలో కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి పార్లమెంటులో మాట్లాడుతూ గడచిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కనీస మద్దతు ధరలపై వాగ్దానమే చేయలేదని తప్పుడు ప్రకటన చేసాడు. ఐతే ఇప్పుడు మాత్రం మొట్టమొదటి సారిగా కేంద్రప్రభుత్వం రైతుకు ఉత్పత్తి ఖర్చుల మీద ఒకటిన్నర రెట్లు కలిపి కనీస మద్దతు ధరను ఇస్తున్నట్టు తన బడ్జెట్ ప్రసంగంలో పొందుపరచింది.

మరో ప్రక్క కేంద్రప్రభుత్వం మరోసారి రైతులను తప్పుదోవ పట్టిస్తూ తమ ప్రభుత్వం ఇప్పటికే రబీలో ఉత్పత్తి ఖర్చుకి 50% జోడించి రైతులకు కనీస మద్దతు ధర అన్ని పంటలలో ఇచ్చినట్టు ప్రకటించింది. వాస్తవ లెక్కల ప్రకారం సమగ్ర ఉత్పత్తి ఖర్చు(C2)ఐతే, 2017 రబీలో వివిధ పంటలకు ఇచ్చిన మద్దతు ధరలను చూస్తే అది 3శాతం మొదలు 38శాతం వరకు మాత్రమే ఉంది. ఈ ప్రభుత్వం ఉత్పత్తి ఖర్చు అనే పదానికి నిర్వచనాన్నే మార్చి లెక్క వేయటం మరో దారుణమైన విషయం. ప్రభుత్వం సమగ్ర ఖర్చు(C2)స్థానంలో తక్కువ ఖర్చు పద్ధతిని (A2+FL) ఎన్నుకుని ఇప్పటికే రైతులకు రబీలో కనీస మద్దతు ధరలు ఇచ్చినట్టు ప్రకటించింది. ఇది రైతులను దారుణంగా మోసగించటమే. ఇక ప్రభుత్వం తక్కువ ఖర్చు పద్ధతిని ఎన్నుకుని కనీస మద్దతు ధరలు ప్రకటించినప్పటికీ 2018 ఖరీఫ్‌లో రైతులకు ధరలలో పెద్దగా ఒరిగిందేమీలేదు. ఉదాహరణకు ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త ఫార్ములా ప్రకారం వరి పంట కనీస మద్దతు ధర రూ.1550 స్థానంలో రూ.1675 అవుతుంది, సరే అదే కందుల విషయానికి వస్తే ధర రూ.5450 నుండి రూ.4977కు పడిపోతుంది. ఇది వివిధ పంటల కనీస మద్దతు ధరలలో స్వల్ప మార్పులు సూచిస్తుందేమో . కనీస మద్దతు ధరలలో చరిత్రాత్మక మార్పులు తెస్తామని, 2022కు రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న హామీకి ఇది ఏ మాత్రం సరిపోదు.

గత 11 సంవత్సరాలుగా రైతు సంఘాల ప్రధాన డిమాండ్ అయిన డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసు చేసిన సమగ్ర ఉత్పత్తి ఖర్చు(C2),కు ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ఇస్తామని మోడీ ఎన్నికల ప్రచారంలో తెలిపారు. కాని ప్రస్తుతం ప్రభుత్వం తక్కువ ఖర్చు లెక్క(A2+FL) ప్రామాణికంగా తీసుకుంది, ఇది పూర్తిగా అర్థరహితము. ఎందుకంటే ఈ లెక్కలే ప్రామాణికంగా తీసుకుంటే 2009–14 మధ్యలో యుపిఎ ప్రభుత్వం కూడా చాలా పంటలకు ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం అదనంగా ఇచ్చింది, మరి 2014ఎన్నికల ప్రచారంలో మేము ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం అదనంగా ఇస్తామంటూ ఊదరగొట్టిన మోడీగారు ఇప్పుడేమి సమాధానం ఇస్తారు. పంటలకయ్యే ఉత్పత్తి ఖర్చుల గురించి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కొత్త ఫార్ములా(A2+FL) రైతులకు అదనపు ఆదాయం సమకూర్చే విధంగా ఏమాత్రం లేదు, ఇది రైతు ఆదాయం రెట్టింపును కలగానే మిగిలిస్తుంది. మొదట ఈ ప్రభుత్వం పంటల ఖర్చు విషయంలో, కనీస మద్దతు ధర విషయంలో ఏ ఫార్ములా తో ముందుకు వెళ్తుందో వివరణ ఇవ్వాలి.

ఇక కనీస మద్దతు ధర అనేక పంటలకు అమలు కూడా కాలేదు. ఈ సమస్యను పరిష్కరించటానికి ఒక పథకం కాని కనీస కేటాయింపులు కాని ఈ బడ్జెట్‌లో లేవు. ఒక్క ఖరీఫ్ 2017 సీజన్‌లోనే కనీస మద్దతు ధరలకు (MSP), మార్కెట్‌లో రైతు అమ్ముకుంటున్న ధరలకు తేడా వల్ల రైతులు దేశవ్యాప్తంగా32,700 కోట్లు నష్టపోతున్నారని అఖిల భారత రైతు పోరాట సమన్వయ కమిటీ నిర్వహించిన కిసాన్ కా లూట్ ప్రచారం ద్వారా అంచనా వేసింది. పరిస్థితి ఇలా ఉంటే 2018–19 కేంద్రబడ్జెట్‌లో మార్కెట్ ఇంటర్వెన్షన్ అండ్ ప్రైస్ సపోర్ట్ స్కీంకు నిధుల కేటాయింపు 950 కోట్ల నుండి 200 కోట్లకు తగ్గించిందంటే ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు.

ఈ బడ్జెట్ రైతును రుణ విముక్తిచేసే అంశం గురించి కనీస ప్రస్తావన కూడా తీసుకురాలేదు. దేశ వ్యాప్తంగా వేలాది మంది రైతులు అప్పుల బారినపడి ఆత్మహత్య చేసుకుంటున్నప్పటికి, కిసాన్ ముక్తి సంసద్ జాతీయ స్థాయిలో ప్రధాన డిమాండ్ అయిన రైతు శాశ్వత రుణ విముక్తి కోసం ఏ మాత్రం మద్దతును ప్రకటించకపోగా కంపినీలకు మాత్రం మొండి బకాయిలను రద్దు చేస్తామని బడ్జెట్‌లో హామీ ఇచ్చింది.

ఈ బడ్జెట్‌ను రైతు బడ్జెట్‌గా చూపటానికి ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ, వాస్తవ కేటాయింపులు చూసేసరికి ఇది కూడా ఒక ఎన్నికల మ్యానిఫెస్టోను తలపించింది. కేటాయింపులకు వచ్చేసరికి ఎక్కడా పెద్దగా పెరిగిందేమీ లేదు. పశుసంవర్ధక,మార్కెటింగ్, చేపల పెంపకం, సేంద్రీయ వ్యవసాయం లాంటి ముఖ్యమైన వాటికి కూడా కేటాయింపులు పెరగలేదు. మొత్తంగా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయించింది 2.3% మాత్రమే. ఒక్క ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు మాత్రమే 9000 కోట్లనుంచి 13,000 కోట్లకు నిధులు పెంచినప్పటికీ అది ఇప్పుడున్న నిబంధనల ప్రకారం రైతులకంటే ఎక్కువగా భీమా కంపినీలకే ఉపయోగపడుతుంది. ఉత్పత్తి ఖర్చును తగ్గించటానికి ఎటువంటి సబ్సిడీలను కాని, పథకాలను కాని ఈ బడ్జెట్ ప్రకటించలేకపోయింది. వాతావరణ మార్పులు, ప్రకృతి విపత్తుల వల్ల రైతులకు నష్టం కలుగుతుందని సూచించినప్పటికీ, ఆ సమస్యను గుర్తించటానికి గాని, జాతీయ విపత్తుల ఉపశమన నిధిని పెంచటానికి గాని ప్రయత్నం జరగలేదు. రైతులు ప్రభుత్వం పంటల సమగ్ర ఉత్పత్తి ఖర్చు(C2) పై ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ధరను ప్రకటించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి . వెంటనే రమేష్ చంద్ కమిటి సూచనలు పరిగణనలోకి తీసుకుని ఉత్పత్తి ఖర్చులను లెక్కెయ్యాలి. అదేవిధంగా రైతుల ప్రధాన డిమాండ్ అయిన రుణ విముక్తి గురించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి, అలాగే ప్రభుత్వం బడ్జెట్‌లో ఇచ్చిన హామీలపై జవాబుదారీగా ఉండాలి.

2016లో జరిగిన రైతు ఆత్మహత్యల వివరాలను జాతీయ నేర గణాంకాల విభాగం (NCRB) ఇంతవరకు విడుదల చేయలేదు. 2016 గడిచిపోయి 14 నెలలు కావస్తుంది, కాని దేశవ్యాప్తంగా జరిగిన రైతు ఆత్మహత్యలపై గణాంకాలు రాలేదు. మిగిలిన విషయాలపై పూర్తి గణాంకాలు వచ్చాయి ఒక్క రైతు ఆత్మహత్యలు మినహా. ఈ గణాంకాల ఆధారంగానే వ్యవసాయ సంక్షోభం, రైతు ఆత్మహత్యలపై జాతీయ స్థాయి చర్చ జరుగుతుంది.

ఒకవేళ ఆత్మహత్యలు పెరిగి ఉంటే అందుకు కారణాలు, తగ్గిఉంటే అందుకు కారణాలు కూడా తెలుస్తాయి. కాని రైతు ఆత్మహత్యల గణాంకాల విషయంలో ఈ ఒక్కసారే ఎందుకు ఇంత జాప్యం జరుగుతున్నదో అర్థం కావటం లేదు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి కదా ఈ ప్రభుత్వం రైతు ఆత్మహత్యల వివరాలు వెల్లడిస్తుందో లేదో వేచి చూడాలి.

(ఈ రోజు హైదరాబాద్‌లోని తార్నాకలో జరుగుతున్న కిసాన్ ముక్తి సదస్సు సందర్భంగా)

బంజారాల్లో చైతన్యం రగిల్చిన 'ఫేరి ఫరెరో'



పాద్య సుమన్
94419 80453

బంజార జాతిని చైతన్యపరచి ఏకతాటిపై తీసుకురావటానికి కృషి చేసిన సద్గురు సేవాలాల్‌మహరాజ్. 'ఫేరి ఫరెరో' ఉద్యమంతో దేశమంతటా తిరిగి తమ జాతి ప్రజల నడవడికను క్రమబద్ధంచేసి, చివరి క్షణం వరకు వారి కోసం పరితపించారు. సేవాలాల్ మహారాజ్ అనంతపురం జిల్లా గుత్తి తాలుకా రాంజీనాయక్ తండా స్థాపకుడు రాంజీ నాయక్ కుమారుల్లో ఒకడైన భీమా నాయక్, ధర్మణిభాయి దంపతులకు 1741, ఫిబ్రవరి 15న జన్మించాడు. బాల్యంలో ఖాడు(పశువుల మంద)ను కాసేవాడు. చిన్నతనం నుంచే అందరికీ తోడ్పాటుగా ఉంటూ ఆదర్శంగా ఉండేవాడు. భక్తి పేరిట సాగుతున్న హింస, జంతుబలులను ఆయన నిరసించాడు.

పద్దెనిమిదవ శతాబ్దంలో దేశంలో సంభవించిన కరువు, కాటకాలతో వేలాది మంది బంజారాలు మరణించారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు. ఈ సామాజిక సంక్షోభ పరిస్థితిని ఆసరాగా చేసుకొని నవాబులు, ఆంగ్లేయులు చేపట్టిన సంస్కరణలు బంజారాల జీవితాన్ని మరింత సంకటంలో పడేశాయి. నిర్బంధ మత మార్పిడిలతో బంజార సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించారు. వారి చర్యలను ప్రతిఘటించిన బంజారాలను దేశద్రోహులుగా ముద్రవేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సేవాలాల్ తమ జాతి పునరుజ్జీవనానికి, సంస్కృతి పరిరక్షణకు కంకణం కట్టుకొని 'ఫేరి ఫరెరో' ఉద్యమాన్ని లేవదేశాడు. ప్రత్యమ్నాయ తండా సంస్కృతిని ఏర్పాటు చేయడానికి నాలుగు లక్ష్యాలతో ఉద్యమాన్ని నడిపారు. అవి 1) మత ప్రచారాన్ని వ్యతిరేకించటం 2) తండా రాజ్యం నిర్మాణం 3) బంజార ధర్మాన్ని ప్రచారం చేయటం 4)జాతి రక్షణకు యుద్ధం చేయటం.



ఉద్యమం విజయవంతం కావటానికి సేవాలాల్ తన అనుచరులను నాలుగు దళాలుగా ఏర్పాటు చేశాడు. మొదటి దళం భృగురాజ్ సారథ్యంలో 'ఫేరి ఫరెరో'ను ప్రచారం చేస్తారు. రెండవ దళం సంపన్నులైన జంగీ, భంగీల నాయకత్వంలో తండా ప్రజలకు గోవులను దానం చేస్తారు. మూడవ దళం బిడారులుగా వెళ్ళిన వారు తండాలు స్థాపించుకునేలా ప్రాంతాలను సూచిస్తారు. నాల్గవ దళం సేవాలాల్ ఆధ్వర్యంలో తండాల్లో ధర్మాన్ని బోధిస్తూ, సంస్కృతి పరిరక్షణకు ప్రజలను ఉత్తేజపరుస్తూ దేశమంతటా పర్యటిస్తారు.

ఆంగ్లేయులు సామ్రాజ్య విస్తరణతోపాటు తమ క్రైస్తవ మతవ్యాప్తిని కూడా విపరీతంగా ప్రచారం చేశారు. సేవాలాల్ తన అనుచర దళంతో తండాలకు వెళ్ళి విదేశీయులు వారి మతాన్ని మనకు బలవంతంగా అంటగట్టుతున్నందున తండాలను గ్రామాలకు, పట్టణాలకు దూరంగా, అడవులకు సాధ్యమైనంత దగ్గరలో స్థాపించి మన సంస్కృతిని కాపాడుకుందామని ప్రబోధించాడు. మతాంతీకరణకు గురిచేస్తున్న బ్రిటీష్ పాలకులను హెచ్చరిస్తూ 'మా జాతి సంస్కృతి మాది, మాదైన జీవన విధానంలో మేము జీవిస్తాం. దీనికి ఎంతకైన తెగిస్తాం' అని బంజారాల్లో సాంఘిక విప్లవాన్ని రగిలించాడు సేవాలాల్.

రెండో లక్ష్య సాధనలో భాగంగా బిడారీలు (సరుకులు మోసుకెళ్లే సమూహాలు)గా తమ జీవనాన్ని సాగిస్తున్న బంజారాలతో ఆ వృత్తిని మాన్పించి ఎక్కడికక్కడ తండా రాజ్యాలను స్థాపించి వారిని నాగరికతకు దగ్గరగా చేర్చాడు. స్థిర నివాసం ఏర్పరచుకున్న బంజారాలు తమ తండా రాజ్యంలో నిలకడగా ఉంటూ క్రమంగా వ్యవసాయానికి అలవాటుపడి జీవనం గడపటానికి కొంత వరకు పురోగతిని సాధించారు. ప్రతి తండాకు నాయక్, కారోబారీ, డావో పేర్లతో నాయకులను నియమించి తండాల పరిపాలన చేయాలని సేవాలాల్ నిర్దేశించాడు.

మూడో లక్ష్యమైన ధర్మ ప్రచారంలో భాగంగా సత్యం, అహింస మార్గంలో నడవాలని బంజారాలకు సేవాలాల్ జ్ఞానబోధ చేశాడు. మూఢనమ్మకాలకు, మద్యపానానికి బానిసకాకుండా ఆదర్శ జీవనం గడపటానికి సన్మార్గంవైపు నడిపించాడు. లంబాడీల ఆచార వ్యవహారాలలోని జంతు బలి, రక్త తర్పణం, మద్యపానం అలవాట్లను మానుకొని సాత్వికంగా జీవించాలని హితోపదేశం చేశాడు. తమ జాతి దైవమైన మేరామాకు బలి ఇవ్వటాన్ని ఆయన నిరాకరించాడు. నీ ఆకలి తీర్చుకోవటానికి దేవుని పేరుతో నీలాగే ప్రాణం కలిగిన జంతువులను చంపటం తప్పు అని, జీవహింస చేయరాదని మేరామ భగత్(పూజారి)తో వాదిస్తాడు. ఇలా హింసాయుత సంస్కృతి నుంచి బంజార జాతిని అహింసాయుత మార్గం వైపు నడిపించటానికి ప్రయత్నం చేశాడు. లంబాడీలలో నేటికి కొందరు సేవాలాల్‌ను అనుసరిస్తూ మద్యం, మాంసంను త్యజించి సాధువులుగా జీవిస్తున్నారు.

దొంగతనాలు చేసే వారిని ఉద్దేశించి దొంగ సొమ్ముతో తాత్కాలికంగా సుఖం పొందినప్పటికీ తరువాత ఎన్నో దుష్పరిణామాలను ఎదుర్కొనవలసి ఉంటుందని తన జాతికి హితోపదేశం చేసి జాతి నడవడికను సేవాలాల్ క్రమబద్ధం చేశాడు. నసాబ్ (పంచాయితీలు)పెట్టి పేదలపై దండుగ(జరిమాన) వేసి వారిని బాధించకుండ ధర్మాధర్మ విచక్షణను పాటించాలని ధర్మసూక్ష్మాలను ప్రబోధించాడు.తన తమ్ముని కొడుకుకు కడుబీదవాడైన తుకారాం పమార్ కూతురుతో వివాహం జరిపించి తామంతా బంజారలమని, తమలో పేద ధనిక, ఎక్కువతక్కువ భేదాలు, ఆర్థిక తారతమ్యాలు లేవని జాతి సంస్కృతిని లోకానికి చాటాడు. ఇలా జీవహింస చేయరాదు, సత్యాన్ని పాటించాలి. దొంగతనం చేయరాదు, అధిక ధనాన్ని ఇతరుల ఆస్తిని ఆశించరాదు అని సేవాలాల్ చేసిన ధర్మోపదేశంలో గౌతమ బుద్ధుడు చెప్పిన అష్టాంగ మార్గాలను దర్శించవచ్చు.

యావత్ బంజారా జాతికి శాంతి సందేశాన్ని అందించడమేగాక అవసరమైపుడు యుద్ధాలు చేసి జాతిని రక్షించుకోవడం ఈ ఉద్యమంలోని నాలుగో లక్ష్యం. ఆ రోజుల్లో నవాబులు బ్రిటీషర్ల ఏజెంట్లుగా మారి వారి శాసనాలను అమలు చేశారు. తండా నుండి శిస్తు వసూలు చేయటానికి ఆదేశించారు. కాని సేవాలాల్ ''మీరు పరదేశీయులకు బానిసలు, నేను బానిసలను రాజులుగా గుర్తించను'' కాబట్టి మేము ఏ శిస్తును కట్టము. అని సమాధానమిచ్చాడు.

బానిసలకు బానిసలుగా ఉంటానికి తమ జాతి సిద్ధంగా లేదని ''మా తండాల్లో మా రాజ్యం''అని ధిక్కార స్వరాన్ని వినిపించాడు. ఈ విధంగా జ్ఞానం, సేవ, త్యాగంతో కూడిన తన శేషజీవితాన్ని బంజార జాతి అభ్యున్నతికి అంకితం చేసిన మహానుభావుడు సేవాలాల్ 12, ఏప్రిల్ 1806లో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా రూయిగఢ్‌లో దేహత్యాగం చేశాడు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 15న సేవాలాల్‌కు ప్రీతిపాత్రమైన లాప్సి(బియ్యం బెల్లంతో చేసిన పాయసం)ను వండి ''భోగ్''ను చేస్తారు. అంతేగాక బంజారాలు తమతమ వీలును బట్టి పలు పండగల సందర్భాల్లో సేవాలాల్‌కు ఈ ''భోగ్''ను నిర్వహిస్తారు.

ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి. ఆయన ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేసి వాటి ప్రాధాన్యం పెంచాల్సిన ఆవశ్యకత బంజార జాతి ప్రజలపైన ఉంది.

మన తెలంగాణ
5
హైదరాబాద్
గురువారం
15 ఫిబ్రవరి, 2018
www.manatelangana.news

అఖిల



దాంపత్య సంబంధాల రూపురేఖలు మారుతున్నాయి. అంగరంగ వైభవంగా జరిగే పెళ్లి వేడుకలకు బదులు అర్థం చేసుకుని జీవించడాన్ని యువత ఇష్టపడుతున్నారు.. సహజీవనం అనే పాశ్చాత్య సంస్కృతిని అనుసరిస్తున్నారు. ఏదేమైనా స్వేచ్ఛగా, స్వతంత్రంగా, తమకిష్టమైన రీతిలో బతకడమే అంటోంది యువత.. ఈ లివింగ్ రిలేషన్‌షిప్‌లో కోర్టులు, విడాకులు, పెద్దమనుషులు, పంచాయితీలు.. వంటివి తక్కువ. ఇద్దరికీ సయోధ్య కుదిరినంతవరకు ఓకే.. కుదరనప్పుడు సైలెంట్‌గా ఎవరిదారి వారిదే.. అదే సహజీవనం.

తాళి కట్టని పెళ్లి

నయా జీవనశైలి



ఈ రోజుల్లో సహజీవనం సహజమైంది. అమ్మాయిల అబ్బాయిల ఆలోచనా దృక్పథం మారింది. వివాహం మీద విరక్తో...కొత్త జీవితంపైన ఆసక్తో తెలియదు కానీ ఆడా మగ ఇద్దరూ పెళ్లి చేసుకోకుండా కల్సి ఉందామనే నిర్ణయానికి వస్తున్నారు. సహజీవనం తప్పా, ఒప్పా అనే విషయం ఎప్పుడూ పెద్ద చర్చగా మారుతోంది. ఇటీవల సుప్రీంకోర్టు కూడా మేజర్లు కలిసి జీవించడం, పెళ్లి చేసుకోవడాలు తప్పుకాదని సమర్థించింది. ఇప్పటికే మన దేశంలో సహజీవనం చేస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా సెలబ్రిటీలు ఈ విషయంలో చాలా ముందున్నారు. కానీ సామాన్యులు ఈ రిలేషన్‌ను కలకాలం సాగించడం సాధ్యమేనా అంటే అనుమానమే..మనసులు కలిసి ఉన్నంత వరకూ నో ప్రాబ్లెమ్. తేడా వస్తేనే సమస్యంతా.. సహజీవనంలో సమస్యలూ ఎక్కువే. చిన్న ఇగో వల్ల విడిపోవడాలూ అధికమే..

సహజీవనం చేస్తున్న ఆమె.. అబ్బాయి పెళ్లి చేసుకోలేదని, మోసం చేశాడని కేసు పెట్టడాలు లేదా ఆత్మహత్య చేసుకోవడాలను ఈ మధ్య ప్రసార మాధ్యమాలు, పత్రికల్లో ఎక్కువగా చూస్తున్నాం..అనుమానంతో సహజీవనం చేస్తున్న పాట్నర్‌ను చంపడాలు కూడా జరుగుతున్నాయి...ఇలాంటి నేరాలు, ఘోరాలు ఎందుకు జరుగుతున్నట్లు.. అంటే సహజీవనంపై సరైన అవగాహన లేకపోవడమే అంటున్నారు మానసిక శాస్త్రవేత్తలు.

ఉద్యోగరీత్యా దూర ప్రదేశంలో ఉంటారు. పరిచయమైన ఇద్దరూ కొంతకాలం కలిసుందాం.. నచ్చితే పెళ్లి చేసుకుందాం లేకపోతే లేదు అనే స్పృహతో సహజీవనం చేస్తుంటారు. ఇటువంటి సందర్భాల్లో మహిళలకే ఎక్కువ సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. లైంగికంగా కలిసుండటం వల్ల పిల్లలు పుట్టడం, లివ్ అండ్ రిలేషన్‌షిప్ వంకతో మోజు తీరగానే మోసం చేసే ప్రబుద్ధులూ ఉంటారు.. సహజీవనం పేరుతో అమ్మాయిలను మోసం చేస్తే , ఆర్థికంగా ఆమెను సపోర్ట్ చేయడానికి గృహహింస చట్టన్ని ఉపయోగించుకోవచ్చు. ఇద్దరికీ పెళ్లయి వారి భాగస్వాములతో దూరంగా ఉన్నప్పుడు, మరొకరితో కలిసుంటే అది సహజీవనం కింద రాదనే విషయం చాలా మందికి తెలియదు. వారి అసలు భాగస్వాములు చట్టప్రకారం కేసు వేసే అవకాశం ఉంది. ఈ సహజీవనం లో ఎటుతిరిగినా అన్యాయమైపోయేది మళ్లా మహిళనే. చాలా కేసుల్లో సహజీవనంలో ఎటువంటి ఆధారాలుండవు. ఆధార్‌కార్డులాంటివి ఉండవు. చాలా సిటీల్లో వీరికి ఇల్లు అద్దెకు కూడా దొరకదు. కొంతకాలం తర్వాత విడిపోవాలనుకున్నప్పుడు సంతోషంగా విడిపోవాలి. సహజీవనంలో డైవర్స్ లేవు.

మల్లీశ్వరి వారణాసి

అవగాహన లేకపోవడంతోనే సమస్యంతా...



సహజీవనం అనేది పాశ్చాత్య సంస్కృతే. కానీ ఈ మధ్య జరుగుతున్న హత్యలు, ఆత్మహత్యలకు లివింగ్ లిలేషన్‌షిప్‌కి సంబంధం లేదు. పాశ్చాత్య సంస్కృతిలోని సహజీవనం వేరు. అక్కడ ఇద్దరూ కల్సి ఉంటారు. పిల్లలు కూడా పుడతారు. ఎవరికి ఇష్టం లేకపోయినా క్విట్ అంటారు. అంటే నీమటుకు నువ్వుండు. నా మటుకు నేనుంటా ..అది లివింగ్ లిలేషన్‌షిప్ అండ్ క్విట్స్. పిల్లల్ని ఎవరికి కావల్సివస్తే వారు తీసుకువెళ్లి పెంచుకుంటారు. ఈ సహజీవనం అనేది హైదరాబాద్‌లోని గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో ఉన్న మల్టీనేషనల్ కంపెనీల్లో పనిచేసేవారు సహజీవనం కల్చర్‌ను ఎక్కువ పాటిస్తారు. వెస్టర్న్ కల్చర్ నుంచి లివింగ్ రిలేషన్‌షిప్‌ను మాత్రమే తీసుకున్నారు. కానీ క్విట్‌ను మాత్రం తీసుకోవట్లేదు. అతను వదిలి వెళ్లిపోతే అప్పుడు మా దగ్గరకు వస్తున్నారు. నేను అతని కోసం అనేక పూజలు చేశాను. కర్వాచౌత్ చేశాను. కానీ నన్ను వదిలేసాడు అంటూ ఫిర్యాదులు ఇవ్వడం మొదలెట్టారు. అవగాహన లేకుండా ఎలా పాటిస్తున్నారో పరాయి సంస్కృతిని నాకైతే అర్థం కాదు. ఊర్లలో వారికి సహజీవనం అంటేనే తెలీదు. కానీ మీడియా వాళ్లు దానికి లివింగ్ రిలేషన్‌షిప్ అని వాడుతున్నారంతే.

డా|| త్రిపురాన వెంకటరత్నం
తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ఇద్దరికీ మెచ్యూరిటీ ఉండాలి..



సహజీవనం చేసే ఇద్దరిలో మెచ్యూరిటీ ఉండాలి. వాళ్లకేం కావాలో తెలిసుండాలి. సమాజం నుంచి వచ్చే సమస్యల్ని, వారిద్దరి మధ్య వచ్చే సమస్యల్ని ఎదుర్కొనే ధైర్యం ఉండాలి. అవగాహన ఉండాలి. బంధం బలహీనమైతే కామ్‌గా బయటకు రాగలగాలి. అంతేగానీ నన్ను మోసం చేశారంటూ ఒకర్నొకరు బజారుకీడ్చుకోవడం తప్పు. ప్రతి దానికీ ఇద్దరూ బాధ్యులే. ఒకరిని ఒకరు వదిలేస్తే తిరిగి బతికేలా ఉండగలగాలి. మళ్లీ పెళ్లిలో ఉన్నట్లే అన్నీ కావాలనుకోవడం ఎందుకో అర్థం కాదు.

బి. పద్మజ, ఫ్యాషన్ డిజైనర్, అమీర్‌పేట్

రాద్ధాంతాలు అనవసరం..



సమాజానికి వ్యతిరేకంగా చేసే కొన్ని పనులకు క్లాసిక్‌గా సహజీవనం అనే పేరు పెట్టుకుంటున్నారు కొందరు. సహజీవనంలో ఉండే పాజిటివ్‌లు, నెగిటివ్‌లు తెల్సుకొని చేస్తే మంచిది. ఏ రిలేషన్ అయినా సరే సర్దుకుపోవడం అనేది అవసరం. సహజీవనం అంటే ఏంటి..ఇష్టం ఉంటే ఉండటం లేకుంటే విడిపోవడం కదా. దీనికి మళ్లీ రాద్ధాంతాలు ఎందుకు చేసుకుంటున్నారో తెలియడం లేదు. సహజీవనం చేయాలనే ఆలోచన వచ్చినప్పుడు ఒకరి మీద ఒకరికి నమ్మకం ఉండాలి.

షేక్ నసీమాబేగం, హైదరాబాద్ స్పెషల్ స్కూల్ , స్పెషల్ ఎడ్యుకేటర్

క్రీడా రాణులు



చదువులకే పరిమితం కాకుండా క్రీడలపై కూడా కొద్దిగా సమయం గడపాలి. ఎటువంటి క్రీడాలైనా సరే మీరు దేనిలో విజయం పొందగలరో వాటిపై ఎక్కువ శాతం వాటికి టైమ్ ఇవ్వాలి. 14 ఏళ్ళకే జాతీయ స్థాయిలో అండర్16 విభాగంలో నంబర్‌వన్ ర్యాంకు సొంతం చేసుకున్న శివాని గురించి మీరు ఖచ్చితంగా తెలుసుకోవాలి. కునాల్ గిర్ ప్రత్యేక ఫిట్‌నెస్ శిక్షణలో రాటు దేలుతున్న 15 ఏళ్ళ శివాని.. జూనియర్ స్థాయిలో దేశంలోనే అగ్రశ్రేణి క్రీడాకారిణి. పుణె, చండీగఢ్, హైదరాబాద్‌లో జరిగిన ఆసియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నీల్లో రన్నరప్ ట్రోఫీలు గెల్చుకుంది. ఆసియా జూనియర్స్‌లో రెండు సార్లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన శివాని.. ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లోనూ బరిలో దిగింది. యూరోపియన్ సర్క్యూట్‌లో ఫ్రాన్స్, నెదర్లాండ్స్, జర్మనీ, బెల్జియం, చెక్ రిపబ్లిక్‌లలో భారత్ తరఫున ఆడింది. హైదరాబాద్, చెన్నై, మలేసియాలలో జరిగిన ఐటీఎఫ్ గ్రేడ్4 టెన్నిస్ టోర్నీల్లో శివాని రన్నరప్ ట్రోఫీలు గెల్చుకుంది. జాతీయ స్థాయి ర్యాంకింగ్ టోర్నీల్లో శివాని సాధించిన టైటిళ్ళకు లెక్కేలేదు. 2016, 2017లలో నంబర్‌వన్‌గా కొనసాగింది.



ఆడపిల్లలకు నచ్చిన విద్యా, క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు ఇప్పటి తల్లిదండ్రులు. అలా వారి ప్రోత్సాహంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వారిలో నిత్య ఒకరు. జూనియర్ విభాగంలో జాతీయ స్థాయిలో దేశంలో వేగవంతమైన అథ్లెట్ తెలంగాణకి చెందిన నిత్య. మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో ఉంటున్న నిత్య గంధె జాతీయ అండర్20 విభాగంలో అథ్లెట్‌గా మంచి గుర్తింపును తన ఖాతాలో వేసుకుంది. ఈ సంవత్సరం ఫెడరేషన్ కప్ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్‌లో 100 మీ పరుగులో స్వర్ణం గెలుపొందింది. ఇటీవల గుంటూరులో జరిగిన అఖిల భారత అంతర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్‌లో 100 మీ పరుగులో రజతం నెగ్గింది. జాతీయ జూనియర్ అథ్లెటిక్స్‌లో 100 మీ పరుగులో రజతం సాధించింది. సెమీస్‌లో 11.92 సెకన్లతో కెరీర్‌లోనే అత్యుత్తమ టైమింగ్ నమోదు చేసింది. ఈ పోటీల్లో స్వర్ణం గెలిచిన అమ్మాయిది 12.08 సెకన్ల టైమింగ్. ఫైనల్లో నిత్య స్థాయికి తగ్గట్లు పరుగెత్తకపోవడంతో రెండో స్థానంలో నిలిచింది. 2020 ఒలింపిక్స్ లక్ష్యంగా సాధన చేస్తున్న నిత్య.. అర్హత టైమింగ్ (11.2 సె)కు 0.9 సెకన్ల దూరంలో ఉంది.

చేతులు బలంగా!

చేతులు అందంగా ఉండాలంటే, కొన్ని వ్యాయామాలు చేయక తప్పదు. మరీ ముఖ్యంగా నడుము పై భాగం, చేతులు, మోచేతి పైన ఉండే మూడు కండరాల సముదాయం 'ట్రైసెప్స్' చక్కని ఆకృతి సంతరించుకోవాలంటే 'ఛెయిర్ డిప్స్' వ్యాయామం చేయాలి. ఇందుకోసం...

బలంగా ఉండే కుర్చీని ఎంచుకోవాలి.

కుర్చీని ఆనుకుని నేల మీద కూర్చుని కాళ్ళను పొడుగ్గా చాపి, రెండు చేతులను కుర్చీ మీద ఉంచి, చేతుల సహాయంతో శరీరాన్ని పైకి లేపాలి.

పైకి లేచి, కిందకి కుంగేటప్పుడు కాళ్లు రెండూ మోకాళ్ల దగ్గర వంచాలి.

ఇలా చేస్తున్నప్పుడు పూర్తి శరీర బరువు చేతుల మీద పడుతుంది.

ఇలా 20 సార్లు, వరుసగా 3 సెట్లు చేయాలి.



ఈ వ్యాయామం వల్ల భుజాలు, వెన్ను, చేతుల్లోని కండరాలు బలపడతాయి.ఇలా వారానికి మూడు సార్లు చేస్తుంటే చేతుల కండరాలు బలాన్ని సంతరించుకుంటాయి.

నగలతో నయా లుక్



ట్రెండ్ కు తగ్గట్లు రెడీ కావడం అమ్మాయిలకు ఒక్కరికే సాధ్యం. తమ అందాన్ని మరింత రెట్టింపు చేసుకునేందుకు ఎప్పటికప్పుడు వాళ్లు ట్రెండ్ ఫాలో అవుతూ ఉంటారు. అయితే మార్కెట్లో రెండు రోజులకోసారి మారే ట్రెండ్ వల్ల కొందరు అప్పడప్పుడు ఇబ్బందులు పడుతుంటారు. కొన్ని విషయాల్లో ఎప్పుడు ఒకే ట్రెండ్ నడుస్తూ ఉంటుంది. అలాంటి వాటిని ఒక్కసారి కొనుగోలు చేస్తే ఎప్పుడైనా ధరించవచ్చు. ఆభరణాల విషయాని కొస్తే వరుసలుగా కూర్చిన పేటల హారాలు, జంతువులు, పక్షుల డిజైన్లతో రూపొందించిన హారాలు అన్నింటికంటే సూపర్బ్ గా ఉంటాయి. ఇక పోల్కీ కుందన్స్ సెట్ తో ట్రెడిషన్ లుక్ తో పాటు వెస్టర్న్ లుక్ కూడా తీసుకురావొచ్చు. అలాగే మామిడి పిందెల హారాలు ఎన్ని కాలాలు మారినా మారకుండా ఉండే డిజైన్. పెద్ద పెద్ద చెవి బుట్టాలు ఏ వేడుకనైనా ధరించవచ్చు. ఇంకా ఎన్ని కాలాలున్న ఈ డిజైన్ ప్రత్యేకత మాత్రం మారదు. ఇక పెద్ద పెద్ద పోల్కీచోకర్ సెట్స్ కూడా ఎప్పటికీ ఒక గ్రాండ్ ఆభరణమే. ముత్యాల ఆభరణాలు కొత్త అందాన్ని తీసుకొస్తాయి కాబట్టి వీటిని ప్రతి వేడుకకు వీటిని ధరించవచ్చు. ఇక డైమండ్ ఆభరణాలు ఎలా ఉన్నా కాస్త రిచ్ లుక్ తీసుకొస్తాయి. అందువల్ల ఒక్క వజ్రాభరణం ఉన్నా దాన్నే ప్రతి వేడుకకు కంటిన్యూ చేయొచ్చు.

సిఎం చొరవతో అవి ధనిక శాఖలయ్యాయి : మంత్రి తలసాని



మన తెలంగాణ/హైదరాబాద్ : పేదరికంలో ఉన్న పశుసంవర్ధక, మత్స్యశాఖలు సిఎం కె. చంద్రశేఖర్‌రావు చొరవతో ధనిక శాఖలుగా మారాయని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సచివాలయంలో బుధవారం ఆయన జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గొర్రెల సంఖ్యకు అనుగుణంగా రానున్న వేసవి కాలంలో గ్రాసం కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 87 లక్షల మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరం కాగా, 82.51 టన్నుల గ్రాసం రాష్ట్రంలో అందుబాటులో ఉందని వివరించారు. గొర్రెల పెంపకందారులు తమ సొంత భూములలో కూడా గడ్డి పెంపకాన్ని చేపట్టే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు 10,141 గొర్రెలకు బీమా పరిహారం అందించన్నారు. గొర్రెల షెడ్‌ల నిర్మాణానికి 90 శాతం సబ్సిడీపై రూ. ఒక లక్ష వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. గొర్రెల పెంపకందారులు, మత్స్యకార సొసైటీలకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ఏడా 8 కోట్ల చేపపిల్లల ఉత్పత్తి ఉండగా, ఈ సంవత్సరం 18 కోట్లకు పెరిగిందని మంత్రి చెప్పారు.

ఉపాధితో పాటు ఉపయోగాలు

• ఒకే చోట అన్ని పనులు • త్వరలో అందుబాటులోకి మరిన్ని సేవలు



మన తెలంగాణ/హైదరాబాద్ : గ్రామాల్లో వివిధ రకాల పనుల కోసం పంచాయతీరాజ్ శాఖ ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన 'వన్ స్టాప్ షాప్' (ఓఎస్ఎస్) ఆశించిన ఫలితాలను ఇవ్వడంతో త్వరలో దీని పరిధిని మరింత విస్తరింపజేయాలని అధికారులు భావిస్తున్నారు. ఓఎస్ఎస్‌ల వల్ల స్వయం సహాయక సంఘాల గ్రూపులోనివారికి అదే గ్రామంలో ఉపాధి లభిస్తుండగా గ్రామీణులకు అక్కడే అన్ని రకాల సేవలు లభిస్తున్నాయి. పట్టణాల్లో ఏర్పాటు చేసిన మీ–సేవా కేంద్రాలు సత్ఫలితాలు ఇవ్వడంతో ఇదే తరహాలో గ్రామాల్లో సైతం ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా వన్ స్టాప్ షాప్(ఒకే చోట అన్ని సేవలు) కేంద్రాల ఏర్పాటుకు మొగ్గుచూపింది. మహాత్మాగాంధీ జయంతి రోజున (2016లో) రాష్ట్రంలోని 314 మండలాల్లో 1134 గ్రామ పంచాయతీల్లో ఈ సౌకర్యం ప్రారంభమైంది. ఇంటి పన్ను చెల్లింపులు, జనన, మరణ ధృవీకరణ పత్రాల మంజూరు, బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయి. రెండు వేల రూపాయల వరకు బ్యాంకు ఖాతాల నుంచి నగదు ఉపసంహరణ సౌకర్యం కూడా ఈ కేంద్రాలలో లభిస్తోంది. ఈ కేంద్రంలో ఒక ల్యాప్‌టాప్, బయోమెట్రిక్ యంత్రం, ప్రింటర్, డాటా కార్డ్ వంటివి ఉంటాయి. వీటికోసం శ్రీనిధి సొసైటీ రుణం రూపంలో అందిస్తోంది. గ్రామపంచాయతికి చెందిన స్వయం సహాయక గ్రూప్‌లోని చదువుకున్న (పదో తరగతి ఆపైన) మహిళా సభ్యులలో ఎంపిక చేసిన ఒకరికి ఈ కేంద్రాన్ని కేటాయింపు ఉంటుంది. డిఆర్‌డిఎ ప్రతినిధి, శ్రీనిధి ప్రతినిధి, మండల ఎపిఎం, గ్రామసంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఉన్న బృందం పై లావాదేవీలు జరపగలిగే విద్యార్హత, పరిజ్ఞానం ఉన్నవారిని ఎంపిక చేస్తారు. ఒకే రోజు 25 బ్యాంకింగ్ లావాదేవీలు జరిపితే మొదటి ఆరు నెలలు ఆ కేంద్ర నిర్వాహకురాలికి రెండు వేల రూపాయలు ప్రోత్సాహకాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ప్రకటించింది. ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో పది, జగిత్యాల 52, జనగాం 23, జయశంకర్ భూపాల్‌పల్లి 22, జోగులాంబ గద్వాల్ 8, కామారెడ్డి 61, కరీంనగర్ 30, ఖమ్మం 63, కొమురంభీం 11, కొత్తగూడెం 31, మహబూబాబాద్ 41, మహబూబ్‌నగర్ 78, మల్కాజిగిరి 27, మంచిర్యాల 22, మెదక్ 25, నాగర్‌కర్నూల్ జిల్లాలో 18, నల్గొండ జిల్లాలో 59, నిర్మల్ 27, నిజామాబాద్ 72, పెద్దపల్లి 58, రాజన్నసిరిసిల్ల 22, రంగారెడ్డి 60, సంగారెడ్డి 20, సిద్ధిపేట 41, సూర్యాపేట 60, వికారాబాద్ 70, వనపర్తి 43, వరంగల్ రూరల్ 32, వరంగల్ అర్బన్ 15, యాదాద్రి జిల్లాలో 33 కేంద్రాల చొప్పున ఏర్పాటయ్యాయి. మొత్తం 1134 కేంద్రాలలో 745 కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నాయని పంచాయతీరాజ్ అధికారి ఒకరు తెలిపారు. వీటిలో పది నుంచి 12 కేంద్రాలు నెలకు దాదాపు 50 వేల రూపాయల ఆదాయాన్ని (ప్రతి లావాదేవీకి నిర్దిష్ట కమిషన్ చొప్పున) పొందుతున్నాయని, మరో 60 కేంద్రాలు పదివేల రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయన్నారు. త్వరలో వీటితో మరిన్ని సేవలు అందించేలా ప్రభుత్వం చేసిందన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన అన్ని రకాల సామాజిక సేవా ఫించన్లు (వృద్ధాప్య, వితంతు, వికలాంగ, బీడి కార్మికుల తదితర ఫించన్లు) ఇచ్చే ఏర్పాటును చేయనున్నట్లు ఆయన తెలిపారు.

జాతీయ పండుగగా మేడారం జాతర

ప్రధానికి సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ లేఖ



మన తెలంగాణ / హైదరాబాద్ : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం ''సమ్మక్క – సారలమ్మ జాతర''ను జాతీయ పండుగగా గుర్తించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రధాని స్వయంగా జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి రెండేళ్లకు ఒక సారి జాతరకు వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రధాని నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. లేఖ ప్రతిని సిఎం కెసిఆర్‌కు కూడా పంపారు. గిరిజనుల ఆత్మ గౌరవం, స్వయం పాలన కోసం జరిగిన పోరాటాల ప్రతీకగా శతాబ్దాల నుంచి మేడారం జాతర జరుగుతున్నదని, కుంభమేళా, శబరిమల, మక్కా తరువాత అత్యంత ఎక్కువ మంది మేడారం జాతరకు హాజరవుతున్నారని ఆయన లేఖలో వివరించారు. తాత్కాలిక నిర్మాణాల ఖర్చును తగ్గించేందుకు యాదాద్రి, తిరుపతి మాదిరిగా మేడారంలో రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన వసతి, మరుగుదొడ్లు, ఆరోగ్య కేంద్రాలు, తాగునీటి సదుపాయం తదితర నిర్మాణాలను చేపట్టాలని ఆయన కోరారు. జాతర సందర్భంగా భక్తులు ఇచ్చే తలనీలాలను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయంలో 30 శాతాన్ని నాయీ బ్రాహ్మణులకు ఇవ్వాలని పేర్కొన్నారు.

సకాలంలో పెన్షన్లు అందించాలి

సిఎం కెసిఆర్‌కు జూలకంటి లేఖ

మన తెలంగాణ / హైదరాబాద్ : వృద్ధాప్య, వికలాంగులు, వితంతు, ఇతర పెన్షన్‌దారులకు ప్రతి నెలా సకాలంలో పెన్షన్లు అందించాలని, పెన్షన్ పంపిణీ సెంటర్లను పెంచి కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ(ఎం) మాజీ ఎంఎల్‌ఎ జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతి నెలా పెన్షన్లు సకాలంలో అందకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ మేరకు ఆయన సిఎం కెసిఆర్‌కు బుధవారం ఒక లేఖ రాశారు. పెన్షన్ సెంటర్ల వద్ద కనీసం మంచినీరు తదితర సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల వృద్ధులు కళ్ళు తిరిగి పడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని ఆయన వివరించారు. మిర్యాలగూడ పట్టణంలో 36 వార్డులకు గాను రెండు పోస్టాఫీస్ కేంద్రాల్లో మాత్రమే పెన్షన్ సెంటర్లు పెట్టారని ఆయన ఉదహరించారు.

ఓటర్ల సవరణ పొడిగింపునకు వినతి



మన తెలంగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో 83 గ్రామీణ నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని మరో నెల రోజులు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి అనూప్‌సింగ్‌కు కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టిపిసిసి ఎన్నికల కమిషన్ సమన్వయ కమిటీ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి, సభ్యులు జి.నిరంజన్, ప్రమలత అగర్వాల్, టి.నరేందర్, అడ్వొకేట్ జంధ్యాల రవి ప్రకాశ్‌లు బుధవారం ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. జాబితా సవరణ బుధవారంతో ముగిసిందని, చాలా చోట్ల దీనిపై సమాచారం, అవగాహన లేదని పేర్కొన్నారు. గడువు పెంపునకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషన్‌తో సంప్రదిస్తానని అనూప్‌సింగ్ హామీ ఇచ్చినట్లు ప్రతినిధి బృందం తెలిపింది.

మార్చి 19 నుంచి డిగ్రీ పరీక్షలు

మనతెలంగాణ/హైదరాబాద్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు మార్చి 19 నుంచి 25 వరకు మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్నట్లు వర్సిటీ వర్గాలు తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 20లోగా www.braouonline.in పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని పరీక్ష ఫీజు చెల్లించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.200 అపరాధ రుసుంతో మార్చి 5 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.సైన్స్ గ్రూప్‌లకు చెందిన అభ్యర్థులకు థీయరీ పరీక్ష ఫీజుతోపాటే ప్రాక్టికల్ పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

రామ్‌రాజ్ రథయాత్రపై సిపిఎం ఆందోళన

న్యూఢిల్లీ: అయోధ్య నుంచి విహెచ్‌పి రామ్‌రాజ్ రథయాత్రను ప్రారంభించడంపై సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ప్రజల్లో మతపరమైన విభజనకు కారణమవుతుందని పేర్కొంది. వివాదాస్పద స్థలంలోనే రామాలయం నిర్మించి రామ రాజ్యాన్ని పునఃస్థాపిస్తామని ఫైజాబాద్ ఎంపి, అయోధ్యమేయర్, బిజెపి నేతలు ప్రకటించారని సిపిఎం పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో తెలిపింది. మత ఉద్రిక్తలు, అల్ల కల్లోలం సృష్టించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్ఎస్ఎస్, బిజెపిలు హిందూ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని పేర్కొంది. రథయాత్ర బిజెపి పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో 15 రోజుల పాటు కొనసాగి, కేరళ మీదుగా తమిళనాడులోని రామేశ్వరం చేరుతుందని తెలిపింది. శాంతి భద్రతల పటిష్టం చేయడంతో పాటు వ్యక్తి హక్కులు, స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని సిపిఎం డిమాండ్ చేసింది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల దుష్ట పన్నాగాలను బహిర్గతం చేయాలని లౌకిక , శాంతి కోరే శక్తులకు సిపిఎం పిలుపునిచ్చింది.

బహుదూరపు బాటసారులు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామాలలోని చెట్లపై గూళ్లను ఏర్పర్చుకుంటాయి. ప్రకృతి వైపరిత్యాలకు సైతం ఈ గూళ్లు చెక్కు చెదరకుండా వుండే విధంగా నిర్మాణం చేసుకోవడం ఈ పక్షుల ప్రత్యేకత. గుడ్లు పెట్టి పొదిగి ఇక్కడే పిల్లలు కంటాయి. వర్షాలు ప్రారంభమయ్యే జూన్ నెలలో పిల్లలతో సహా తిరిగి వెళ్లిపోవడం ఆనవాయితీగా వస్తోంది.

ఈ ఏడాదిలో చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా కేసులు పేరుకుపోతున్నాయని పేర్కొంటూ పాలమూరు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి.వెంకటకృష్ణయ్య రాసిన లేఖను హైకోర్టు ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించి విచారణ చేపట్టింది. బుధవారం మరోసారి పిల్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి కె.విజయలక్ష్మిలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించి తెలంగాణ సర్కార్ చెల్లించాల్సిన భూపరిహారంపై కీలక ఉత్తర్వులిచ్చింది. గత ఆదేశాల మేరకు తెలంగాణ సర్కార్ తాము రూ.458 కోట్లు చెల్లించాలని తెలిపింది. ఏపీ సర్కార్ రూ.62 కోట్లు మాత్రమే రైతులకు బకాయిలున్నామని చెప్పింది. ఏపీ తెలిపిన సమాచారంపై హైకోర్టు అనుమానాన్ని వెలిబుచ్చింది. పలు ప్రాజెక్టుల పేరుతో భారీగా భూసేకరణ జరుగుతుంటే ఈపీలు, రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఇంత తక్కువగా ఉన్నాయా అనే అనుమానాన్ని బెంచ్ వ్యక్తం చేసింది. దాంతో, తెలుగు రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న ఈపీల వివరాలు, రైతులకు ఏమేరకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించాలో పూర్తి వివరాల్ని వచ్చే మార్చికి తమకు నివేదించాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. తెలంగాణలోని 31 జిల్లాల్లో 1669 ఈపీలు పెండింగ్‌లో ఉన్నవాటికి రూ.457.78 కోట్లు బకాయిలు చెల్లించాల్సివుందని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైకోర్టుకు నివేదించారు. ఇరిగేషన్, హౌసింగ్, ఆర్అండ్‌బీ శాఖలవే ఎక్కువగా ఉన్నాయని, వచ్చే బడ్జెట్‌లో బకాయిల చెల్లింపులకు నిధుల కేటాయింపులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో గత నెల నాటికి 918 ఈపీలు మాత్రమే పెండింగ్‌లో ఉంటే వాటికి రూ.62.88 కోట్లు బకాయిలు చెల్లించాల్సివుందని ఆ రాష్ట్ర రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దీనిపై బెంచ్ సందేహాన్ని వ్యక్తం చేయడంతో ప్రభుత్వ ప్రత్యేక లాయర్ కల్పించుకుని భూసేకరణ బాగా ఉన్నప్పటికీ అవి ఈపీల దశకు చేరలేదన్నారు. విచారణ ఏప్రిల్‌కు వాయిదా పడింది.

నాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం

సిసిఎస్ పోలీసులకు కాంగ్రెస్ నేత శ్రావణ్ ఫిర్యాదు



మన తెలంగాణ/హైదరాబాద్: తనపై కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ శ్రావణ్ బుధవారం హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన సిసిఎస్‌లో డిసిపి అవినాశ్ మొహంతికి ఫిర్యాదును అందజేశారు. ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసి 'కాంగ్రెస్‌లో బిసిలకు అన్యాయం జరుగుతోందని, అందుకే తాను కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలుగుతున్నానని'' ట్వీట్ చేశారని పేర్కొన్నారు. దీంతో ఈ అంశంపై సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేగుతోందన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే సత్తాలేని వారు కుట్రకు పాల్పడి తాను పోస్టు చేసినట్లు తప్పుడు స్టేట్‌మెంట్లు పెడుతున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.తన అకౌంట్‌ను హ్యాక్ చేసిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రవణ్ కాంగ్రెస్‌లో రాణిస్తున్నందునే బద్నాం చేస్తున్నారని అన్నారు. అందుకే సోషల్‌మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

నీటివాటాపై నిలదీద్దాం

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే సాగునీరు అందుతోందని, 45 టిఎంసిల నీటిని రాష్ట్రానికి కేటాయిస్తే, నీరందని ప్రాంతాల్లో సాగుకు వాడుకోవచ్చని వివరించారు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పులోని 811 టిఎంసిల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 575 టిఎంసిలు కేటాయించాలన్నదే తెలంగాణ వైఖరి అని, ఇదే విషయాన్ని గురువారం నాడు ఢిల్లీలో జరిగే సమావేశంలో చెప్పాలని సూచించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీం కింద రాష్ట్రానికి 15.9 టిఎంసిల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ వాస్తవంగా సగటున 4.56 టిఎంసిలకు మించి రావడం లేదని హరీశ్‌రావు తెలిపారు. ఆర్డీఎస్ కాలువల ఆధునీకరణ చేపట్టాలని 2004లోనే నిపుణుల కమిటీ సిఫార్సు చేసినా, ఇప్పటికీ పనులు ముందుకు సాగడం లేదని, ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకునేలా సమావేశంలో ప్రతిపాదించాలని సూచించారు. ఇక శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల కింద నీటి వాడకాన్ని లెక్కకట్టేందుకు టెలీమెట్రీ స్టేషన్లు ఏర్పాటు చేయాలని 2016 జూన్‌లోనే నిర్ణయించినా, ఇప్పటికీ అమలు కావట్లేదని మంత్రి అన్నారు. తొలి విడతలో 19 టెలీమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు 2017 ఫిబ్రవరిలో కెఆర్ఎంబి ప్రతిపాదించినా, ఆ స్టేషన్లు పనిచేయడం లేదని, రెండో విడత టెలీమెట్రీ స్టేషన్ల జాబితాను ఇంత వరకు రూపొందించనేలేదని ప్రస్తావించారు. టెలీమెట్రీల జాప్యంతో పోతిరెడ్డిపాడు నుంచి అధిక నీరు కృష్ణా బేసిన్ నుంచి అక్రమంగా తరలిపోతోందని వ్యాఖ్యానించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, ఇఎన్‌సిలు మురళీధర్‌రావు, నాగేందర్‌రావు, సిఇలు సునీల్, ఖగేందర్‌రావు, లింగరాజు, హరిరాం, బంగారయ్య, శంకర్, భగవంతరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఉపాధికి ప్రత్యేక కోర్సు

మన తెలంగాణ/హైదరాబాద్ : స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని భావించే మహిళల కోసం ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఒక ప్రత్యేక కోర్సును ప్రారంభిచనుంది. మహిళల కోసం ప్రత్యేకంగా స్వీట్స్, చైనీస్, బ్రేక్ ఫాస్ట్, రెస్టారెంట్, బేకరీ ఐటమ్స్ తయారు చేయడంతో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్‌టిఆర్ ట్రస్ట్ సిఇఒ టి. విష్ణువర్ధన్ తెలిపారు. కోర్సు ఫీజు భరించలేని మహిళల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు బంజారాహిల్స్‌లోని ఎన్‌టిఆర్ ట్రస్టును సంప్రదించాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఇరాన్ అధ్యక్షుడు రాక

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రణ, ప్రోటోకాల్, స్వాగతించడానికి విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని ఎస్.కె.జోషి అధికారులను ఆదేశించారు. బేగంపేట విమానాశ్రయంలో కస్టమ్స్ మరియు ఇమ్మిగ్రేషన్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. హసన్ రోహనీని స్వాగతించడానికి గాను కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్.పి.సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించిందని తెలిపారు. శుక్రవారం ఆయన సాలర్ జంగ్ మ్యూజియం, మక్కా మజీద్‌లను సదర్శిస్తారని తెలిపారు. ఇరాన్‌కు హైదరాబాద్‌కు సత్సంబంధాలు ఉన్నాయని, ఇస్లామిక్ రిపబ్లిక్ ఇరాన్ అధ్యక్షులు డాక్టర్ హసన్ రౌహానీ హైదరాబాద్ పర్యటించడం విశేషం అని, వారికి ఆహ్వానం పలకడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప అవకాశమన్నారు. హైదరాబాద్ నగరంలోని ఇనాన్ కాన్సులేట్ జనరల్ మహమ్మద్ హఫ్‌బిన్ ఘోమీ మాట్లాడుతూ తమ దేశాధ్యక్షుని పర్యటనకు తెలంగాణ ప్రభుత్వం అతి తక్కువ సమయంలో ఏర్పాట్లు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షుని పర్యటనలో 21 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఇరానియన్లతో కూడా ఆయన సమావేశమౌతారని తెలిపారు. ఈ సమావేశంలో జిఎడి ముఖ్య కార్యదర్శి అధర్‌సిన్హా, నగర పోలీసు కమిషనర్ వివి శ్రీనివాస్‌రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి దాన కిషోర్, కలెక్టర్ యోతారాణా, ఇంటలిజెన్స్ ఐజి నవీన్‌చంద్, అదనపు డిజి అంజనీకుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

బయ్యారం ఉక్కు మా హక్కు

(మొదటిపేజీ తరువాయి)



మైనింగ్ టుడే2018 అంతర్జాతీయ సదస్సు, ఎగ్జిబిషన్‌ను బుధవారం మాదాపూర్ హైటెక్స్‌లో కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్, మంత్రి కెటిఆర్‌లు ప్రారంభించారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ ఛైర్మన్ శేరి సుభాష్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఎస్ ఐపాస్ ద్వారా మైనింగ్ రంగంలోనూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొన్నారు. 2016–17 ఆర్థిక సంవత్సరంలో మైనింగ్ రెవెన్యూ రూ. 3,170 కోట్లు వచ్చిందని, 2017–18 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయాన్ని రూ. 3,500 కోట్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి భారీగా ఆదాయాన్ని సమకూరుస్తున్న మైనింగ్ ఇండస్ట్రీకి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి కోసం ఆ రంగం నిపుణులు, వ్యాపారుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామని కెటిఆర్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మాట్లాడుతూ మైనింగ్ రంగం దేశంలో అత్యధిక మందికి ఉపాధిని కల్పిస్తోందన్నారు. దేశం మొత్తంమీద సుమారు 32 లక్షల చ.కి.మీ విస్తీర్ణంలో మైనింగ్ కార్యకలాపాలు సాగుతున్నాయని, దేశ జిడిపిలో మైనింగ్ రంగానిది అగ్రస్థానమని అన్నారు. భూగర్భంలో ఎక్కువ ఖనిజ నిక్షేపాలు ఉన్న చోటే పేదరికం కూడా ఎక్కువగా ఉంటోందని, ఈ అసమానతలను తొలగించాల్సిన అవసరం అటు కేంద్రం పైనా, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా కేంద్ర మైనింగ్ శాఖ నుండి రూ. 1300 కోట్లు ఇచ్చామని, ఈ నిధులను మైనింగ్ ప్రాంతాల్లోని కుటుంబాలకు వినియోగించుకోవాలని సూచించామన్నారు. ఎన్డీఏ అధికారంలోకి రాక ముందు మైనింగ్ రంగంలో అవకతవకలు యావత్తు దేశానికి తెలుసునని, ఎన్డీఏ ప్రభుత్వం ఆలాంటి వాటికి దూరంగా ఉందని గుర్తుచేశారు. కేంద్ర మైనింగ్ శాఖ అత్యంత పారదర్శకంగా పని చేస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాలు కూడా మైనింగ్ తవ్వకాల్లో ఇదే విధంగా పారదర్శక విధానాలను అవలంభిస్తే కేంద్రం వంద శాతం సహకరిస్తుందన్నారు. మైనింగ్ రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే రాష్ట్రాల సహకారం కూడా తప్పని సరి అని నరేంద్ర సింగ్ తోమర్ పేర్కొన్నారు.

కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి : గవర్నర్ నరసింహన్

గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ మైనింగ్ వల్ల వచ్చే ఆదాయంపైన మాత్రమే ప్రభుత్వాలు దృష్టి పెట్టకుండా పని ప్రదేశాల్లో గని కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంపై కూడా దృష్టి పెట్టాలని కోరారు. గనుల లోపల పని స్థలాల్లో కార్మికులు హెల్మెంట్ ధరించడం, సరైన విద్యుత్ వెలుగులు ఉండేలా చూడాలన్నారు. ఒక వేళ కార్మికులు చని పోతే వారి కుటుంబాలకు భారీ ఆర్థిక సాయం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. పరిహారం అందుకున్న కుటుంబాల వివరాలను కూడా ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించి తరుచూ ఆ కుటుంబాలను కలుస్తూ వారికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. చత్తీస్‌ఘడ్‌లో ఇలాంటి విధానాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తోందని, తెలంగాణ కూడా ఈ దిశగా ముందుకు వెళ్తుందన్న నమ్మకం తనకుందన్నారు. మైనింగ్ కోసం రైతుల దగ్గర నుండి భూములు తీసుకుంటే ఆ ప్రజలకు సరైన పరిహారం ఇవ్వడమే కాకుండా ఆ గ్రామాల్లో విద్య, వైద్యం, పారిశుధ్ధ్య తదితర మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఖనిజ తవ్వకాలు, ఇసుక విక్రయాలు, ఇంకా మైనింగ్ శాఖకు ఒనగూరే ఆదాయ వివరాలను ఎప్పటి కప్పుడు మైనింగ్ శాఖ వెబ్ పోర్టల్‌లో ఉంచి పారదర్శకతను పాటించాలన్నారు. మైనింగ్ రంగంలోనూ విప్లవాత్మక మార్పులకు మంత్రి కెటిఆర్ శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారని, తన మిత్రుడిగా కెటిఆర్‌ను ఈ సందర్భంగా అభినందిస్తున్నానని మంత్రిని గవర్నర్ పొగడ్తల్లో ముంచెత్తారు. దేశ, రాష్ట్రాల ఎకానమీ మైనింగ్ రంగం ద్వారానే ముందుకు వెళ్తున్నందున ఈ విషయంలో పరస్పరం కలిసి పని చేస్తే మరింత మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మైనింగ్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా సరైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఆకట్టుకుంటున్న మైనింగ్ స్టాళ్లు...

వివిధ రాష్ట్రాలకు చెందిన కంపెనీలు ఈ ఎగ్జిబిషన్‌లో తమ స్టాళ్లను ప్రదర్శించాయి. సింగరేణి కాలరీస్ సంస్థ, ఎన్ఎండిసితో పాటు సుమారు 50 సంస్థల స్టాళ్ళు ఈ ప్రదర్శనలో కొలువు దీరాయి. ఆయా కంపెనీలు తమ లక్ష్యాలను, ఉద్దేశాలను ఈ ప్రదర్శన ద్వారా సందర్శకులకు వివరిస్తున్నారు.

పిఎన్‌బిలో కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించలేదు. మోసపూరిత లావాదేవీల విషయంలో ఇప్పటికే పంజాబ్ నేషనల్ బ్యాంకుపై విచారణ జరుగుతోంది. పిఎన్‌బిలో 44మిలియన్ డాలర్ల మోసపూరిత లావాదేవీల విషయంలో గత వారం ప్రముఖ నగల డిజైనర్ నీరవ్ మోడీపై సిబిఐ విచారణ చేపడుతోంది. అయితే తాజాగా గుర్తించిన మోసపూరిత లావాదేవీలకు, గతంలోని వాటికి ఏమైనా సంబంధం ఉందా అనే విషయంపైనా స్పష్టత లేదు. తాజా వ్యవహారాన్ని పిఎన్‌బి ఫైలింగ్‌లో వెల్లడించింది కానీ బ్యాంకు ఎగ్జిక్యూటివ్స్ ఎవరూ దీనిపై స్పందించలేదు. ఈ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు చేస్తున్నట్లు బ్యాంకింగ్ సెక్రటరీ వెల్లడించారు. ఇప్పటి వరకు పది మంది పిఎన్‌బి ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. కాగా ఈ వార్తతో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రెండో అతి పెద్ద బ్యాంక్ అయిన పిఎన్‌బి షేర్లు స్టాక్‌మార్కెట్లలో భారీగా నష్టపోయాయి. రూ.160 విలువతో బిఎస్ఇలో ట్రేడింగ్ ప్రారంభించిన షేరు మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 8 శాతం పడిపోయింది. ఆఖరికి 10 శాతానికి పైగా షేరు విలువ పడిపోయింది.

52 రైలు వంతెనలు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి హరీష్‌రావు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుల వారీగా భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని మంత్రులు సంబంధిత జిల్లా కలెక్టర్లను కోరారు. మెదక్ – అక్కంపల్లి రైల్వే లైన్ నిర్మాణం ఈ ఏడాది చివరి నాటికి పూర్తి అవుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు.

యుజిసి నిబంధనల మేరకే పిహెచ్‌డి ప్రవేశాలు

మనతెలంగాణ/హైదరాబాద్ : యూనివర్సిటీలలో పిహెచ్‌డి ప్రవేశాలలో న్యాక్ ఎ, న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు ఉన్న వర్సిటీలలో ఒక విధానం, ఈ గుర్తింపులు లేని వర్సిటీల్లో మరో విధానం అమలు కానుంది. న్యాక్ ఎ, ఎ ప్లస్ గుర్తింపు వర్సిటీల్లో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యుజిసి) నిబంధనల మేరకు పిహెచ్‌డి ప్రవేశాలు చేపట్టేలా కమిటీ సిఫార్సు చేయనుంది. వర్సిటీలలో పిహెచ్‌డి ప్రవేశాల విధివిధానాల రూపకల్పనకు వివిధ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్లతో నియమించిన నిపుణుల కమిటీ మరోసారి సమావేశమై పిహెచ్‌డి ప్రవేశాల విధివిధినాలు ఖరారు చేయను న్నట్లు తెలిసింది. న్యాక్ ఎ, న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు ఉన్న వర్సిటీలు సొంతంగా పిహెచ్‌డిలో ప్రవేశాలు నిర్వహించనున్నాయి. న్యాక్ గుర్తింపు లేని వర్సిటీలలో పిహెచ్‌డి ప్రవేశాలకు ఎలాంటి విధివిధానాలు రూపొందించాలో కమిటీ కసరత్తు చేస్తోంది. పిహెచ్‌డి ప్రవేశాలకు కొత్తగా విధివిధానాలు రూపొందించడం కన్నా యుజిసి రూపొందించిన నిబంధనలు యథావిధిగా అమలు చేయడం మేలని భావిస్తున్నట్లు తెలిసింది. నెట్, సెట్, జెఆర్‌ఎఫ్ ఉన్న అభ్యర్థులను అర్హులుగా పరిగణించి ప్రవేశ పరీక్ష లేకుండా పిహెచ్‌డిలో ప్రవేశం కల్పించాలని అనుకుంటున్నట్లు సమాచారం.

న్యాక్ ఎ ప్లస్ వర్సిటీల్లో సొంతంగా ప్రవేశాలు: న్యాక్ ఎ, న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు కలిగిన యూనివర్సి టీలు కమిటీ సిఫార్సులతో సంబంధం లేకుండా సొంతంగా పిహెచ్‌డి ప్రవేశాలు చేపట్టనున్నాయి. ప్రవేశ పరీక్ష నిర్వహించాలా..? వద్దా..? అనేది ఆయా వర్సిటీలే నిర్ణయించుకోవచ్చు. అయితే న్యాక్ ఎ, ఎ ప్లస్ గుర్తింపు ఉన్న వర్సిటీలు ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ప్రవేశ పరీక్ష ఉంటే యుజిసి రూపొందించిన అర్హతలతోపాటు ఆయా వర్సిటీలు నిర్వహించే



ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే పిహెచ్‌డిలో ప్రవేశాలు కల్పిస్తారు. లేనిపక్షంలో నెట్, సెట్, జెఆర్‌ఎఫ్ వంటి ఎన్ని అర్హతలు ఉన్నా పిహెచ్‌డిలో ప్రవేశం ఇవ్వరు.

చింతమనేనికి జైలు..బెయిల్

భీమడోలు : మాజీమంత్రి వట్టి వసంత్‌కుమార్‌పై దాడి కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడిన రాష్ట్ర ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు బెయిల్ మంజూరైంది. వట్టిపై దాడి కేసును విచారించిన న్యాయస్థానం రూ.2500 జరిమానా విధించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారించిన భీమడోలు న్యాయస్థానం వెంటనే బెయిల్ మంజూరు చేసింది. 2011లో దెందులూరులో రచ్చ బండ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యేగా ఉన్న చింతమనేని ప్రభాకర్ రాష్ట్ర మంత్రిగా ఉన్న వట్టి వసంతకుమార్ మధ్య వివాదం తలెత్తింది.

SURYAJYOTI SPINNING MILLS LIMITED CIN: L18100TG1983PLC003961

Regd. Office: Burgul Village, Farooqnagar Mandal, Mahabubnagar District 509 202, Telangana.
Corp. Office: Surya Towers, 7th Floor, 105, S.P. Road, Secunderabad 500 003, Telangana.

UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER, 2017 (Rs. in Lakhs)

Particulars	Quarter Ended 31.12.2017 Unaudited	Nine Months Ended 31.12.2017 Unaudited	Quarter Ended 31.12.2016 Unaudited
Total Income from operations (net)	1,469.71	7,026.72	1,787.56
Net Profit / (Loss) from ordinary activities after tax	(1,107.91)	(3,173.51)	(3,554.83)
Net Profit / (Loss) for the period after tax (after Extra- Ordinary Items)	(1,107.91)	(3,173.51)	(3,554.83)
Total comprehensive income for the period	(1,107.91)	(3,173.51)	(3,554.83)
Equity Share Capital	(1,107.91)	(3,173.51)	(3,554.83)
Reserve (excluding Revaluation Reserve as shown in balance sheet of previous year)	-	-	-
Earnings per share (before extra ordinary items) (of Rs. 10/- each) (not annualised)			
a. Basic	(5.64)	(16.15)	(18.09)
b. Diluted	(5.64)	(16.15)	(18.09)
Earnings per share (after extra ordinary items) (of Rs. 10/- each) (not annualised)			
a. Basic	(5.64)	(16.15)	(18.09)
b. Diluted	(5.64)	(16.15)	(18.09)

Note:
The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the stock exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the Stock exchange websites www.bseindia.com, www.nseindia.com and on the Company's website www.suryajyoti.com.

for SURYAJYOTI SPINNING MILLS LIMITED
sd/-
A.K.AGARWAL
EXECUTIVE DIRECTOR

Place : Secunderabad
Date : 14.02.2018

METKORE ALLOYS & INDUSTRIES LIMITED

CIN: L27101TZ2006PLC049591
Regd Off: Plot No.18, Sagar Society, Road No.2, Banjara Hills, Hyderabad – 500034
Tele: +91 40 23540052 website: www.metkore.com

Statement of Standalone Un-Audited Financial Results for the Quarter ended 31.12.2017

(Rs in lakhs)

PARTICULARS	QUARTER ENDED 31.12.2017 Un audited	30.09.2017 Un audited	31.12.2016 Un audited	Year to date figrures for current period ended 31.12.2017 Un audited	Year to date figrures for previous period ended 31.12.2016 Un audited	Year ended 31.03.2017 Audited
Total Income from Operatiions (Net)	38.72	185.72	374.97	873.99	604.33	1111.88
Net Profit/(Loss) for the Period after Tax	-606.12	-711.08	-349.11	-1779.10	-2005.59	-2188.57
Net Profit/(Loss) for the Period after tax (after Extraordinary items)	-606.12	-711.08	-349.11	-1779.10	-2005.59	-2172.31
Total comprehensive income for the Period (comprehensive profit /loss) for the period (afer tax) and other comprehensive income (after tax)	-606.12	-711.08	-349.11	-1779.10	-2005.59	-2172.31
Paid up Equity Share Capital (Ordinary shares of Rs. 2/- each)	1408.53	1408.53	1408.53	1408.53	1408.53	1408.53
Earnings per Share (of Rs. 2/- each) (not annualised)						
(a) Basic	-0.86	-1.01	-0.50	-2.53	-2.85	-3.11
(b) Diluted	-0.86	-1.01	-0.50	-2.53	-2.85	-3.11

NOTES :
1. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclousure Requirements) Regulations, 2015."The full format of the quarterly Financial Results are available on the BSE Limited (www.bseindia.com), the National Stock Exchange (www.nseindia.com) and on the Company's website (www. metkore.com)
2. The company has adopted the Indian Accounting Standards (Ind AS) from April 1, 2017 and these financial results have been prepared in accordance with the recognition and measurement principles laid down in the said standards.

By order of the Board
Sd/-
S Gajendran
Non Executive Independent Director

Place : Bangalore
Date : 14-02-2018

రైతన్న బలవన్మరణం



మనతెలంగాణ/దోమ (వికారా బాద్ జిల్లా) : అప్పుల భాధతో రైతు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన దోమ మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దోమ గ్రామానికి చెం దిన కొండని నర్సింహులు (57) రోజులాగే బుధవారం ఉదయం పొలానికి వెళ్ళిన నర్సింహులు భారంగా మారుతున్న ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి అక్కడే ఉన్న చెట్టుకు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుపేర్కొన్నారు. మృతి చెందిన రైతుకు ముగ్గురు కూమారులు ఉండగా ఇటీవల మూడు బోర్లు వేసి స్థానిక బ్యాంకులతో పాటుగా ఇతరాత్ర సూమారుగా 4లక్షల రూపాయలను అప్పుగా తెచ్చారు. ప్రస్తుతం వేసిన పంట మరియు చేసిన అప్పులు ఇబ్బందికరంగా మారడంతో ఏం చేయ్యాలో తెలియక, రోజు రోజుకు పెరుగుతున్న ఆర్థికభారాన్ని తట్టుకోలేక చేసిన అప్పులకు వడ్డీలు పెరగడంతో ఏం చేయ్యాలో తెలియక బుధవారం ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబీకులు ఆవేదనతో గ్రామస్తుల ముందు వాపోయారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

మన తెలంగాణ/కీసర (మేడ్చల్ జిల్లా) : కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినం మరుసటిరోజు బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలలో భాగంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి అన్నపూజ నిర్వహించారు. యాగశాలలో రుద్రస్వాహకార హోమాలు జరిగాయి. రాత్రి శ్రీరామలింగేశ్వర స్వామి వారి విమాన రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ కుంతియా, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, నగర మాజీ మేయర్ బండ కార్తీక స్వామి వారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ యంవి రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ADITYA ISPAT LIMITED Plot No: 20 Phse V, IDA, Jeedimetla, Hyderabad - 500055 Phone: +914023773675, Fax: +914023746169
www.adityaispat.com,email:info@adityaispat.com CIN:L27109TG1990PLC012099

త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు 31 డిసెంబర్, 2017 నాటి ఆడిట్ కాని స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల నమూనా

(రూ.లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసికపు ముగింపు 31.12.2017 ఆడిట్ కానిది	త్రైమాసికపు ముగింపు 30.9.2017 ఆడిట్ కానిది	త్రైమాసికపు ముగింపు 31.12.2016 ఆడిట్ కానిది	తొమ్మిదినెల ముగింపు 31.12.2017 ఆడిట్ కానిది	తొమ్మిదినెల ముగింపు 31.12.2016 ఆడిట్ కానిది	ఆర్థిక సం॥ ముగింపు 31.03.2017 ఆడిట్ అయినవి
1	ఆపరేషన్స్ ద్వారా మొత్తం ఆదాయం	525.05	440.99	819.15	1693.82	2313.76	3666.50
2	ప్రస్తుత కాలమునకు నికర లాభం/ నష్టం పన్నుకు పూర్వం (అసాధారణ లేదా అసాధారణ ఐటమ్స్‌కు పూర్వం)	5.58	3.54	8.30	15.22	19.76	61.27
3	ప్రస్తుత కాలమునకు నికర లాభం/ నష్టం పన్నుకు పూర్వం (అసాధారణ లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	5.58	3.54	8.30	15.22	19.76	61.27
4	ప్రస్తుత కాలమునకు నికరలాభము/ నష్టం ఆపరేషన్స్ కొనసాగుతూ పన్నుల తరువాత (అసాధారణ లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	4.04	2.26	5.95	10.52	13.83	41.98
5	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) (లాభము/నష్టం) కలిగియుండి మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	4.04	2.26	5.95	10.52	13.83	41.98
6	పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ప్రతిదాని ముఖ విలువ రూ. 10/-)	535	535	535	535	535	535
7	రిజర్వులు (రీవాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా	-	-	-	-	-	314.90
8	ప్రతి షేరుకు ఆదాయం (ఇపిఎస్) (ప్రతి ఎఫ్‌వి రూ. 10/- చొప్పున) వార్షిక సమయము ప్రకారం కాకుండా (ఆపరేషన్ కొనసాగుతూ మరియు కొనసాగకుండా)						
	* ప్రతి షేరుకు రూపాయలలో బేసిక్	0.08	0.04	0.11	0.20	0.26	0.78
	* ప్రతి షేరుకు రూపాయలలో డైల్యూటెడ్	0.08	0.04	0.11	0.20	0.26	0.78

గమనిక:
1) పైన తెలిపిన ఆడిట్ కాని ఫలితములను 13 ఫిబ్రవరి, 2018న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు ఆమోదించడమైనది.
2) పై తెలిపిన ఆర్థిక ఫలితాలపై చట్టబద్ద ఆడిటర్లచే పరిమిత సమీక్ష నిర్వహించబడినవి.
3) 1 జూలై, 2017 నుండి ప్రవేశ పెట్టిన వస్తు మరియు సేవలపన్నును కేంద్ర సుంకము, విలువ ఆధారిత పన్ను (VAT) స్థానములో GST ద్వారా ఏర్పాటు చేయడమైనది. సదరు GST ఆపరేషన్స్ నుండి వర్తించు కాలములో నికర ఆదాయమునకు కలుపలేదు. పరోక్ష పన్నుల స్థానములో ఏర్పరచిన దృష్ట్యా 31 డిసెంబర్, 2017 నాటి త్రైమాసికము మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆపరేషన్స్ నుండి వచ్చిన ఆదాయమును క్రింత కాలముతో పోల్చలేదు.
4) కంపెనీ 1 ఏప్రిల్ 2017 నుండి భారత గణాంక ప్రామాణికములను (Ind AS) ను అనుసరించినది. 31 డిసెంబర్, 2016తో ముగిసిన త్రైమాసికము మరియు తొమ్మిది నెలల కాలమునకు భారత గణాంక ప్రామాణికములు(Ind AS) తో వర్తింపుచేస్తూ మరియు సదరు సమాచారము పరిమిత సమీక్ష లేదా ఆడిట్ వారికి లోబడియుండను. అయినప్పటికి కంపెనీ వ్యవహారాల దృష్ట్యా ఆర్థిక ఫలితాలను పారదర్శకతతో నిర్ధారించడమైనది.
5) సెబి (లిస్టింగ్ అండ్ ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికము మరియు తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితముల వివరణతో కూడిన నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు www.bseindia.com లలో లభించును మరియు ఈ సమాచారం [illegible] కంపెనీ వెబ్‌సైట్ www.adityaispat.com నందు కూడా లభించును.

ADITYA ISPAT LIMITED కొరకు
సం/- (ఎస్.బి. చడ్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00080463

ప్రదేశము: హైదరాబాద్
తేది: 13-02-2018

బడ్జెట్‌లో 25% పెంచేలా ప్రతిపాదనలు

మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే మహిళా శిశు సంక్షేమ శాఖ రానున్న బడ్జెట్‌లో కేటాయింపుల్ని కనీసంగా 25% పెంచేలా ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1131.79 కోట్లను విడుదల చేస్తే ఇందులో రూ. 959.75 కోట్లను ఇప్పటివరకు ఖర్చు చేసింది. అయితే రానున్న బడ్జెట్‌లో ఈ శాఖకు రూ. 2257.73 కోట్లను కేటాయించాల్సిందిగా ఆర్థిక శాఖకు పంపిన ప్రతిపాదనల్లో అధికారులు పేర్కొన్నారు. గతేడాది బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 1829.91 కోట్లను కేటాయించగా రానున్న బడ్జెట్‌లో రూ. 2257.73 కోట్లను కేటాయించాలని కోరారు. ప్రభుత్వం చేసిన కేటాయింపుల్లో డిసెంబరు చివరి నాటికి రూ. 1131.79 కోట్లు విడుదలయ్యాయి. ఇందులో సింహభాగం (జనవరి 31 నాటికి) సమీకృత శిశు అభివృద్ధి పథకానికి, పౌష్ఠికాహార పథకానికి సుమారు రూ. 900 కోట్లు ఖర్చయ్యాయి. వీటిలో కేంద్రం నుంచి రూ. 271 కోట్లు అందగా మిగిలినదాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుంచి మొత్తం రూ. 274.63 కోట్లు అందాయి.

Anjani Foods Limited
(formerly Raasi Enterprises Limited)
CIN: L65910AP1983PLC004005 Regd. Office: Vishnupur, B V Raju Marg, Bhimavaram, Andhra Pradesh-534 202

30 జూన్ 2017తో ముగిసిన త్రైమాసికము కొరకు స్వతంత్ర మరియు సమగ్ర ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితముల యాబ్‌స్ట్రాక్ట్
(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన స్టాండెడ్ 21 అకౌంటింగ్‌కు అనుగుణంగా) రూ.లక్షలలో

వివరములు	స్టాండ్‌అలోన్ 31.12.2017తో ముగిసిన త్రైమాసికము	స్టాండ్‌అలోన్ 31.12.2016తో ముగిసిన తొమ్మిది నెలలు	కన్సాలిడేటెడ్ 31.12.2017తో ముగిసిన త్రైమాసికము	కన్సాలిడేటెడ్ 31.12.2017తో ముగిసిన తొమ్మిది నెలలు
ఆపరేషన్స్ ద్వారా మొత్తం ఆదాయం (నికరం)	-	-	540.64	1,462.31
సాధారణ కార్యకలాపాల నుండి పన్ను తరువాత ముందు నికర లాభం/	(6.63)	(30.62)	(5.93)	(26.63)
ప్రస్తుత కాలమునకు మొత్తము సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(6.63)	(30.62)	(5.93)	(26.63)
పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్	398.80	398.80	398.80	398.80
గత ఆర్థిక సం॥ బ్యాలెన్స్ షీట్ ప్రకారం రీ వాల్యుయేషన్ రిజర్వులు తప్ప రిజర్వులు				
అసాధారణ ఐటములకు ముందు ప్రతిషేరుకు ఆధాయం (ఇపిఎస్‌కు)				
(ఎ) బేసిక్	(0.17)	(0.77)	(0.27)	(0.69)
(బి) డైల్యూటెడ్	(0.17)	(0.77)	(0.27)	(0.69)
అసాధారణ ఐటములకు తరువాత ప్రతిషేరుకు ఆధాయం (ఇపిఎస్‌కు)				
(ఎ) బేసిక్	(0.17)	(0.77)	(0.27)	(0.69)
(బి) డైల్యూటెడ్	(0.17)	(0.77)	(0.27)	(0.69)

గమనిక: సెబి రెగ్యులేషన్ 33 కింద (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 కింద స్టాక్ ఎక్ఛేంజ్ నందు దాఖలు చేయబడిన 31 డిసెంబర్ 2017తో ముగిసిన త్రైమాసికము మరియు తొమ్మిది నెలల కాలమునకు పైన తెలిపిన స్టాండ్‌అలోన్ అండ్ సమగ్ర ఆర్థిక ఫలితముల సారాంశము 31 డిసెంబర్ 2017తో ముగిసిన త్రైమాసికము మరియు తొమ్మిది నెలల కాలము కొరకు ఆర్థిక ఫలితముల పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) నందు లభించును.

బోర్డు ఉత్తర్వుల ద్వారా
ఆర్. రవిచంద్రన్
హోల్ టైమ్ డైరెక్టర్

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14 ఫిబ్రవరి 2018

FRONTIER INFORMATICS LTD.
Regd. Office: Plot No 235, Sai Sadan, 1st Floor, Survey of India Employees Society, Khanamet, Madhapur, Hyderabad-81.

UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED ON December 31, 2017 (Rs. in Lakhs)

S. No.	PARTICULARS	QUARTER ENDED Dec 31, 2017 Un Audited	Sep 30, 2017 Un Audited	Dec 31,2016 Un Audited	YEAR TO DATE 9 MONTHS ENDED Dec 31,2017 Un Audited	Dec 31,2016 Un Audited	Year ended March 31, 2017 Audited
1.	Net Sales/ Income from Operations	1.29	0.53	1.26	2.53	2.69	3.42
2.	Other Income	0	0.00	0.00	0.00	0.00	-
3.	Total Income (1+2)	1.29	0.53	1.26	2.53	2.69	3.42
4.	Expenditure						
	a. Increase/decrease in Stock in trade and Work in progress	-		-	-	-	
	b. Consumption of raw material	-		-	-	-	
	c. Purchase of Traded Goods	-		-	-	-	
	d. Employee Costs	1.12	1.28	0.94	4.04	3.64	4.81
	e. Depreciation	0.00	0.10	0.24	0.25	0.58	0.75
	f. Financial Costs	1.13	2.25	-	3.38		0
	g. Other Expenditure	4.32	7.10	6.24	14.90	13.38	17.99
	h. Bad debts/W offs	-		-	-	-	
	h. Total (Any item exceeding 10% of the total exp to be shown separately)	6.57	10.73	7.42	22.57	17.60	23.55
5.	Interest	-		-	-	-	-
6.	Exceptional Items	-		-	-	-	-
7.	Profit/Loss from ordinary Activities before tax (3) - (4+5+6)	(5.28)	(10.20)	(6.16)	(20.04)	(14.91)	(20.13)
8.	Tax Expense	-		-	-	-	-
9.	Net Profit/Loss from ordinary Transactions after tax	(5.28)	(10.20)	(6.16)	(20.04)	(14.91)	(20.13)
10.	Extraordinary Items (Net of Tax)	-		-	-	-	
11.	Net Profit/(Loss) for the period (9-10)	(5.28)	(10.20)	(6.16)	(20.04)	(14.91)	(20.13)
12.	Paid-up Equity Share Capital (Face Value of each Rs. 10)	66.55	66.55	66.55	66.55	66.55	66.55
13.	Reserves excluding Revaluation Reserves (as per Balance Sheet of previous Accounting year)						-
14.	EPS						
	a) Basic & Diluted EPS before Extra ordinary items for the period to date & for prev year (not Annualised)	(0.08)	(0.15)	(0.09)	(0.30)	(0.22)	(0.30)
	b) Basic & Diluted EPS after Extra ordinary items for the period to date & for prev year (not Annualised)	(0.08)	(0.15)	(0.09)	(0.30)	(0.22)	(0.30)
15.	Public Share Holding						
	- Number of shares	6,494,475	6,343,805	6,343,805	6,494,475	6,343,805	6,343,805
	- Percentage of holding	97.58	95.32	95.32	97.58	95.32	95.32
16.	Promoters and Promoter Group Shareholding						
	a) Pledged / Encumbered						
	- Number of shares	-	-	-	-	-	-
	- Percentage of shares (as a % of the total shareholding of promoter and promoter group)	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	- Percentage of shares (as a % of the total share capital of the company)	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	b) Non-encumbered						
	- Number of shares	160,725	311,395	311,395	160,725	311,395	311,395
	- Percentage of shares (as a % of the total shareholding of promoter and promoter group)	100.00	100.00	100.00	100.00	100.00	100.00
	- Percentage of shares (as a % of the total share capital of the company)	2.42	4.68	4.68	2.42	4.68	4.68

Notes :
1. The financial results were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the company at the meeting held on February 14, 2018.
2. The Company deals in only one segment i.e.Software Services.
3. The status of the investors comlaints during Quarter ended :
   Received : NIL -Resolved : NA Pending : NIL
4. Despite the accumulated losses incurred during the past few years, the financial results of the company have been prepared on going concern basis, having regard to business Plans of the company.
5. The company has adopted Indian Accounting Standards (Ind AS) with effect from 1st April, 2017 and accordingly the above accounts are prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules 2015 prescribed U/s 133 of the Companies Act, 2013. There are no material items of difference during the previous reporting periods requiring reconcilation between income as per earlier GAAP and Ind AS Comprehensive Income.
6. The figures of the previous Quarter/Year have been regrouped wherever necessary.

On behalf of the Board of Directors
Sd/-
T. Raj Kumar
Executive Director

Place : Hyderabad
Date : February 14th, 2018

TAAZA INTERNATIONAL LIMITED
(formerly Naolin Enterprises Limited)
Plot No. 29, Kharkhana Road, HACP Colony, Secunderabad–500009, Telangana.

UN-AUDITED STATEMENT OF PROFIT AND LOSS FOR THE QUARTER ENDED 31ST DECEMBER 2017 Rs. In Lakhs

S. No.	PARTICULARS	STANDALONE QUARTER ENDED 31/12/2017 Unaudited	30/9/2017 Unaudited	31/12/2016 Unaudited	9 MONTH ENDED 31/12/2017 Unaudited	31/12/2016 Unaudited	YEAR ENDED 31/3/2017 Audited	CONSOLIDATED QUARTER ENDED 31/12/2017 Unaudited	30/9/2017 Unaudited	31/12/2016 Unaudited	9 MONTH ENDED 31/12/2017 Unaudited	31/12/2016 Unaudited	YEAR ENDED 31/3/2017 Audited
1	Total Income from Operations and Other Income	0.00	0.00	536.53	2594.34	7897.11	11830.54	73.56	248.60	1609.04	3400.77	10929.17	15323.70
2	Net Profit/(Loss) for the period (Before Tax, Exceptional and / or Extraordinary items#)	-35.74	-30.38	1.22	-59.22	16.09	27.67	-36.91	-28.04	32.00	-53.07	54.16	48.28
3	Net Profit/(Loss) for the period before tax (After Exceptional and / or Extraordinary items#)	-35.74	-30.38	1.22	-59.22	16.09	-108.33	-36.91	-28.04	32.00	-53.07	54.16	-87.72
4	Net Profit / (Loss) for the period after tax (after exceptional and / or Extraordinary Items)	-35.94	-30.41	1.15	-59.65	11.42	-117.25	-37.11	-25.79	31.94	-53.50	49.49	-96.64
5	Total Comprehensive Income for the period [Comprising profit / (Loss) for the period (after tax) and other Comprehensive Income (after tax)]	-35.94	-30.41	1.15	-59.65	11.42	-117.25	-33.41	-25.58	27.21	-49.07	45.74	-98.70
6	Equity Share Capital	725.81	725.81	725.81	725.81	725.81	725.81	725.81	725.81	725.81	725.81	725.81	725.81
7	Earnings per share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)												
	i) Basic	-0.50	-0.42	0.02	-0.82	0.16	-1.62	-0.46	-0.35	0.37	-0.68	0.63	-1.36
	ii) Diluted	-0.50	-0.42	0.02	-0.82	0.16	-1.62	-0.46	-0.35	0.37	-0.68	0.63	-1.36

Notes :
1 The above is an extracts of the detailed format of Statement of Standalone and consolidated Un- audited financial results filed with the BSE limited under regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The detailed financial results and this extracts were reviewed by the audit committee and approved at the meeting of the Board of Directors of the company at the meeting held on 13.02.2018. The full format of the statement of standalone and Consolidated Un-Audited financial results is available on the Company's website (www.taazastores.com.) and on the website of BSE Limited (www.bseindia.com).
2 A Limited Review as required under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 has been completed on the detailed financial results for the quarter ended 31st December, 2017 filed with the BSE Limited. This report does not have any impact on the Results and Notes for the Quarter ended 31st December, 2017.

For and of behalf of the Board of
For Taaza International Limited
Sd/-
P. Ravinder Rao
Managing Director

Place : Secunderabad
Date : 13.02.2018

అనిరుధ్ స్థానంలో తమన్

ఎన్నో అంచనాల మధ్య విడుదలైన 'అజ్ఞాతవాసి' చిత్రం నిరాశపరచడంతో త్రివిక్రమ్ నెక్స్ట్ సినిమా ఆలస్యమవుతుందా అనే అనుమానాలు వచ్చాయి. కానీ ఎన్టీఆర్ ఈ సినిమా చేయడానికి ఆసక్తిగానే ఉన్నాడు. ప్రస్తుతం కథా చర్చలు జరుగుతున్నాయి. అయితే సినిమా యూనిట్‌లో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. అకస్మాత్తుగా ఇద్దరు టెక్నీషియన్స్‌ను మార్చడంతో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి ముందుగా ఎంపిక చేసిన అనిరుధ్‌ను కాదని తమన్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంపికచేశారు. ఎన్టీఆర్ సూచన మేరకు అతన్ని తీసుకున్నారని సమాచారం. తమన్ ఇటీవల మంచి సంగీతాన్ని అందిస్తూ హిట్స్ కొట్టేస్తున్నాడు. మ్యూజిక్‌పరంగా ఈ సినిమాకు ఎంతో ప్రాధాన్యత ఉండనుందట. ఇక సినిమాటోగ్రాఫర్ నటరాజ్ కూడా తప్పుకున్నాడు. అతని స్థానంలో ఏ.ఎస్.ప్రకాష్‌ను తీసుకున్నారు. ఈ రెండు మార్పులు తప్పితే ఈ ప్రాజెక్టులో ఎలాంటి మార్పులు లేవు. ముందుగా అనుకున్న విధంగానే మార్చి 26న ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించనున్నారు.



మంజులను చూసి గర్వంగా ఫీలయ్యా : మహేశ్



ఆనంది ఆర్ట్ క్రియేషన్స్‌ఇందిరా ప్రొడక్షన్స్ పతాకాలపై సంజయ్ స్వరూప్, పి.కిరణ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మనసుకు నచ్చింది'. సందీప్ కిషన్, అమైరా దస్తూర్, త్రిదా చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా మంజుల ఘట్టమనేని దర్శకురాలిగా పరిచయమవుతుండడం విశేషం. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం శుక్రవారం విడుదల కానుంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప్, పి.కిరణ్, మంజుల ఘట్టమనేని, ఆమె తనయురాలు జాన్వి, సందీప్ కిషన్, అమైరా దస్తూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌బాబు మాట్లాడుతూ ''మంజుల డైరెక్షన్ చేస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. ఒకసారి సెలవురోజుల్లో తను ఏదో రాసుకుంటుంటే... ఏవైనా కవితలు రాసుకుంటుందేమోనని అనుకున్నాను. కానీ సినిమా కోసం కథ రాసుకుంటోందని మాత్రం అనుకోలేదు. అయితే దర్శకురాలిగా తను సినిమా చేయబోతున్నాను అని చెప్పినప్పుడు మాత్రం నేను షాక్ అయ్యాను. తనను చూసి ఒకరకంగా గర్వంగా ఫీలయ్యాను. ఈ సినిమాకు నేను వాయిస్ ఓవర్ కూడా ఇచ్చాను. సినిమా విజువల్స్ నాకు బాగా నచ్చాయి. తప్పకుండా ఈ చిత్రం మంచి హిట్ అవుతుంది''అని అన్నారు. దర్శకురాలు మంజుల మాట్లాడుతూ ''ఈ సినిమా కథ రాయడం మొదలుకొని, సినిమా పూర్తి చేయడం వరకు కూడా ఒక నేచురల్ ప్రాసెస్‌లా జరిగింది. మా తమ్ముడు మహేశ్, మా నాన్న గర్వపడేలా ఈ సినిమా ఉంటుంది. ఈ సినిమా కోసం వాయిస్ ఓవర్ చెప్పమని అడిగితే మహేశ్ వెంటనే ఒప్పుకున్నాడు. రవి యాదవ్ సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు ప్లస్ పాయింట్‌గా ఉంటుంది. సందీప్ కిషన్ అద్భుతంగా నటించాడు. ఇందులో అమైరా కనిపించినంత అందంగా మరే హీరోయిన్ కూడా కనిపించదేమో''అని తెలిపారు. సందీప్ కిషన్ మాట్లాడుతూ ''మంజుల దర్శకత్వంలో హీరోగా చేయడం, అది ఆమె పరిచయ చిత్రం కావడం నా అదృష్టం. ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుంది''అని పేర్కొన్నారు.



'తొలిప్రేమ' థ్యాంక్స్‌మీట్‌లో దిల్‌రాజు, వరుణ్‌తేజ్, రాశిఖన్నా, బివిఎస్‌ఎన్ ప్రసాద్, వెంకీ అట్లూరి, తమన్ తదితరులు

చిరంజీవి చూసి షాకయ్యారు

వరుణ్‌తేజ్, రాశీఖన్నా జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'తొలి ప్రేమ'. ఎస్‌విసిసి బ్యానర్‌పై బాపినీడు సమర్పణలో బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలై హిట్ టాక్‌తో థియేటర్లలో ఆడుతోంది. ఈ సందర్భంగా సినిమా థాంక్స్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ''ఈ సినిమాను నమ్మి చేశాను. ఈ చిత్రానికి నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ బాగా సెట్ అయ్యారు''అని పేర్కొన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ ''అప్పట్లో పవన్‌కళ్యాణ్‌తో కరుణాకరన్ 'తొలిప్రేమ'ను రూపొందిస్తే.. ఇప్పుడు వెంకీ అట్లూరి అదే టైటిల్‌తో ఓ మంచి చిత్రాన్ని తెరకెక్కించాడు. 'ఫిదా' తర్వాత వరుణ్‌తేజ్ ఈ చిత్రంలో చాలా బాగా నటించాడు. మూడు పాత్రల్లో తను చూపించిన వైవిధ్యం అందరినీ మెప్పించింది''అని అన్నారు. చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ ''దర్శకుడిగా నా తొలి ప్రయత్నాన్ని ఆదరించినందుకు ధన్యవాదాలు. రాశీని ఈ సినిమాలో చూసిన వారందరూ ఇంట్లో అమ్మాయిలా ఇష్టపడుతున్నారు. వరుణ్ నమ్మడం వల్లే ఈ సినిమా తెరకెక్కింది''అని చెప్పారు. హీరో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ ''ఈ సినిమా కథను అందరూ నమ్మి చేశారు. వెంకీ చాలా ఇష్టపడి రాసిన కథ ఇది. చిరంజీవి ఈ సినిమా చూసి షాక్ అయ్యారు. కొత్త దర్శకుడు ఇంత బాగా చేశాడా అని అన్నారు. సినిమాలో నాతో రాశీఖన్నా కెమిస్ట్రీ చాలా బావుందని అందరూ అంటున్నారు''అని తెలిపారు. హీరోయిన్ రాశీఖన్నా మాట్లాడుతూ ''ఈ సినిమాకు వచ్చిన రివ్యూలన్నీ చదివాను. ట్విట్టర్‌లోనూ నన్ను వర్ష అని పిలుస్తున్నారు. సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే ఆనందంగా ఉంది''అని అన్నారు. ఈ కార్యక్రమంలో తమన్, స్వప్న, విద్యుల్లేఖా రామన్, బాపినీడు, జార్జి, హైపర్ ఆది, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



వాలెంటైన్స్ డే లుక్

బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా శ్రీవాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సాక్ష్యం'. పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ పతాకంపై అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో క్లైమాక్స్ షూటింగ్ జరుపుకుంటోంది ఈ చిత్రం. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సినిమాలోని హీరో,హీరోయిన్‌ల లుక్స్‌ను విడుదల చేశారు ఫిల్మ్‌మేకర్స్. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ ''ప్రేమికుల దినోత్సవం సందర్భంగా బెల్లంకొండ శ్రీనివాస్, పూజాహెగ్డేల ఫస్ట్ లుక్‌ను విడుదల చేశాం. వారి పాత్రలు చాలా వైవిధ్యంగా ఉంటాయి. ఈ చిత్రంతో ఒక కొత్త శ్రీనివాస్‌ను చూస్తారు. దర్శకుడు శ్రీవాస్ హీరోహీరోయిన్ల క్యారెక్టరైజేషన్స్‌ను రాసిన విధానం చాలా బాగుంది. ఆయన దర్శకత్వ శైలి పూర్తిగా మారిపోయింది. ఈ చిత్రాన్ని ఆయన తెరకెక్కించిన తీరు ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సినిమాలో ఫైట్ సీక్వెన్స్‌లు చాలా కీలకం. అందుకే ఫైట్ మాస్టర్ పీటర్ హెయిన్స్ ప్రత్యే క శ్రద్ధ తీసుకొని వాటిని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తు త షెడ్యూల్‌లో బెల్లంకొండ శ్రీనివాస్, పూజాహెగ్డేల నడుమ కాంబినేషన్ సీన్స్‌తో పాటు కీలక పాత్రధారులైన జయప్రకాష్, పవిత్ర లోకేష్, వెన్నె ల కిషోర్‌ల కాంబినేషన్‌లో కొన్ని కీలక సన్నివేశాలను కూడా చిత్రీకరించనున్నాం''అని అన్నారు. జగపతిబాబు, శరత్‌కుమార్, మీనా, బ్రహ్మాజీ, రవికిషన్, అశుతోష్ రాణా, మధు గురుస్వామి, లావణ్య తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీః ఆర్థర్ ఎ.విల్సన్, సంగీతంః హర్షవర్ధన్, మాటలుః సాయిమాధవ్ బుర్రా, యాక్షన్ః పీటర్ హెయిన్స్, కళః ఏ.ఎస్. ప్రకాష్, కూర్పుః కోటగిరి వెంకటేశ్వరరావు.

కైకాలకు విశ్వవిఖ్యాత నటసామ్రాట్ బిరుదు ప్రదానం



కైకాల సత్యనారాయణను సన్మానిస్తున్న బాలకృష్ణ, టి.సుబ్బరామిరెడ్డి, గంటా శ్రీనివాసరావు

ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణకు టి.సుబ్బరామిరెడ్డి లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశ్వవిఖ్యాత నటసామ్రాట్ బిరుదును ప్రదానం చేశారు. విశాఖలోని ఆర్కే బీచ్ తీరంలో శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, టి.సుబ్బరామిరెడ్డి, ఏపి మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపి మురళీమోహన్, పరుచూరి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా సత్యనారాయణకు బిరుదుతో పాటు బంగారు కంకణాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ''సినీ రంగంలో కైకాల సత్యనారాయణ చేసిన విశేష కృషికి ఈ బిరుదుతో సన్మానించాము. నాలుగు దశాబ్దాల సినీ పయనంలో 780 చిత్రాల్లో ఆయన నటించారు. ఆయనను చూసి నేటి తరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది''అని చెప్పారు. బాలకృష్ణ మాట్లాడుతూ ''కళాకారులను ప్రోత్సహించడంలో సుబ్బరామిరెడ్డి ఎప్పుడూ ముందుంటారు. కైకాల సత్యనారాయణ చిత్ర పరిశ్రమకు చేసిన సేవలు మరువలేనివి. ఆయన ఓ గొప్ప నటుడు''అని తెలిపారు. కైకాల సత్యనారాయణ మాట్లాడుతూ ''ప్రభుత్వం ఇచ్చిన అవార్డుల కంటే ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది. సుబ్బరామిరెడ్డి గొప్ప మనసున్నవాడు. సినీ, నాటక,కళా, విద్యా, సామాజిక రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ఆయన అవార్డులను అందచేస్తూ ప్రోత్సహిస్తున్నారు''అని అన్నారు.



టీజర్‌కు మంచి స్పందన

నితిన్, మేఘా ఆకాష్ జంటగా శ్రేష్ఠ్ మూవీస్, పవన్‌కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ కలిసి నిర్మిస్తున్న చిత్రం 'ఛల్ మోహన్ రంగ'. నితిన్‌కు ఇది 25వ చిత్రం. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి త్రివిక్రమ్ కథను అందించారు. ఈ చిత్రం టీజర్‌ను పవన్‌కళ్యాణ్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం టీజర్‌కు వస్తున్న స్పందనతో ఎంతో ఆనందంగా ఉందని నితిన్ తెలిపారు. శ్రీమతి నిఖితారెడ్డి సమర్పణలో ఎస్.సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటివరకు హైదరాబాద్, ఊటీ, అమెరికాలలో షూటింగ్ జరుపుకుంది ఈ చిత్రం. ఈ చిత్రం చివరి పాట చిత్రీకరణ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ''హీరో నితిన్‌పై చివరి పాట షూటింగ్ జరుగుతోంది. శేఖర్ ఈ పాటకు నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. మరో వైపు ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఏప్రిల్ 5న ఈ చిత్రం విడుదలకానుంది''అని అన్నారు. చిత్ర దర్శకుడు కృష్ణచైతన్య మాట్లాడుతూ ''ప్రేమతో కూడిన కుటుంబ కథా చిత్రమిది. చాలా సరదాగా సాగుతుంది''అని చెప్పారు. డా.కె.వి.నరేష్, లిజి, రోహిణి హట్టంగడి, రావు రమేష్, సంజయ్‌స్వరూప్, ప్రభాస్ శ్రీను, నర్రాశ్రీను, మధునందన్, ప్రగతి, సత్య, పమ్మిసాయి, రాజశ్రీ నాయర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరాః ఎం.నటరాజ సుబ్రమణియన్, సంగీతంః తమన్, ఎడిటింగ్ః ఎస్.ఆర్.శేఖర్, ఫైట్స్ః స్టంట్ సిల్వ, రవివర్మ.

స్వచ్ఛమైన తెలుగు సినిమా

దుహర మూవీస్ పతాకంపై విద్యాసాగర్ రాజు, సంచిత పదుకునే జంటగా నటించిన చిత్రం 'రచయిత'. ఈ చిత్ర హీరోనే ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. కళ్యాణ్ ధూళిపాళ నిర్మాత. ఈ చిత్రం శుక్రవారం విడుదలకానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌తో పాటు అతిథులుగా హాజరైన నిర్మాతలు దామోదర ప్రసాద్, రాందాస్‌లు సినిమా విశేషాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ''రచయిత సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమాను చూసిన ప్రతి ఒక్కరూ మెచ్చుకుంటున్నారు. రంజిత్ మూవీస్ డిస్ట్రిబ్యూషన్‌లో ఈ సినిమాను నైజాం ఏరియాలో రిలీజ్ చేస్తున్నాం. ఇది స్వచ్ఛమైన తెలుగు సినిమా. చంద్రబోస్ మంచి పాటలు రాశారు. చిత్ర నిర్మాత కళ్యాణ్ ఎంతో శ్రమించి ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమా కోసం హీరో జగపతిబాబు చాలా శ్రమించారు. ఆయన వైజాగ్, విజయవాడ, ప్రకాశం జిల్లాల్లో వాక్ చేసి సినిమాను గ్రాండ్ సక్సెస్ చేయాలని ప్రచారం చేశారు. తప్పకుండా ఈ సినిమా హిట్ అవుతుంది''అని అన్నారు. చిత్ర నిర్మాత కళ్యాణ్ మాట్లాడుతూ ''సినిమా నిర్మించడం ఒక ఎత్తు అయితే దానిని రిలీజ్ చేయడం మరో ఎత్తని ఈ సినిమాతో తెలిసింది. ఎన్నో అడ్డంకులను అధిగమించడానికి దామోదర ప్రసాద్, రామదాసు, జగపతిబాబు కృషిచేశారు. వారికి నా ధన్యవాదాలు. చిన్న సినిమా అయినా చాలా రిచ్‌గా నిర్మించాం''అని చెప్పారు. ఈ సినిమా హీరో, దర్శకుడు విద్యాసాగర్ రాజు మాట్లాడుతూ ''ఎమోషనల్ థ్రిల్లింగ్ అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కింది. ఒక అమ్మాయి మనసు ఎంత లోతుగా ఉంటుందో ఇందులో చూపించాం. చంద్రబోస్ రాసిన మూడు పాటలు చాలా బాగున్నాయి''అని పేర్కొన్నారు. చంద్రబోస్ మాట్లాడుతూ ''మంచి కథకు అనుగుణంగా అన్ని పాటలకు నేనే సాహిత్యాన్ని అందించే అవకాశాన్ని ఇచ్చారు నిర్మాత. ఆయన సలహాలు, సూచనల మేరకు మంచి సాహిత్యాన్ని అందించాను. ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులను మెప్పిస్తుంది''అని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ సంచిత పదుకునే తదితరులు పాల్గొన్నారు.




విద్యాసాగర్ రాజు, సంచిత పదుకునే, చంద్రబోస్, కళ్యాణ్, రాందాస్, దామోదర ప్రసాద్

సమ్మర్ స్పెషల్‌గా మెహబూబా



పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆకాష్ పూరి హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'మెహబూబా'. పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్ పతాకంపై లావణ్య సమర్పణలో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి సందీప్ చౌతా సంగీతాన్ని అందిస్తున్నారు. 1971లో జరిగిన ఇండియాపాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో సాగే ప్రేమ కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యుఎస్‌లలో 800కు పైగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో ఈ టీజర్ చాలా పాపులర్ అయిపోయింది. పూరి జగన్నాథ్ కెరీర్‌లోనే డిఫరెంట్ మూవీగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని వేసవిలో చాలా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆకాష్ పూరి సరసన నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీః విష్ణుశర్మ, సంగీతంః సందీప్ చౌతా, ఎడిటింగ్ః జునైద్ సిద్ధిఖీ, యాక్షన్ః రియల్ సతీష్, ఆర్ట్ః జానీ షేక్.

చూసినా నమ్మలేని కథ



కొన్ని కథలు విని నమ్ముతాం... కొన్ని కథలు చూసి నమ్ముతాం. మరికొన్ని కథలు చూసినా నమ్మలేని విధంగా ఉంటాయి. అలాంటిదే నా కథ అంటూ ఓ కుర్రాడి యాంగిల్‌లో చెప్పబోతున్న సినిమా 'మసక్కలి'. సాయి రోనక్, శ్రావ్య జంటగా నటించారు. ఇప్పటి వరకు రాని ఓ సైకలాజికల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రాబోతోంది. ప్రేమికుల రోజు సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ, మధుర శ్రీధర్ చేతుల మీదుగా ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది. ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ ''కొత్తగా వస్తున్న దర్శకులు మంచి కథలు తెస్తున్నారు. అలాగే ఈ ట్రైలర్ కూడా చాలా బావుంది''అని అన్నారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ''ఈ ట్రైలర్ నాకు బాగా నచ్చింది. అందుకే పాటలను మా మధుర ఆడియో ద్వారా విడుదల చేయబోతున్నాను'' అని చెప్పారు. దర్శకుడు నబి యేనుగుబాల మాట్లాడుతూ ''ఈ చిత్రం సైకలాజికల్ గేమ్‌గా ఉంటుంది. అందమైన ప్రేమ కథగా ఉంటూనే ఓ కొత్త అనుభూతినిస్తుంది''అని పేర్కొన్నారు. నిర్మాత సుమిత్ సింగ్ మాట్లాడుతూ ''మేము ఒక కొత్త ప్రయత్నం చేశాము. ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందనే అనుకుంటున్నాను''అని అన్నారు.

మొదటి పాట విడుదల

మహేశ్వర క్రియేషన్స్ పతాకంపై నందు, నోయల్, పునర్నవి హీరోహీరోయిన్లుగా కోటి వద్దినేని దర్శకత్వంలో మాలతి వద్దినేని నిర్మిస్తున్న చిత్రం 'ఎందుకో ఏమో'. ఈ చిత్రంలోని మొదటి పాటను దర్శకుడు బోయపాటి శీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోయపాటి శీను మాట్లాడుతూ ''సినిమా టైటిల్ క్యాచీగా ఉంది. నేను విడుదల చేసిన పాట వినడానికే కాదు... చూడటానికి కూడా చాలా బావుంది. నందుకు హీరోగా ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను''అని అన్నారు. హీరో నందు మాట్లాడుతూ ''ఇప్పుడు లాంచ్ అయిన పాట నా ఫేవరేట్. మంచి లొకేషన్స్‌లో తీయడం జరిగింది. దర్శకనిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రాన్ని పూర్తిచేశారు''అని తెలిపారు. దర్శకుడు కోటి వద్దినేని మాట్లాడుతూ ''సినిమాలో మొత్తం నాలుగు పాటలున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ ప్రవీణ్ ఒక్కో పాటను ఒక్కో విధంగా కంపోజ్ చేశారు. సినిమాను మార్చిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం''అని అన్నారు. ఈ చిత్రానికి కెమెరాః జి.యస్.రాజ్, ఎడిటింగ్ః మధు, ఆర్ట్ః వర్మ, ఫైట్స్ః డ్రాగన్ ప్రకాష్.



'ఎందుకో ఏమో' పాటను విడుదల చేస్తున్న బోయపాటి. చిత్రంలో నందు, కోటి వద్దినేని, మాలతి వద్దినేని.



పిపిఎఫ్ ఖాతాల్లో మార్పులు!

న్యూఢిల్లీ : పిపిఎఫ్(పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్)కు సంబంధించిన ఆర్థిక బిల్లు 2018లో మార్పులు ప్రతిపాదించినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఆదాయం పన్నుతో పాటు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాడిట్లు(ఎఫ్ డి)ల పోలిస్తే అత్యధిక వడ్డీ రేట్లను ఈ చిన్న మొత్తాల పథకం పిపిఎఫ్ అందిస్తుంది. అయితే ప్రజావసరాలకు అనుగుణంగా చిన్నమొత్తాల పొదుపు పథకాల్లో మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐదేళ్లలోపే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాను మూసివేసే అవకాశం కల్పించనుంది. పిపిఎఫ్ నుంచి అత్యవసర వైద్యానికి, ఉన్నత విద్య కోసం డబ్బు తీసుకునే వెసులుబాటు, మైనర్ల పేరిట ఖాతాలు తెరిచి పొదుపు చేసే అవకాశాన్ని ఇవ్వనుంది. ఖాతాదారుల ఇబ్బందులు తెలుసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ఓ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనుంది. కొత్త చట్టం తీసుకురావడం ద్వారా చిన్నమొత్తాల పొదుపు పథకాల నిబంధనలు, నియమావళిని డిపాజిట్‌దారులు సులభంగా అర్థం చేసుకోగలుగుతారని ఆర్థిక శాఖ అభిప్రాయపడింది. పోస్టాఫీసు పొదుపు ఖాతాలు, జాతీయ పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన ఖాతాలన్నీ చిన్నమొత్తాల పొదుపు పథకాలుగా పరిగణిస్తారు.

సూచీలకు బ్యాంకింగ్ షేర్ల బ్రేక్

- ఆర్‌బిఐ నిబంధనల నేపథ్యంలో వెల్లువెత్తిన అమ్మకాలు
- 145 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

న్యూఢిల్లీ : స్టాక్‌మార్కెట్లు మళ్లీ నష్టాల బాట పట్టాయి. బ్యాంకుల పతనం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఎన్‌పిఎ(నిరర్థక ఆస్తుల)పై ఆర్‌బిఐ కొత్త నిబంధనలను జారీ చేయడంతో బుధవారం బ్యాంకింగ్ షేర్లు బేర్‌మన్నాయి. దీంతో సూచీలు నష్టాల ముగింపు బాట పట్టాయి. సెన్సెక్స్ 144.52 పాయింట్లు కోల్పోయి 34155.95 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 39 పాయింట్లు నష్టపోయి 10,500 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో సానూకుల వాతావరణం నెలకొన్నా, బ్యాంకింగ్ రంగ షేర్లలో భారీ అమ్మకాలు సూచీలను నష్టాల్లోకి నెట్టాయి. సెన్సెక్స్ 34, 028 నుంచి 34,374 పాయింట్ల మధ్య శ్రేణిలో కదలాడింది. నిఫ్టీ సూచీ 10,457.65 10,590.55 రేంజ్‌లో ట్రేడ్ అయ్యింది. ఆర్‌బిఐ జారీచేసిన నూతన నోటిఫికేషన్‌తో బ్యాంకింగ్‌లో తీవ్ర అమ్మకాల ఒత్తిడి నెలకొంది. పిఎస్‌యు బ్యాంక్ 5 శాతం, ప్రైవేట్ బ్యాంక్ 1.46 శాతం మేరకు నష్టపోయాయి. బ్యాంక్ నిఫ్టీ 360 పాయింట్లు నష్టపోయి 25,341 వద్ద స్థిరపడింది. అమెరికా మార్కెట్లు లాభాలతో ముగింపు, ఆసియా మార్కెట్ల మిశ్రమ ప్రారంభం ఇన్వెస్టర్లకు ఉత్సాహాన్ని నివ్వడంతో ప్రారంభంలో సూచీలు లాభపడ్డాయి. భారీ కొనుగోళ్లతో సెన్సెక్స్ 100 పాయింట్లు లాభపడి 34,387 వద్దకు చేరగా.. ఆఖరి సమయంలో అమ్మకాలు వెల్లువెత్తి నష్టాల్లోకి జారుకుంది. ఆర్‌బిఐ కొత్త నిబంధనలతో బ్యాంకుల కేటాయింపు వ్యయం పెరిగి 2019 లాభాలపై ప్రభావం చూపుతుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు అభిప్రాయడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వరంగ, ప్రైవేటురంగ బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాలు పెరిగి సూచీలు డీలాపడ్డాయి. ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీ, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, ఇండియన్ బుల్ హౌసింగ్ ఫైనాన్స్, టెక్ మహేంద్రా షేర్లు 1 నుంచి 3 శాతం లాభపడ్డాయి. ఇన్‌ఫ్రాటెల్, ఒఎన్‌జిసి, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బిఐ బ్యాంక్, యస్‌బ్యాంక్ షేర్లు 3 నుంచి 5 శాతం మేరకు నష్టపోయాయి. కాగా రిజర్వ్ బ్యాంక్ ఎగవేతదారుల పట్ల మరింత కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఆర్‌బిఐ ప్రకటించిన నిబంధనలు మొండి బకాయిదారులకు ప్రమాద ఘంటికలని, మొండి బకాయిదారులపై చర్యలకు బ్యాంక్‌లకు 180 రోజుల గడువు విధించడం ఆర్‌బిఐ కఠిన వైఖరిని సూచిస్తోందని ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. మొండి బకాయిలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) సోమవారం రాత్రి బ్యాంకులకు కొత్త నిబంధనలను జారీ చేసింది. ఒత్తిడి ఆస్తులను వెంటనే గుర్తించి, ఇచ్చిన గడువులోగా రిసొల్యూషన్ ప్లాన్ అమలు చేయాలి. ఈ విషయంలో విఫలమైతే బ్యాంకులపై జరిమానా పడనుంది. మొండి బకాయిల పరిష్కారానికి ఇప్పటికే ఉన్న ఎస్4ఎ, ఎస్‌డిఆర్(వ్యూహాత్మక రుణ పునర్వ్యస్థీకరణ), సిడిఆర్(కార్పొరేట్ రుణ పునర్వ్యవస్థీకరణ) వంటి వివిధ స్కీమ్‌లను ఆర్‌బిఐ రద్దు చేసింది. ఈ సవరించిన నిబంధనల ప్రకారం, బ్యాంకులు మొండి బకాయిలున్న ఖాతాలను వెంటనే గుర్తించి, వాటిపై రిజల్యూషన్ ప్లాన్(ఆర్‌పి) అమలు చేయాలి. ఈ ప్లాన్ అంటే ఖాతాదారులపై చర్యలు తీసుకోవడం.. వారి నుంచి రుణాలు రాబట్టుకోవడం చేయాల్సి ఉంటుంది. 180 రోజుల్లోగా ఈ ప్రక్రియ ముగిసేలా చూడాలని స్పష్టం చేసింది. గడువులోగా రిజల్యూషన్ ప్లాన్ పూర్తి కాకపోతే ఆయా బ్యాంకులు దివాలా కేసు కింద నమోదు చేయవచ్చు. అయితే అది కూడా గడువు పూర్తయిన 15 రోజుల్లోగానే నమోదు చేయాల్సి ఉంటుంది. గత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంక్‌లు పెద్ద మొత్తంలో మొండి బకాయిలను రద్దు చేశాయి. 2016-17లో దేశీయ అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బిఐ రూ.20,339 కోట్ల మొండి బకాయిలను రద్దు చేసింది. రుణాలను రద్దు చేసిన ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఎస్‌బిఐ వాటానే అధికంగా ఉంది. అయితే 2016-17లో అన్ని ప్రభుత్వ బ్యాంకుల రుణాల మొత్తం రూ.81,683 కోట్లు రద్దు అయింది. ఆర్‌బిఐ అంచనాల ప్రకారం, మొత్తం 21 బ్యాంకులకు గాను 9 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తుల(ఎన్‌పిఎ) విలువ 15 శాతానికి పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. 14 పిఎస్‌బిల స్థూల నిరర్థక ఆస్తులు 12 శాతానికి పైగా పెరిగాయి.



75 శాతం క్షీణించిన సన్‌ఫార్మా లాభం



దేశీయ అతిపెద్ద ఫార్మా సంస్థ సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ బుధవారం మూడో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్ ముగింపు నాటి క్యూ3 ఫలితాల్లో సంస్థ నికర లాభం భారీగా 75 శాతం క్షీణించి రూ.3.65 బిలియన్లు(57 మిలియన్ డాలర్లు) నమోదు చేసింది. విశ్లేషకుల అంచనాలను ఏమాత్రం అందుకోలేదు. గత ఏడాది ఇదే సమయంలో రూ.14.72 బిలియన్లతో పోలిస్తే ఈసారి లాభం భారీగా తగ్గుముఖం పట్టింది. 17 మంది విశ్లేషకులు రూ.9.12 బిలియన్ల లాభం వస్తుందని అంచనా వేయగా.. అంచనాలను అందుకోలేదు. అదే సమయంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.66.53 బిలియన్లతో 16 శాతం తగ్గింది

10 శాతానికి పైగా నష్టపోయిన పంజాబ్ నేషనల్ బ్యాంకు



ప్రభుత్వరంగ బ్యాంకు పిఎన్‌బి(పంజాబ్ నేషనల్ బ్యాంక్) కుంభకోణం నేపథ్యంలో సంస్థ షేరు భారీగా పతనమైంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పిఎన్‌బి షేర్లు రూ.160 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. 10 శాతం నష్టపోయి రూ.144.85కు పడిపోయింది. షేరు ఏడాది కనిష్ట, గరిష్ట ధరలు వరుసగా రూ.128.30లు, రూ.231లుగా ఉన్నాయి. పిఎన్‌బిలో కుంభకోణం వెలుగుచూడడం బ్యాంక్‌ను దెబ్బతీసింది. ముంబైలోని ఓ బ్రాంచులో కొంతమంది అకౌంట్ హోల్డర్స్...మోసపూరిత లావాదేవీలు జరిపినట్లు పిఎన్‌బి స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. ఈ కుంభకోణం మొత్తం విలువ రూ.11,359 కోట్లుగా ఉంటుందని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ నగదును విదేశీ అకౌంట్లకు తరలించినట్లు పిఎన్‌బి తెలిపింది. ఈ కుంభకోణంలో 10 మంది ఉద్యోగుల హస్తం ఉందనే అనుమానంతో వారిని సస్పెండ్ చేసినట్టు బ్యాంకింగ్ సెక్రటరీ రాజీవ్ కుమార్ తెలిపారు.

విషపూరిత కంటెంట్‌ను తొలగించకపోతే
ఆన్‌లైన్ యాడ్స్‌ను కట్ చేస్తాం



న్యూఢిల్లీ: ఎఫ్ఎమ్‌సిజి దిగ్గజం హిందూస్తాన్ యూనిలివర్(హెచ్‌యుఎల్) కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో అతిపెద్ద అడ్వర్టైజర్ హెచ్‌యుఎల్.. గూగుల్, ఫేస్‌బుక్ లాంటి ఆన్‌లైన్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కు తన ప్రకటన ఖర్చులు తగ్గించాలని నిర్ణయించింది. విషపూరితమైన కంటెంట్‌ను వీరు తొలగించాలని, లేనిపక్షంలో తాము ప్రకటనలకు కోత విధిస్తామని స్పష్టం చేసింది. డచ్‌కు చెందిన యునిలివర్ దీనిపై ఓ కొత్త గ్లోబల్ పాలసీని తీసుకొచ్చింది. గతేడాది యునిలివర్ ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్‌కు కోసం 9.4 బిలియన్ డాలర్లను వెచ్చించింది. దీనిలో మూడోవంతు డిజిటల్ అడ్వర్‌టైజింగ్‌లో పెట్టింది. మతపరమైన భావాలను దెబ్బతీసే విధంగా, పిల్లలకు హానికరంగా, లింక వివక్ష చూపించే కంటెంట్‌ను కలిగిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు తమ బ్రాండుల ప్రకటనలను ఇక ఇవ్వబోమని తేల్చిచెప్పింది.

6 నిమిషాల్లో హానర్ 9 లైట్ సేల్



న్యూఢిల్లీ: ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో హానర్ 9 లైట్ కొద్ది నిమిషాల్లోనే సేల్ అయ్యి రికార్డు నెలకొల్పింది. హువాయి తాజాగా విడుదల చేసిన హానర్ 9 లైట్ స్మార్ట్‌ఫోన్ ఫ్లాష్ సేల్‌లో అమ్మకానికి పెట్టగా రికార్డుస్థాయిలో ఆరు నిమిషాల్లో ఫోన్లు అన్నీ అమ్ముడైపోయాయి. ఈ ఫోన్ ధర ధర రూ. 10,999.. మార్కెట్‌లో పోటీ ఎక్కువ ఉన్నప్పటికీ తమ ఫోన్‌కు వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని హువాయి సంస్థ తెలిపింది. సరసమైన ధరలో అత్యాధునిక ఫీచర్లు అందించడం వల్లే హానర్ 9 లైట్ స్మార్ట్‌ఫోన్ సక్సెస్‌కు కారణమని పేర్కొంది. హానర్ 9 లైట్ ఫీచర్లు.. 5. 65 అంగుళాల తెర, కిరిన్ 659 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 8.0 ఓరియో, 3 జిబి ర్యామ్ 32 జిబి/256 జిబి స్టోరేజ్, 3000 ఎంఎహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉన్నాయి.

స్టాక్ మార్కెట్

ఈరోజు మార్కెట్	ముగింపు	మార్పు	%
సెన్సెక్స్	34155.95	−144.52	−0.42%
నిఫ్టీ	10500.90	−38.85	−0.37%

కరెన్సీ మారక రేట్లు

అమెరికన్ డాలర్	63.28
యూరో	76.12
బ్రిటిష్ పౌండ్	85.87
ఆస్ట్రేలియన్ డాలర్	49.75
కెనెడియన్ డాలర్	50.98
ఎమిరైట్ దిర్హామ్	17.23
స్విస్ ఫ్రాంక్	64.89
చైనీస్ యువాన్	9.75
మలేషియన్ రింగిట్	15.83
న్యూజిలాండ్ డాలర్	45.36
హాంగ్‌కాంగ్ డాలర్	8.09
జపనీస్ యెన్	0.56
కువైట్ దినార్	209.96
సౌతాఫ్రికన్ రాండ్	5.14

బులియన్




బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	28890	30898.40	−0.07%
ముంబై	29640	31700.53	0.27%
ఢిల్లీ	29100	31122.99	0%
కోల్‌కతా	29790.99	31862.02	0.74%
కేరళ	28050	30000.00	0.36%
బెంగళూరు	28300	30267.38	0.35%
హైదరాబాద్	28960	30973.26	0.35%
గల్ఫ్	1411.85	1510.00	0%

వెండి ధర (రూ./ కిలో)

నగరం	బుధవారం	మంగళవారం	మార్పు (%)
చెన్నై	40600.00	40900.00	−0.73
ముంబై	40600.00	40900.00	−0.73
ఢిల్లీ	40600.00	40900.00	−0.73
కోల్‌కతా	40600.00	40900.00	−0.73
హైదరాబాద్	40600.00	40900.00	−0.73



కోడిగుడ్లు (100కు) నెక్ రేటు

హైదరాబాద్	376	విశాఖపట్నం	385
వరంగల్	373	చిత్తూరు	388
విజయవాడ	370	చెన్నై	395
గోదావరి	385	బెంగళూరు	385

బిఎస్ఎన్ఎల్ నుంచి
ఏడాది వ్యాలిడిటీతో రూ.999 ప్లాన్



న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ టెలికామ్ సంస్థ బిఎస్ఎన్ఎల్ ప్రి పెయిడ్ కస్టమర్లకు సరికొత్త దీర్ఘకాలిక ప్లాన్‌ను ప్రకటించింది. రూ.999తో రీచార్జ్ చేసుకోవడం ద్వారా ఈ ఆఫర్‌ను పొందవచ్చు. ఈ ప్లాన్ కాలపరిమితి ఒక ఏడాది పాటు ఉంటుంది. బిఎస్ఎన్ఎల్ ప్రకటించిన ఈ ప్లాన్ రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి సంస్థలకు గట్టి పోటీనివ్వనుందని భావిస్తున్నారు. మొదటి ఆరు నెలల పాటు అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు ప్రతి రోజూ 1జిబి డేటా లభిస్తుంది. డేటా పరిమితి దాటిన తర్వాత 40 కేబీపీఎస్ వేగంతో డేటా వస్తుంది. ఈ ఆరునెలల పాటు ముంబయి, ఢిల్లీ సర్కిల్స్ మినహా రోమింగ్ కూడా ఉచితంగా లభిస్తుంది. ఇక ప్రతిరోజూ 100 ఎస్సెమెస్‌లు లభిస్తాయి. మిగతా 185 రోజులకు వాయిస్ కాల్స్ నిమిషానికి 60 పైసలు చార్జ్ చేస్తుంది. ఈ ఆఫర్ గురువారం నుంచి అందుబాటులోకి వస్తుంది.ఈ ప్లాన్‌తో పాటు మరో రెండు ప్లాన్లను బిఎస్ఎన్ఎల్ ఇప్పటికే అందిస్తోంది. రూ.549 తో రీచార్జ్ చేసుకుంటే రోజూ 2జిబి డేటా 60 రోజుల పాటు లభిస్తుంది. రూ.198తో రీచార్జ్‌తో రోజూ 1జిబి చొప్పున 24 రోజుల పాటు పొందవచ్చు.

కార్పొరేషన్ బ్యాంకు మౌన ప్రదర్శన



మన తెలంగాణ/హైదరాబాద్: రుణం తీసుకొని చెల్లించకుండా ఇబ్బందిపెడుతున్న ఖాతాదారుల ఇళ్లు, కార్యాలయాల ముందు మౌన ప్రదర్శనలతో ఒత్తిడి తేవాలని కార్పొరేషన్ బ్యాంకు నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం అమీర్‌పేటలోని రాఘవ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ముందు బ్యాంకు ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకొని మౌనంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. రుణ ఎగవేతల (ఎన్‌పిఎ) ఖాతాలు తగ్గించడం, ప్రజల సొమ్మును, బ్యాంకులను సంరక్షించడం కోసమే ఈ విధంగా చేస్తున్నామని బ్యాంకు చీఫ్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1995లో మెడికల్ పరికరాల కోసమని రూ.5 లక్షల రుణాన్ని డాక్టర్ కెవి రమణారావు తీసుకున్నారని, గత 23 ఏళ్లుగా రుణం తీర్చే ప్రయత్నమే చేయలేదని చీఫ్ మేనేజర్ అనిత ఆరోపించారు.

షియోమీ నుంచి రెడ్‌మి నోట్ 5, ఎంఐ టివి4



న్యూఢిల్లీ: షియోమి చెప్పినట్టుగానే కొత్త టివి, స్మార్ట్‌ఫోన్‌లను లాంచ్ చేసింది. న్యూఢిల్లీ వేదికగా రెడ్‌మి నోట్ 5, రెడ్‌మి నోట్ 5 ప్రొ పేర్లతో రెండు సరికొత్త స్మార్ట్‌ఫోన్లతో పాటు తొలిసారి భారత్‌లో ఎంఐ స్మార్ట్ టివి4ను కూడా కంపెనీ విడుదల చేసింది. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్8 కంటే పలుచగా ఈ ఎంఐ టివి ఉంది. రెడ్‌మి నోట్ 4 తర్వాత కొనసాగింపుగా వచ్చిన రెడ్‌మి నోట్ 5ను విడుదల చేస్తున్నట్టు కంపెనీ ఇండియా హెడ్ మనుకుమార్ జైన్ తెలిపారు. రెడ్‌మి నోట్ 4తో పోలిస్తే ఈ స్మార్ట్‌ఫోన్ బెజెల్‌లెస్ డిజైన్, అతిపెద్దగా 5.99 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంది. నాలుగు రంగుల్లో అందుబాటులో ఉండే ఈ రెండు స్మార్ట్‌ఫోన్లను వచ్చే వారం నుంచి ఫ్లిప్‌కార్ట్, ఎంఐ.కామ్‌లలో ఈనెల 22న మధ్యాహ్నం 12 గంటలకు విక్రయించనుంది. అనంతరం ఆఫ్‌లైన్‌గా వీటిని అందుబాటులోకి తీసుకురానుంది.

రెడ్‌మి నోట్ 4

రెడ్‌మి నోట్ 4 స్మార్ట్‌ఫోన్ 12 మెగాపిక్సెల్ సెన్సార్‌ను ఈ ఫోన్ కలిగి ఉంది. స్నాప్‌డ్రాగన్625 ప్రాసెసర్ కింద 3జిబి ర్యామ్ + 32జిబి స్టోరేజ్, 4జిబి ర్యామ్ + 64జిబి స్టోరేజ్ వేరియంట్లలో దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చింది. వీటి ధరలు రూ.9,999గా, రూ. 11,999గా ఉన్నాయి. బ్యాటరీ సామర్థ్యం 4000 ఎంఎహెచ్‌గా ఉంది. గతేడాది మోడల్ కంటే సగం మిల్లీమీటర్ పలుచగా ఉంటుందని సంస్థ పేర్కొంది.

రెడ్‌మి నోట్ 5 ప్రొ

6జిబి ర్యామ్‌తో వచ్చిన తొలి నోట్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ రెడ్‌మి నోట్ 5.. 4జిబి ర్యామ్+64జిబి ఇంటర్నల్ స్టోరేజ్, 6జిబి ర్యామ్ + 64జిబి స్టోరేజ్ వేరియంట్లలో ఇది లభ్యమవుతుంది. వీటి ధరలు రూ.13,999గా, రూ.16,999గా ఉన్నాయి. ఫేస్ అన్‌లాక్ ఫీచర్‌ను కూడా ఈ స్మార్ట్‌ఫోన్‌తో షియోమి తన వినియోగదారులకు ప్రవేశపెట్టింది. 20 మెగాపిక్సెల్‌తో సెల్ఫీ షూటర్ కలిగి ఉంది. బ్యాక్‌సైడ్ 12 మెగాపిక్సెల్, 5 మెగాపిక్సెల్ సెన్సార్లతో డ్యూయల్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది.

ఎంఐ స్మార్ట్ టివి4

షియోమీ సంస్థ దేశంలోని తొలిసారిగా ఎంఐ టివి4ని విడుదల చేసింది. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్8 కంటే పలుచగా ఈ ఎంఐ టివి ఉంటుందని సంస్థ చెబుతోంది.
ప్రపంచంలోనే అత్యంత పలుచైన ఎల్ఇడి టివి ఇదేనని షావోమి పేర్కొంది. దీని ధర రూ.39,999గా కంపెనీ నిర్ణయించింది. ఎంఐ టివి 4 తోపాటు ఎంఐ టివి రిమోట్‌ను కూడా షావోమి తీసుకొచ్చింది. దీనిలో కేవలం 11 బటన్లు మాత్రమే ఉన్నాయి. హాట్‌స్టార్, వూట్, సోనీ లివ్, హంగామా ప్లే, జీ5, సన్ నెక్స్ట్, వియూ, టివిఎఫ్, ఫ్లిక్‌స్ట్రీ వంటి వాటితో షావోమి భాగస్వామ్యం ఏర్పరుచుకుంది. వీటి భాగస్వామ్యంతో 5 లక్షల గంటల కంటెంట్‌ను అందించనున్నట్టు పేర్కొంది. దీనిలో 80 శాతం కంటెంట్‌ను పూర్తిగా ఉచితమని కూడా తెలిపింది.

టాప్ గెయినర్స్ (+)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	లాభం %
టెక్ మహీంద్ర	614.60	588.50	611.50	590.35	21.15	3.58
ఇండియాబుల్స్	1,369.00	1,323.00	1,348.20	1,314.85	33.35	2.54
భారతి ఎయిర్‌టెల్	438.50	426.30	434.80	424.40	10.40	2.45
అదానీ పోర్ట్స్	416.80	405.00	413.00	403.35	9.65	2.39
కోల్ ఇండియా	309.45	300.00	306.95	300.65	6.30	2.10
రిలయన్స్	942.50	921.00	933.65	915.50	18.15	1.98
బజాజ్ ఫైనాన్స్	1,696.95	1,651.55	1,669.95	1,643.80	26.15	1.59
విప్రో	296.75	289.55	293.45	288.95	4.50	1.56
టాటామోటార్స్	382.30	370.60	376.85	371.80	5.05	1.36
లార్సెన్	1,372.50	1,345.60	1,361.20	1,350.50	10.70	0.79

టాప్ లూజర్స్ (-)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	నష్టం %
ఎస్ బ్యాంకు	337.85	318.95	320.35	335.40	15.05	4.49
ఎస్‌బిఐ	288.70	275.00	276.20	288.75	12.55	4.35
యాక్సిస్ బ్యాంకు	565.85	540.10	543.90	564.20	20.30	3.60
భారతి ఇన్‌ఫ్రాటెల్	340.40	325.25	327.40	338.25	10.85	3.21
ఒఎన్‌జిసి	192.00	184.30	185.75	191.00	5.25	2.75
సన్ ఫార్మా	591.80	571.20	574.80	589.15	14.35	2.44
హెచ్‌పిసిఎల్	395.75	380.60	382.65	391.45	8.80	2.25
ఐసిఐసిఐ బ్యాంకు	327.00	316.55	318.95	326.25	7.30	2.24
టిసిఎస్	2,974.45	2,892.50	2,911.80	2,967.30	55.50	1.87
బిపిసిఎల్	469.90	459.10	460.10	467.55	7.45	1.59

ఆప్ వచ్చాక అవినీతి తగ్గింది : కేజ్రీవాల్



న్యూఢిల్లీ: రాజధాని ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి తగ్గిందని ఆ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీ కలిగిన ఆప్ ప్రభుత్వాన్ని మూడేళ్ల క్రితం ప్రజలు ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఆప్ సర్కార్ మూడో వార్షికోత్సవం సందర్భంగా ఒక వీడియోలో కేజ్రీవాల్ ఆ వివరాలు వెల్లడించారు. ఎన్నికల్లో వాగ్దానం చేసినట్టుగానే త్వరలోనే తమ ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైఫై, ఇంటర్నెట్ సేవలను అందిస్తుందన్నారు. ఈ ఏడాది నుంచే దాన్ని అమలు చేస్తామని, తేదీని కూడా త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. ఇందుకోసం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రభుత్వ నిధులకు సంబంధించిన ప్రతి పైసా విద్యుత్, నీళ్లు, మొహల్లా క్లినిక్‌లు, ఆసుపత్రులు, రోడ్లు, స్కూళ్లు, కాలేజీలు వంటి అభివృద్ధి పనులకే ఖర్చు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల హక్కుల కోసం ప్రతి అడుగూ ఆచితూచి వేశామని, దానికి భగవంతుడు కూడా తోడున్నాడని అన్నారు. తన పాలనపై కేంద్ర ప్రభుత్వం కక్షగడుతూ మొదటి నుంచి ఇబ్బందులకు గురిచేస్తూ వస్తోందని ఆరోపించారు. కేంద్రం కుట్రలను ప్రజలు జాగ్రత్తగా గమనిస్తూ వస్తున్నారని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని కేజ్రీవాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇక సినిమాలు చేయను : కమల్



చెన్నై : రాబోతున్న రెండు సినిమాల తరువాత తాను సినిమాలు చేయనని విశ్వనటుడు కమల్‌హాసన్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. డబ్బులు దాచుకునేందుకు తాను రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన తెలిపారు. తాను నటుడిగా చనిపోయేందుకు ఇష్టపడడం లేదని, నాయకుడిగానే చనిపోతానని ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే పూర్తిగా రాజకీయాలపై దృష్టి పెట్టానని ఆయన పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రావాలని పదేళ్ల క్రితమే నిర్ణయం తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆయన తేల్చి చెప్పారు.

అమరులను విభజించి చూడం

న్యూఢిల్లీ : ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసి చేసిన వ్యాఖ్యలపై సైన్యం స్పందించింది. అమరసైనికులను మతపరంగా విభజించి చూడబోమని స్పష్టం చేసింది. బుధవారంనాడు నార్తర్న్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ దేవరాజ్ అంబు మాట్లాడుతూ 'మేం అమర సైనికులకు మతాన్ని ఆపాదించబోము, ప్రకటనలు చేసేవారికి ఆర్మీ గురించి బాగా తెలిసి ఉండకపోవచ్చు' అన్నారు. శత్రువు సరిహద్దుల్లో విఫలమైనందు వల్ల సున్నితమైన లక్ష్యాలపై దాడి చేస్తున్నట్లు తెలిపారు. వాళ్ళు సరిహద్దుల్లో విఫలమైనపుడు శిబిరాలపై దాడి చేస్తున్నారన్నారు. హిజ్బుల్ ముజాహిదీన్, జైషే మహ్మద్, లష్కరే తొయిబా మధ్య పరస్పర అనుబంధం ఉందన్నారు. ఆయుధం పట్టిన ఎవరైనా రాజ్యానికి వ్యతిరేకమేనని, ఉగ్రవాదేనని, అటువంటివారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. అంతకుముందు అసదుద్దీన్ మాట్లాడుతూ 'మేం (ముస్లింలు) మా ప్రాణాలను ఇస్తున్నాం, అయితే ఉగ్రవాదులు మతం ఆధారంగా ఎవరిపైనా వివక్ష చూపించరు కాబట్టి మమ్మల్ని కూడా చంపుతున్నారు. వాళ్ళు అందరినీ భారతీయులుగానే చూస్తున్నారు. కానీ మా చిత్తశుద్ధిని ఇప్పటికీ ప్రశ్నిస్తున్నవారు మన దేశంలో చాలా మంది ఉన్నారు' అన్నారు. ముస్లింలను ప్రశ్నిస్తూ, పాకిస్థానీలంటున్నారని ఆరోపించారు. సుంజువాన్ ఉగ్రవాద దాడిలో మరణించిన ఏడుగురిలో ఐదుగురు ముస్లింలేనని అసదుద్దీన్ గుర్తు చేశారు.

అన్బుమణి రాందాస్‌కు గుండెపోటు




చెన్నై : కేంద్ర మాజీ మంత్రి, ఎంపి అన్బుమణి రాందాస్‌కు బుధవారం గుండెపోటు వచ్చింది. వెంటనే ఆయనను ఇక్కడి అపోలో ఆస్పత్రికి తరలించారు. రాందాస్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అన్బుమణి రాందాస్ పిఎంకె యూత్‌వింగ్ అధ్యక్షుడిగా ఉన్నారు. ధర్మపురి నియోజకవర్గం నుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఎన్నికల కమిషనర్ల వేతనాలు పెంపు

న్యూఢిల్లీ : ముగ్గురు ఎన్నికల కమిషనర్ల వేతనాలు దాదాపు రెండు రెట్లు పెరిగాయి. ఇటీవలే సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల వేతనాలు పెరిగిన విషయం తెలిసిందే. తాజా పెంపుతో ముఖ్య ఎన్నికల కమిషనర్ సహా ముగ్గురు కమిషనర్ల వేతనాలు సుప్రీంకోర్టు జడ్జిల వేతనాలతో సమానం కానున్నాయి. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల వేతన పెంపుపై జనవరి 25న ప్రభుత్వం చేసిన చట్టాన్నే ఎన్నికల కమిషన్‌కు కూడా అన్వయించినట్లు ఎన్నికల ప్యానల్ అధికారులు పేర్కొన్నారు. దీంతో సుప్రీం జడ్జీలు, హైకోర్టు చీఫ్ జస్టిస్ నెలసరి వేతనం మాదిరే ఇప్పుడు ముగ్గురు కమిషనర్లు కూడా ప్రస్తుతం ఉన్న రూ.90 వేల నుంచి రూ. 2.50 లక్షలను అందుకోనున్నారు. ఈ వేతనాలను జనవరి 1, 2016 నుంచి అమలు చేయనున్నారు. దీని ద్వారా మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్లు, కమిషనర్లు కూడా లబ్ధి పొందనున్నారు. ఎన్నికల కమిషన్ చట్టం 1991 సెక్షన్ 3 ప్రకారం చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల వేతనాలు సుప్రీంకోర్టు జడ్జీ వేతనంతో సమానంగా ఉండాలి.

అక్టోబర్ 31న ఐక్యత విగ్రహావిష్కరణ



వడోదర: సర్దార్ పటేల్‌గా ప్రసిద్ధులైన వల్లబ్భాయ్ ఝూవేర్ భాయ్ పటేల్ 18 మీటర్ల ఎత్తైన విగ్రహాన్ని అక్టోబర్ 31న ఆవిష్కరించేందుకు గుజరాత్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. భారత తొలి హోం మంత్రి, తొలి ఉప ప్రధానిగా పనిచేసిన సర్దార్ పటేల్ జయంత్యుత్సవం అక్టోబర్ 31న విగ్రహావిష్కరణ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. వడోదరకు 100 కిమీ. దూరంలో కేవాడి వద్ద నర్మదా నదిపై నిర్మించిన సర్దార్ సరోవర్ డ్యామ్‌కు 3.32 కిమీ. దూరంలో ఉన్న సధు వద్ద సర్దార్ పటేల్ ఎత్తైన విగ్రహాన్ని ప్రతిష్టించబో తున్నారు. ఇది అక్టోబర్ 31న ఆవిష్కరణకు సిద్ధం కాగలదని గుజరాత్ ప్రధాన కార్యద ర్శి జె.ఎన్. సింగ్ అన్నారు. ప్రధాని మోడీ స్వాప్నిక ప్రాజెక్టయిన ఈ విగ్రహ శంకుస్థా పన 2013 అక్టోబర్ 1న జరిగింది. సర్దార్ పటేల్ 'ఉక్కు మనిషి' బిరుదుతో ఎంతగానో ప్రసిద్ధులయ్యారు. రూ. 3000 కోట్ల వ్య యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీనిని ప బ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం(పిపిపి) ఆధారం గా ఇంజినీరింగ్ దిగ్గజ సంస్థ ఎల్ అండ్ టి నిర్మించింది. ఈ 'ఐక్యత విగ్రహం' (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) ప్రపంచంలో అత్యంత ఎత్తైన విగ్రహం కానుంది. ప్రపంచ స్థాయి పర్యాటకులకు ఈ విగ్రహ ప్రదే శం గమ్యస్థానం కాగలదని జె.ఎన్.సింగ్ అభిప్రాయపడ్డారు.

రైలులో గురక శిక్ష



ముంబై: సుదూరంగా ప్రయాణించే రైలులో బిగ్గరగా గురకబెట్టి తోటి ప్రయాణికులకు నిద్ర లేకుండా చేశాడు రామచంద్ర అనే ప్రయాణికుడు. దీంతో మిగతా ప్రయాణికులంతా ఏకమై ఆయనకు 'శబ్ద' శిక్ష విధించారు. రామచంద్రను ఐదు నుంచి ఆరు గంటల పాటు మేల్కొనేలా చేస్తే తాము నిద్ర పోవచ్చని నిర్ణయించారు. జబల్‌పూర్‌లో రైల్లోకి ఎక్కిన రామచంద్ర గురక పెట్టడంతో ఇరువురి మధ్య మొదట కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. చివరకు మేల్కొని ఉండేందుకు రామచంద్ర అంగీకరించడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. గత వారం ఎల్‌టిటి-దర్భాంగ పవన్ ఎక్స్‌ప్రెస్‌లోని 3వ ఏసిలో ఘటన చోటు చేసుకుందని జబల్‌పూర్ డివిజన్ చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ గణేశ్ ఎస్ విర్హా తెలిపారు. తాను మేల్కొని ఉండేలా మిగతా ప్రయాణికులంతా ఒప్పించారని, దీంతో వారిపై జిఆర్‌పి పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదని రామచంద్ర తెలిపారు. గురక సమస్యపై అన్ని రైల్వే జోన్లలో సాధారణంగా ఫిర్యాదులు అందుతూనే ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు.

పదోన్నతులకు మార్గదర్శకాలు

- ఎఆర్ నుంచి సివిల్‌కు వచ్చిన కానిస్టేబుళ్లలో ఆందోళన



మన తెలంగాణ/హైదరాబాద్: పోలీసు శాఖలో సివిల్ కానిస్టేబుళ్ల పదోన్నతిపై ఇప్పటివరకు నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర హోంశాఖ తెర దించింది. ఇందుకు మార్గదర్శకాలను తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాల మేరకు ఈ నెల 17వ తేదీ లోగా కానిస్టేబుళ్ల సినియారిటీ జాబితా సిద్ధం కావాల్సి ఉంది. కొత్త మార్గదర్శకాలతో సివిల్ కానిస్టేబుళ్ళలో సంతోషం చోటుచేసుకోగా ఆర్మ్‌డ్ రిజర్వు (ఎఆర్) నుంచి సివిల్ విభాగానికి బదిలీపై వచ్చిన కానిస్టేబుళ్లు మాత్రం ఆందోళన చెందుతున్నారు. కొత్త మార్గదర్శకాల కారణంగా ఇంతకాలం తాము ఎఆర్‌లో పనిచేసిన కాలాన్ని (దినాలను) పరిగణనలోకి తీసుకునే అవకాశం పోయిందని, మొత్తం సర్వీసులో కేవలం సగం కాలాన్ని మాత్రమే పరిగణనలోకి వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఉదాహరణకు 2000లో ఎఆర్‌లో చేరిన ఓ కానిస్టేబుల్ 2010లో సివిల్ విభాగంలోకి బదిలీ అయితే కొత్త నిబంధనల ప్రకారం అతను పోలీసు శాఖలో చేరిన 2000న పరిగణలోకి తీసుకోకుండా 2005లో చేరినట్లు పరిగణించి సినియారిటీ జాబితాలో పొందుపరుస్తున్నారు. ఈ విధంగా సదరు కానిస్టేబుల్ తన ఐదేళ్ల సర్వీస్‌ను పోగొట్టుకోవాల్సి వస్తుంది. ఎఆర్‌లో తాము పనిచేసిన పనిదినాలను సగం పనిదినాలనే లెక్కిస్తుండడంతో పదోన్నతుల జాబితాలో తమ పేర్లు వెనక్కి పోతాయని వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి వారు సుమారు 400 మంది వరకు ఉంటారు. కొత్తగా వచ్చిన నిబంధనలు తమకు వర్తించపచేయరాదని, ఇప్పుడు ఎఆర్ నుంచి సివిల్‌కు వచ్చిన వారికి అమలు చేయాలని కోరుతున్నారు. తాము దశాబ్దాల క్రితమే సివిల్ విభాగంలోకి వచ్చామని అప్పట్లో ఉన్న ఉత్తర్వుల మేరకే తమకు సినియారిటి జాబితాలో చోటు కల్పించాలని వారు డిజిపిని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 వేల మంది కానిస్టేబుళ్ల సినియారిటి జాబితా సిద్ధం చేస్తున్నారు. ఇందులో కొందరు కొత్తగా విడుదలైన మార్గదర్శకాలను సవాలు చేస్తూ ట్రిబునల్‌ను ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్ పోలీసు కమిషరేట్‌లో పనిచేస్తున్న సుమారు 5341 మంది సివిల్ కానిస్టేబుళ్ల సినియారిటి జాబితాను కమిషనర్ వి.వి.శ్రీనివాస్‌రావు బుధవారం విడుదల చేశారు. ఇదే పద్ధతిలో ఇతర కమిషరేట్ల కమిషనర్లు, ఆయా జిల్లాల ఎస్‌పిలు జాబితాలను విడుదల చేయాల్సి ఉంది.

17లోపు పూర్తయితేనే..

ఈ ప్రక్రియ 17వ తేదీలోపే పూర్తయితే ఆ తరువాత హెడ్ కానిస్టేబుళ్ల ఖాళీ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుంది. కొద్దిమంది కానిస్టేబుళ్లకు పదోన్నతులు లభిస్తాయి. రాష్ట్రంలో కానిస్టేబుళ్లకు పదోన్నతులు రాక మూడున్నరేళ్లు గడుస్తుంది. పదోన్నతుల విషయంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ నుంచి సివిల్‌కు వచ్చిన కానిస్టేబుళ్లు కొంతమంది పదోన్నతుల విషయంలో కోర్టుకు వెళ్లడంతో పదోన్నతుల విషయం అప్పట్లో మరుగున పడింది. గత ఆరు నెలల వ్యవధిలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ నుంచి అదనపు ఎస్‌పి స్థాయి వరకు పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేసింది. ఇక కానిస్టేబుళ్ల పదోన్నతుల అంశం ఒక కొలిక్కి తీసుకువచ్చేందుకు నెల రోజుల నుంచి ఉన్నతాధికారులు కసరత్తు నిర్వహించారు. ఇందులో భాగంగానే కొత్తగా మార్గదర్శకాలను హోంశాఖ రూపొందించారు.

ప్లేస్‌మెంట్స్‌లో ఐఐఎం కలకత్తా రికార్డు

కోల్‌కతా: ఐఐఎం కలకత్తా 100 శాతం ప్లేస్‌మెంట్ సాధించి రికార్డు సృష్టించింది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే 2016-2018 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులందరికీ ప్లేస్‌మెంట్ సాధించామని ఐఐఎం, కల్‌కత్తా ఒక ప్రకటనలో తెలిపింది. కన్సల్టింగ్, ఆర్థిక రంగం బాగా అభివృద్ధి చెందుతోందని, ఆ రంగాల్లోనే ఎక్కువగా నియామకాలు జరుగుతున్నాయని పేర్కొంది. 131 సంస్థల నుంచి మొత్తం 481 ప్రతి పాదనలు రాగా వాటిలో దాదాపు 50 శాతం కన్సల్టింగ్, ఆర్థిక రంగాలకు సంబంధించి ఉన్నాయని తెలిపింది. మొత్తం బ్యాచ్‌లో 27శాతం రిక్రూట్‌మెంట్‌తో అక్సెంచర్ స్ట్రాటజీ కన్సల్టింగ్ రంగం అగ్రశ్రేణి నియామక సంస్థగా పేరు గాంచింది. ఆర్థిక రంగంలో మొత్తం ప్రతిపాద నల్లో 23శాతం నియామకాలు జెపి మోర్గాన్ అండ్ కో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మెరిన్ లించ్, మోర్గాన్ స్టాన్లీ, బెస్సెమర్ వెంచర్ పాట్నర్లు, గోల్డ్‌మన్‌సాచ్, సిటీ బ్యాంక్‌లు చేపట్టాయి. మార్కెటింగ్ 16శాతం, జ నరల్ మేనేజ్‌మెంట్ 14 శాతం, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ 12 శాతం, ఐటి, అనలిటిక్స్ 8 శాతం నియామకాలు చేపట్టాయి. మరికొన్ని సంస్థలు కూడా వీటిలో ఉన్నాయి.

చనుబాలిచ్చిన లింగమార్పిడి మహిళ

- ప్రపంచంలో తొలి అద్భుత వింత



న్యూఢిల్లీ: ప్రపంచంలో తొలిసారిగా 30ఏళ్ల లింగమార్పిడి మహిళ బిడ్డకు చనుబాలిచ్చింది. గమనించాల్సి విషయం ఏమిటంటే ఆ లింగ మార్పిడి మహిళ బిడ్డకు జన్మనివ్వలేదు. డిఐవై హార్మోన్‌ల థెరపి ద్వారా డాక్టర్ ఆమె చనుబాలు పట్టేలా హార్మోన్ల స్థాయి పెంచారు. దాంతో ఆమె చనుబాలు పట్టేందుకు అర్హత సాధించింది. డెయిలీ మెయిల్ దినపత్రిక కథనం ప్రకారం వక్షోజాల పెంపు, వెజినోప్లాస్టి వంటి శస్త్రచికిత్సలు ఏవి చేయించుకోకుండానే ఆ లింగ మార్పిడి మహిళ బిడ్డకు చనుబాలు పట్టింది. ఈ అద్భుతాన్ని న్యూయార్క్‌లోని మౌంట్ సినాయి సెంటర్ ఫర్ ట్రాన్స్‌జెండర్ మెడిసిన్ అండ్ సర్జరీలో డాక్టర్ టామర్ రెసిమాన్ సాధించారు. ఆయన కెనడా నుంచి తెప్పించిన హార్మోన్ డోస్‌లను లింగమార్పిడి మహిళకు బిడ్డ పుట్టడానికి మూడు నెలల ముందు ఇచ్చారు. ఆమె డాక్టర్‌తో తన అనుభవాన్ని పంచుకుంది. దీంతో లింగమార్పిడి వ్యక్తుల వైద్యంలో ఇదో ప్రగతి అంటూ డాక్టర్ సంబరపడిపోయాడు. ఆమె కథనం ట్రాన్స్‌జెండర్ హెల్త్ పత్రికలో ప్రచురితమైంది. లింగ మార్పిడి పొందిన మహిళ ప్రేరేపిత చనుబాలును బిడ్డకు పట్టడం అనేది ఇదే తొలి అధికారిక నివేదిక అంటున్నారు. దీంతో లింగమార్పిడి మహిళలు గర్భం దాల్చడం, ప్రసవించడం, చనుబాలుపట్టడం వంటివన్నీ సాధించొచ్చని డాక్టర్ల బృందం అభిప్రాయపడింది.

ఉద్యోగమివ్వడంలేదు.. చనిపోనివ్వండి!

- రాష్ట్రపతికి లింగమార్పిడి మహిళ వినతి



న్యూఢిల్లీ: 'ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎయిర్ ఇండియాలో ఉద్యోగం ఇవ్వ నిరాకరించారు. నన్ను చనిపోనివ్వండి' అంటూ తమిళనాడుకు చెందిన లింగమార్పిడి మహిళ షానవీ పొన్నుసామి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు వినతి చేసుకుంది. 'వారు లింగమార్పిడి మహిళకు ఉద్యోగమిచ్చే కేటగిరిలేదన్నారు. నాకు అన్ని అర్హతలు, అనుభవం ఉన్నాయి. ఇది నా లింగానికి సంబంధించిన అంశం' అని ఆమె ఎఎన్ఐ వార్తా సంస్థకు తన గోడు విన్నవించుకుంది. 'ఇప్పుడు బతకడమో, చావడమో అనే మార్గాలే నాకున్నాయి. మీరే ఏ దో నిర్ణయించండి' అంటూ ఆమె రాష్ట్రపతికి విన్నవించారు. 'తన లింగం కారణంగా పన్నుల్లో రాయితీ కూడా లభించని తనకు ఉద్యోగ నిరాకరణ ఎలా సమంజసం?' అని ప్రశ్నించింది. పొన్నుసామి ఇంతకుముందు మోడల్‌గా, నటిగా పని చేయడమేకాక, ఎయిర్‌లైన్‌లో కస్టమర్ సపోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసింది. ఎయిర్ ఇండియాలో ఆమె క్యాబిన్ సిబ్బంది ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుంది. ఆమె 'మహిళ' కేటగిరిలో అర్హత పొందినప్పటికీ నాలుగుసార్లు తిరస్కరించారు. కేవలం లింగమార్పిడి కారణంగా తిరస్కరించారన్న విషయం తెలియడంతో వాపోయింది. 2017లో సుప్రీంను ఆశ్రయించగా, ఆ కేసు ఇప్పటికీ పెండింగ్‌లో ఉంది.

విహెచ్‌పి, భజరంగ్‌దళ్ దౌర్జన్యం





అహ్మదాబాద్ : గుజరాత్‌లో విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), దాని అనుబంధ సంఘమైన బజరంగ్ దళ్ కార్యకర్తలు రెచ్చిపోయారు. వ్యాలెంటైన్ డే సందర్భంగా బుధవారం అహ్మదాబాద్‌లోని సబర్మతి నది పరిసర ప్రాంతాలకు విచ్చేసిన జంటలను పట్టుకునేందుకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు విహెచ్‌పి, బజరంగ్ దళ్‌కు చెందిన 10 మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ విషయంపై విహెచ్‌పి స్పందించింది. నది పరిసర ప్రాంతానికి వచ్చిన జంటలను అక్కడి నుంచి వెళ్లిపోమని మాత్రమే తమ కార్యకర్తలు చెప్పారని, ఏ ఒక్కరిపై కూడా దాడి చేయలేదని వివరణ ఇచ్చింది. వ్యాలెంటైన్స్ డే సందర్భంగా సబర్మతి నది వద్దకు వచ్చిన జంటలను కాషాయ గ్రూపులు బెదిరిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తున్నారంటూ సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లినట్లు జోన్ 1 పోలీసు అధికారి చెప్పారు. అనంతరం పది మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిరోధించేందుకు పోలీసు దళాన్ని ఘటనాస్థలి వద్ద మొహరింపజేసినట్లు సబర్మతి రివర్‌ఫ్రంట్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌జె బలోచ్ చెప్పారు. కాగా, అనేక మంది

ప్రేమికులపై దాడికి యత్నం

విహెచ్‌పి, బజరంగ్ దళ్ కార్యకర్తలు కాషాయ జెండాలను, ఇనుప రాడ్లను పట్టుకొని రివర్‌ఫ్రంట్ వద్దకు వచ్చిన జంటలను బెదిరిస్తున్న దృశ్యాలను ఆ దారి వెంట వెళ్లే వారు రికార్డు చేశారు. కొంత మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై అక్కడి నుంచి వెళ్తున్న జంటలను వెంబడిస్తూ వారిపై దాడి చేసిన దృశ్యాలను కూడా చిత్రీకరించారు. ఇదిలా ఉండగా, భారతీయ సంస్కృతికి విరుద్ధమైన వ్యాలెంటైన్స్ డేకు వ్యతిరేకంగా రివర్‌ఫ్రంట్ వద్ద నిరసన ప్రదర్శన చేస్తామని మంగళవారం విహెచ్‌పి అహ్మదాబాద్ నగర శాఖ ప్రకటించింది.

నటి ప్రియా వీడియోనే ఆర్‌ఎస్‌ఎస్‌కు సమాధానం: జిగ్నేష్



అహ్మదాబాద్ : సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్న నటి ప్రియా ప్రకాశ్ వారియర్ వీడియోపై గుజరాత్ దళిత ఫైర్‌బ్రాండ్ నేత, శాసనసభ్యుడు జిగ్నేష్ మేవానీ స్పందించారు. ప్రేమికుల రోజుపై నిరసనలు వ్యక్తంచేసే ఆర్‌ఎస్‌ఎస్‌కు ఈ వీడియోను వీక్షిస్తున్న వారే గట్టి సమాధా నం అని పేర్కొన్నారు. 'మాణిక్య మలరయ పూవీ' వైరల్ హిట్ కావడం వాలెంటైన్స్ డేను నిరసించే ఆర్‌ఎస్‌ఎస్‌కు ఒక సమాధానం. ఒకరిని ద్వేషించడం కన్నా ప్రేమించడాన్ని అధికంగా ఇష్టపడతామని భారతీయులు మరోసారి రుజువు చేశారు' అని జిగ్నేశ్ ట్వీట్ చేశారు. హిందు త్వ అతివాద సంస్థలు మొదటినుంచి ప్రేమికుల రోజును వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. హిందూ మహాసభ, శ్రీరామసేన, భరతసేన, బజరంగ్ దళ్ మొదలైన సంస్థలు మోరల్ పోలీసింగ్ పేరిట ప్రేమికులరోజున బయట కనిపించే జంటలపై దౌర్జన్యం చేసి బలవంతంగా పెళ్లిళ్లు చేస్తున్న ఘటనలు దేశంలో ఇంకా పలు చోట్ల జరుగుతూనే ఉన్నాయి.

ఐఎం ఉగ్రవాది అరీజ్ అరెస్టు

- బాట్లాహౌస్ ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకు తిరుగుతున్న ముష్కరుడు



న్యూఢిల్లీ : ఇండియన్ ముజహిదీన్ ఉగ్రవాది అరీజ్ ఖాన్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకొని తిరుగుతున్న ఖాన్‌ను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. 2008లో ఢిల్లీలో జరిగిన వరుస బాంబు పేలుళ్లతో సహా అనేక బాంబు పేలుళ్ల ఘటనలతో సంబంధాలున్న అరీజ్ ఖాన్ అలియాస్ జునైద్‌ను ఢిల్లీ పోలీస్ ప్రత్యేక బృందం అరెస్టు చేసిందని బుధవారం ఇక్కడ జరిగిన మీడియా సమావేశంలో స్పెషల్ సెల్ డిసిపి ప్రమోద్ సింగ్ కుష్వాహ పేర్కొన్నారు. అరీజ్ ఖాన్ బాంబుల తయారీలోనూ, కుట్రలు చేయడంలోనూ దిట్ట అని చెప్పారు. ఈ ఉగ్రవాది జోక్యంతో జరిగిన ఘటనల్లో దాదాపు 165 మంది మృత్యువాత పడ్డారన్నారు. ఢిల్లీ జామియా నగర్‌లోని బాట్లా హౌస్‌లో సెప్టెంబర్ 19, 2008లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అరీజ్ ఖాన్ తప్పించుకున్నాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ముజాహిద్దీన్ ఉగ్రవాదులు హతం కాగా, అనేక మంది అరెస్టు అయ్యారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు బృందానికి నేతృత్వం వహించిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు ఇన్‌స్పెక్టర్ మోహన్ చంద్ శర్మ మృతి చెందారు. అయితే అతడు ఇప్పుడు కూడా నలుగురితో కలిసి బాట్లా హౌస్‌లోనే ఉన్నాడు. 2007లో ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన పేలుళ్లు, 2008లో జైపూర్ చోటు చేసుకున్న వరుస పేలుళ్లు, అహ్మ దాబాద్‌లో పేలుళ్ల ఘటనల్లో కూడా ఖాన్ నిందితుడిగా ఉన్నట్లు కుష్వాహ తెలిపారు.

థైరాయిడ్‌కు త్వరలో చెక్


- సముద్ర ఉత్పత్తులతో చికిత్స



కోచి: థైరాయిడ్ సమస్యలకు చికిత్స కోసం సముద్ర జీవి నుంచి సేకరించిన సహజ సిద్ధమైన ఒక పదార్థం వాణిజ్య ఉత్పత్తిని త్వరలో సాగించనున్నట్లు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఒకటి ఇటీవల తెలిపింది. కోచిలోని కేంద్ర సముద్ర మత్స్య పరిశోధనల సంస్థ (సిఎంఎఫ్‌ఆర్ఐ) ఈ విషయం తెలిపింది. థైరాయిడ్ గ్రంథి అపసవ్య పనితీరును సరిదిద్దే సముద్ర పోషక పదార్థాన్ని ఈ సంస్థ అభివృద్ధి చేసింది. ఇది క్లినికల్ పరీక్షల తుది దశను చేరుకొంది. త్వరలో దీని వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఆశిస్తున్నారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎ గోపాలకృష్ణన్ ఈ విషయం తెలిపారు. సముద్ర జీవుల నుంచి అటువంటి మరిన్ని ఉత్పత్తులను అభివృద్ధి చేసే పనిలో సంస్థ ఉంది. సిఎంఎఫ్‌ఆర్ఐ మూడు వారాల పాటు నిర్వహించిన శీతాకాల పాఠశాల ముగింపు సభలో గోపాలకృష్ణన్ ఈ విషయం చెప్పారు. సంస్థ ల్యాబ్‌లలో అభివృద్ధి పరిచిన సముద్ర జీవ పదార్థాల ఉత్పత్తిలో పరిశ్రమల జోక్యాన్ని కోరుతూ చర్చలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సావకాశాలను పరిశీలిస్తున్నారు. మధుమేహం, కీళ్ల నొప్పులు, శరీరంలోకొవ్వు పేరుకోవడం రుగ్మతలను ఈ ఉత్పత్తులతో నివారించే సదుపాయాన్ని సంస్థ అభివృద్ధి పరిచింది. భారత దేశంలో సముద్ర ఉత్పత్తులపై పరిశోధనలను సంస్థ ముమ్మరంగా చేపట్టనున్నట్లు కూడా అధికారులు తెలిపారు.



బాలల సంక్షేమానికి సాంకేతికత



న్యూఢిల్లీ: తప్పిపోయిన బాలలను గుర్తించేందుకు, బాలల ప్రయోజనాలకు సాంకేతికతను ఉపయోగించకుంటే ప్రపంచంలో భారత్ సాంకేతిక శక్తి అన్నది కాగితాలకే పరిమితం కాగలదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. బాల న్యాయ బోర్డుల్లో (జెజెబి), బాల సంక్షేమ కమిటీల్లో (సిడబ్ల్యుసి) సాంకేతికతను ఉపయోగించాల్సి అవసరం ఎంతో ఉందని పేర్కొంది. తప్పిపోయిన బాలలను , ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేసే బాలలను, లైంగిక అత్యాచార బాధిత బాలలను గుర్తించడానికి సాంకేతికత ఎంతో తోడ్పడుతుందని న్యాయమూర్తులు మదన్ బి. లోకుర్, దీపక్ గుప్తాతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. 'సాంకేతికంగా మనది శక్తివంతమైన దేశం. ఒకవేళ మనం ఆ సాంకేతికతను ఉపయోగించుకోకుంటే మన సాంకేతిక శక్తి పనికిరానిదవుతుంది. పైగా కాగితాలకే పరిమితం అవుతుంది' అని ధర్మాసనం అభిప్రాయపడింది. కంప్యూటర్లు, ఇంటర్నెట్‌ను ఉపయోగించడం ద్వారా బాలల సమాచారం సులువుగానే సేకరించవచ్చని తెలిపింది. 'ఇది వనరుల నిర్వహణ, ప్రణాళికకు, మహిళా శిశు అభివృద్ధి, బాలల హక్కుల విషయంలో ఉపయోగపడగలదు' అని ధర్మాసనం చెప్పింది. సేకరించిన బాలల సమాచారాన్ని ప్రతి మూడు నెలలకోసారి ఆన్‌లైన్ పర్యవేక్షణ విధానంలో అప్‌డేట్ చేయాలని, ఇదేమంత కష్టమైన పని కాదని సూచించింది. 'సాంకేతికతను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటే పాలన సమర్థవంతం అవుతుంది. అది బాలల జీవితాలపై సకారాత్మక ప్రభావాన్ని చూపగలదు' అన్నది. బాలల న్యాయ చట్టం, దాని నియమాలు అమలు చేయాలని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై తీర్పు చెబుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం పైవిధంగా చెప్పింది. బాలల న్యాయం పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని, బాలల సంక్షేమ చర్యలను చేపట్టడంలేదని ఆ పిల్‌లో పిటిషనర్ పేర్కొన్నారు.



గుండె పోటు చికిత్సలో సహకరించే 'కిట్'

వాషింగ్టన్: ఆసుపత్రుల్లో గుండె పోటు, ఇతర కార్డియో వాస్కులర్ వ్యాధుల చికిత్స ఫలితాలను మెరుగప రిచే సాధారణ 'టూల్ కిట్' ను ఒక కీలక అధ్యయనం సూచిస్తోంది. ఈ కిట్‌లో కేరళ ఆసుపత్రుల్లో ఆయా వ్యాధుల చికిత్స ఫలితాల వివరాలు పొందుపరిచి ఉంటాయి. చెక్ లిస్టులు, అవగాహన పత్రాలు, ప్రతి దశలో చికిత్స తీరుపై సమాచారం వంటి వివరాల వల్ల కేరళ ఆసుపత్రుల్లో చికిత్స మెరుగుపొందినట్లు ఈ అధ్యయనం తేల్చిం ది. అమెరికన్ మెడికల్ అసోసియేషన్ పత్రిక ఈ అధ్యయన నివేదికను ప్రచురించింది. కేరళలో ఇంతకు ముం దు చికిత్సలో అంతరాలను పలు అధ్యయనాలు గుర్తించాయి. 2014 నుంచి 2016 దాకా 63 భారతీయ ఆసుపత్రులలో 21,000 మంది రోగులను అమెరికాకు చెందిన నార్త్ వెస్టర్న్ యూనివ ర్శిటీ, పలు భారతీయ సంస్థలు పరిశీలించాయి. ముఖ్యంగా గుండెపోటు చికిత్స మెరుగుపర్చడానికి జరిగిన అధ్యయనం ఇది. ఏ ఇతర దేశం లో కంటే భారత్‌లో గుండెపోట్లు అధికం. అందువల్ల ఈ అధ్యయనానికి శాస్త్రజ్ఞులు ఎంతో ప్రాధాన్యతను ఆపాదిస్తున్నారు. ఆయా ఆసుపత్రులు ఇచ్చే సాధారణ చికిత్స తర్వాత మెరుగుపరిచిన నూతన చికిత్సా పద్ధతులను అవలంబింపచేశారు. నూతన పద్ధతుల తర్వాత ఫలితాలు మెరుగుచెందడాన్ని గమనించారు. 'స్టెప్డ్ వెడ్జ్' అనే ప్రక్రియను ఈ నూతన చికిత్సా పద్ధతిలో అనుసరించారు.

నేపాల్ ప్రధాని దేవ్‌బాతో రావత్ భేటీ



ఖాట్మండ్: ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ నేపాల్ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దేవ్‌బాతో భేటీ అయ్యారు.బుధ వారం తన మూడు రోజు ల పర్యటన ముగించుకుని ఢిల్లీకి బయల్దేరే ముందు ఆయన దేవ్‌బాను కలిశారు. నేపాల్ ఏకీకరణ జరిగి 250 ఏళ్లు పూర్త యిన సందర్భంగా నేపాల్ సైనిక దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొ నేందుకు రావత్ సోమవారం నేపాల్‌కు వచ్చారు. నేపాల్ ఆర్మీ చీఫ్ రాజేంద్ర ఛెత్రితో ఆయన మంగళ వారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. నేపాల్ పశ్చిమ డివిజన్‌కు చెందిన ప్రధాన కేంద్రాన్ని సందర్శించి సైన్యా ధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన ఖాట్మండ్‌లో నేపాల్ ఆర్మీ మెమోరియల్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఖాట్మండ్‌లో జరిగిన నేపాల్ సైనిక దినో త్సవంలో భారత ఆర్మీకి చెందిన 14వ గూర్ఖా శిక్షణ కేంద్రానికి చెం దిన పైప్స్ అండ్ డ్రమ్స్‌బ్యాండ్, 58వ గూర్ఖా శిక్షణా కేంద్రం మిలటరీ బ్యాండ్ పాల్గొంది.

రోడ్డు ప్రమాదంలో 23 మంది మృతి

ట్రిపోలి: లిబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వలసదారులను తరలిస్తున్న ట్రక్కు అదుపు తప్పి బోల్తా పడటంతో 23 మంది మృతి చెందారు. దాదాపు 100 మంది గాయపడ్డారని ఆస్పత్రి వర్గాలు తెలి పాయి. బుధవారం 300 మందికి పైగా వలసదారులతో వెళ్తున్న ట్రక్కు బాని వాలిద్ పట్టణ సమీపంలో బోల్తా పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది ఎరిత్రియా, సోమాలియా జాతీయులున్నట్లు ఆస్పత్రి అధికార ప్రతినిధి హతెమ్ అల్ త్విజెర్ తెలిపారు.

ఖ్వింగ్‌దావోలో ఎస్‌సిఒ సదస్సు

బీజింగ్: ఈ ఏడాది జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సు జూన్‌లో ఖ్వింగ్‌దావోలో జరుగనుందని చైనా బుధవారం ప్రకటించింది. షాంఘై సహకార సంస్థలో చైనా, రష్యా, కజకిస్థాన్, తజకిస్థాన్, ఉజ్బెకి స్థాన్, భారత్, పాకిస్థాన్ దేశాలు ఉన్నాయి. ఈ సంస్థను స్థాపించిన దేశా లలో ఒకటైన చైనా దీనిలో ప్రధాన భూమికను పోషిస్తోంది. ఈ ఏడాది అట్లానాలో జరిగిన సదస్సులో భారత్, పాకిస్థాన్‌లను కూడా ఈ సంస్థలో పూర్తి స్థాయి సభ్య దేశాలుగా చేర్చుకున్నారు. 'ఎస్‌సిఒ రొటేటింగ్ అధ్య క్షత బాధ్యత కింద చైనా జూన్‌లో ఖ్వింగ్‌దావోలో ఈ ఏడాది సదస్సును నిర్వహించబోతున్నది' అని చైనా విదేశాంగ మంత్రిత్వ ప్రతినిధి జెంగ్ షువాంగ్ తెలిపారు. 'ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతు న్నారా?' అని అడిగిన ప్రశ్నకు ఆయన 'నేను కేవలం సదస్సు జరిగే నెలను మాత్రమే ప్రకటించాను. అయితే ఏయే దేశాల నేతలు హాజరవు తారన్నది ఇంకా నిర్ధారణ కాలేదు. అయితే అన్ని సభ్య దేశాల నేతలూ ఆహ్వానితులే' అన్నారు. దీనికి ముందు చైనాలోని రష్యా రాయబారి ఆంద్రీ దెనిసోవ్ సదస్సు జూన్ 9న జరగొచ్చన్నారు. షాంఘై సహకార సంస్థ సదస్సు జరిగే ఖ్వింగ్‌దావో రేవు పట్టణం ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం. ద్వైపాక్షిక సంబంధాలని మెరుగుపరుచుకోడానికి చైనా, భారత్ ఈ షాంఘై సహకార సంస్థను బాగా ఉపయోగించుకుంటున్నాయని ఇరు దేశాల అధికారులు చెప్పారు. గత నెల బీజింగ్‌లో జరిగిన ఎస్‌సిఒ అంతర్జాతీయ సైనిక సహకార శాఖల సమావేశంలో భారత్ తొలిసారిగా పాల్గొంది. మేజర్ జనరల్ అజయ్ సేథ్ నేతృత్వంలో భారత్ ప్రతినిధి బృందం ప్రధానంగా సహకారంపై చర్చించింది.

పాక్ కొత్త అణ్వాయుధాలు!

అమెరికా హెచ్చరిక



వాషింగ్టన్: స్వల్ప శ్రేణి వ్యూహాత్మక ఆయుధాలు సహా కొత్త తరహా అణ్వాయుధాలను పాకిస్థాన్ తయారు చేస్తోందని అమెరికా ఇంటెలిజెన్స్ బుధవారం హెచ్చరించింది. జైషే మహ్మద్ ఉగ్రవాదులు శనివారం సుంజ్వాన్ సైనిక శిబిరంపై దాడిచేసి ఆరుగురు జవానులను చంపేసిన కొన్ని రోజులకే అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ డాన్ కోట్స్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇంటెలిజెన్స్‌పై సెనెట్ సెలెక్ట్ కమిటీ నిర్వహించిన ప్రపంచవ్యాప్త ముప్పులు అనే సమావేశంలో ఆయన శాసనకర్తలకు ఈ విషయం చెప్పారు. స్వల్ప శ్రేణి వ్యూహాత్మక ఆయుధాలు, సముద్రత తలం నుంచి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, గగన తలం నుంచి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, దీర్ఘ శ్రేణి ఖండాంతర క్షిపణులు సహా కొత్త తరహా అణ్వాయుధాలను పాకిస్థాన్ తయారు చేస్తోందని ఆయన అన్నారు. దీంతో భారత ఉపఖండం ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగొచ్చని అన్నారు. ఉ. కొరియా తన క్షిపణి పరిజ్ఞానాన్ని అనేక దేశాలకు ఎగుమతి చేస్తోందని కూడా చెప్పారు. ఇప్పటికే అది ఆరో, అత్యంత శక్తివంత అణు పరీక్ష కూడా జరిపిందన్నారు.

పాక్ ఉగ్రదాడులు కొనసాగే ప్రమాదం

పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతు గల టెర్రర్ గ్రూపులు భారత దేశం లోపల దాడులు కొనసాగించే ప్రమాదం ఉందని అమెరికా గూఢచారి అధిపతి హెచ్చరించారు. జమ్మూ– కశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడులు పెరిగిన నేపథ్యంలో ఆయన హెచ్చరిక వెలువడడం గమనార్హం. జాతీయ గూఢచారి శాఖ డైరెక్టర్ డాన్ కోట్స్ చేసిన ఈ హెచ్చరిక పాకిస్థాన్‌లో ఉన్న జైష్ ఎ మొహమ్మద్ టెర్రరిస్టులు జమ్మూలోని సంజువాన్ సైనిక శిబిరంపై దాడి చేసిన కొన్ని రోజులకు వెలువడడం గమనార్హం. గత శనివారం ఈ దాడిలో ఆరుగురు సైనికులు సహా ఏడుగురు మరణించారు.ఫిబ్రవరి 12న భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పుల పోరాటం ప్రజ్వరిల్లింది. మిలిటెంట్లు శ్రీనగర్‌లోని కరణ్ నగర్ ప్రాంతంలో దాగొని సిఆర్‌పిఎఫ్ శిబిరంపై దాడి చేయడానికి ప్రయత్నించారు. వారి ప్రయత్నాన్ని భద్రతా దళాలు వమ్ము చేశాయి. అణ్వాయుధాల సామర్థ్యాన్ని కొత్తగా వినియోగించుకోవడం ద్వారా అమెరికా ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నాలు పాకిస్థాన్ కొనసాగిస్తున్నట్లు కూడా నిఘా అధికార్లు పేర్కొన్నారు. టెర్రరిజం పై పోరాటాన్ని వమ్ము చేయడానికి పాక్–ఉగ్ర సంస్థల సంబంధాలు ఉపయోగపడతాయని కూడా కోట్స్ చెప్పారు. చైనాకు దగ్గరగా జరగడం ద్వారా పాకిస్థాన్ అమెరికాకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నట్లు కూడాహెచ్చరించారు. నిఘా వ్యవహారాలపై సెనెట్ ఎంపిక సంఘం ముందు ఆయన అలా సాక్ష్యం ఇచ్చారు.

నెతన్యాహుపై అవినీతి మరక

10 ఏళ్లలో 3 లక్షల డాలర్ల కానుకలు



జెరూసలెం: రెండు అవినీతి, నమ్మక ద్రోహం కేసులలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును దోషిగా ప్రకటించాలని ఇజ్రాయిలీ పోలీసులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అయినప్పటికీ నెతన్యాహు పదవి నుంచి వైదొలగడానికి నిరాకరించి మొండి తనం ప్రదర్శిస్తున్నారు. 14 నెలలపాటు జరిగిన దర్యాప్తు తర్వాత పోలీసులు ఈ ప్రకటన మంగళవారం చేశారు. 68 ఏళ్ల నెతన్యాహుపై విచారణ ప్రారంభించడానికి దేశ ప్రాసిక్యూషన్ వ్యవస్థకు సిఫార్సు చేయడానికి తగిన సమాచారం తమ వద్ద ఉందని పోలీసులు ప్రకటించారు. 2009లో ఆయన ఇజ్రాయిల్ ప్రధాని పదవిని చేపట్టారు. అంతకు ముందు 1996 నుంచి 1999 వరకూ కూడా ఆ పదవిలో ఉన్నారు. 10 ఏళ్ల కాలంలో 300,000 అమెరికా డాలర్లు విలువ చేసే కానుకలను ఆయన స్వీకరించినట్లు రుజువులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. అయితే తన ప్రభుత్వం సుస్థిరంగా ఉందని నెతన్యాహు అన్నారు. రాజీనామా డిమాండ్‌కు కారణమైన పోలీసు దర్యాప్తును ఆయన త్రోసిపుచ్చారు. వైదొలగేది లేదని ప్రకటించారు.

నేరారోపణలో రతన్ టాటా పేరు

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అక్కడి పోలీసులు చేసిన అవినీతి నేరారోపణలో రతన్ టాటా పేరు కూడా ప్రస్తావనకు వచ్చిందని 'వైనెట్ న్యూస్' అనే న్యూస్ పోర్టల్ పేర్కొంది.అయితే అది పూర్తిగా నిరాధారమైనదని టాటా పారిశ్రామిక సంస్థ పేర్కొంది.ఇజ్రాయెల్‌లో పుట్టిన హాలి వుడ్ నిర్మాత మిల్చన్‌కు సాయపడేందుకు నెత న్యాహు సంకల్పించిన ప్రాజెక్టు కార్యరూపం దాల్చి ఉంటే మిల్చన్, ఆస్ట్రేలియ రిసార్టు యజ మాని జేమ్స్ ప్యాకర్, భార తీయ పారిశ్రామికవేత్త రతన్ ఎన్. టాటాకు లబ్ధి చేకూరేదని, ఇజ్రాయెల్ కు నష్టం వాటిల్లి ఉండేదని ఆ న్యూస్ పోర్టల్ పేర్కొంది. ఇజ్రా యెల్–జోర్డాన్ సరిహద్దులో తలపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య మండలి (ఫ్రీ ట్రేడ్ జోన్) ప్రాజెక్ట్ ద్వారా వారు లబ్ధిపొం దుందేవారని సమాచారం. 'కేస్ 1000'గా పిలువబడే ఈ అవినీతి ఆరోపణ కేసులోనెతన్యాహు, ఆయన భార్య సారాకు కోట్లాది ము డుపులు అంది ఉంటాయని అనుమానిస్తున్నారు. తలకు మించిన రక్షణ వ్యయం జరుగుతుందన్న కారణం గానే ఆ ప్రాజెక్టును రద్దు చేశారని సమాచారం.

'తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు' ఎంపికకు సెర్చ్ కమిటీ

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న సివిల్ అధికారులకు 'ఉత్తమ ప్రతిభా' (తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు) పురస్కారాలను అందజేయడం కోసం అర్హులైన అధికారులను ఎంపిక చేయడం కోసం నలుగురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటీ (ఎంపిక కమిటీ)ని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏప్రిల్ 21న 'సివిల్ సర్వీసెస్ డే'సందర్భంగా అధికారులకు అవార్డుల ప్రదానం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన ఐఎఎస్ అధికారి జి.సుధీర్ అధ్యక్షతన పని చేసే ఈ కమిటీలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా,వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్ధసారధి, సాధారణ పరిపాలన శాఖ(జిపిఎంఎఆర్) ముఖ్య కార్యదర్శి సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. సివిల్ అధికారుల స్థాయిలోనే కాకుండా ఆసంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వ్యక్తిగత, గ్రూపు, సంస్థ తరఫున ఈ అవార్డులకు ఎంపికవుతారనిపేర్కొన్నారు.ఆన్‌లైన్‌ద్వారా ఇందుకు సంబంధించిదరఖాస్తు చేసుకోవాలని సిఎస్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎసిబి వలలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు

మన తెలంగాణ/హైదరాబాద్ :హాస్టళ్లకు సరఫరా చేసిన కూరగాయల బిల్లులు మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ కరీంనగర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పి.యాదయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ టి.శ్యామ్‌సుందర్‌లు ఎసిబి చేతికి చిక్కారు. కూరగాయల బిల్లులు మంజూరు చేయాలంటే తమకు రూ.లక్ష లంచం ఇవ్వాలంటూ ఈ ఇరువురూ డిమాండ్ చేస్తున్నారని వ్యాపారి(కూరగాయల కాంట్రాక్టర్) బి.కనకయ్య ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు.కూరగాయల కాంట్రాక్టర్ నుంచి రూ.లక్ష నగదును తన ఇంట్లో శ్యామ్‌సుందర్ తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.డిప్యూటీ డైరెక్టర్ యాదయ్య ఆదేశాల మేరకే లంచం డిమాండ్ చేసినట్లు శ్యామ్‌సుందర్ ఎసిబి అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో స్పష్టం చేశారు. దీంతో ఇద్దరిపై ఎసిబి అధికారులు కేసు నమోదుచేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అశోక్‌బాబుకు కోర్టు ధిక్కార నోటీసు

మన తెలంగాణ/ హైదరాబాద్: హైదరాబాద్ గన్‌ఫౌండ్రీ ఏరియాలో ఉన్న ఏపీ ఎన్జీవో సంఘ భవనంలో నాలుగు గదులు, ఒక హాలు భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘానికి ఇవ్వాలన్న తమ గత ఆదేశాల్ని అమలు చేయకపోవడాన్ని కోర్టు ధిక్కారంగా ఎందుకు పరిగణించకూడదో స్పష్టం చేయాలని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబుకు హైకోర్టు నోటీసు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల్ని అమలు చేయలేదంటూ భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని బుధవారం హైకోర్టు విచారించింది. వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్,న్యాయమూర్తి ఉమాదేవిలతో కూడిన డివిజన్ బెంచ్.. అశోక్‌బాబుకు నోటీసు జారీ చేసింది.విచారణకు స్వయంగా హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. విచారణ నెలరోజులకు వాయిదా వేసింది.

అమెరికా గూఢచారి ప్రధాన కార్యాలయం బయట కాల్పులు

వాషింగ్టన్: అమెరికా గూఢచారి సంస్థ 'నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ' (ఎన్ఎస్ఎ) ప్రధాన కార్యాలయం బయట బుధవారం కాల్పులు జరిగాయి. మేరీల్యాండ్‌లోని ఫోర్ట్‌ల్యాండ్‌లో ఉన్న ఎన్ఎస్ఎ కార్యాలయం బయట ఓ వ్యక్తిని పోలీసులు చుట్టుముట్టి నేలపై పడేసి సంకెళ్లు వేసిన దృశ్యాలను ఎన్‌బిసి న్యూస్ ఛానల్ ప్రసారం చేసింది. ఈ కాల్పుల ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయని, అనుమానితుడిని అరెస్టు చేసినట్లు ఎబిసి స్థానిక అనుబంధమైన ఎన్‌బిసి న్యూస్ ప్రసారం చేసింది. ఆ ప్రదేశంలో ఉన్న కాంక్రీటు అడ్డును నల్లని స్పోర్ట్ యుటిలిటీ వెహికిల్(ఎస్‌యువి) ఢీకొంది.

ఆ వాహనం ముందరి కిటికీలకు తూటాల రంధ్రాలు కనిపించాయి. ఇదిలా ఉండగా పరిస్థితి అదుపులో ఉన్నట్లు ఎన్ఎస్ఎ తెలిపింది. 'ఫోర్ట్ మీడే కాల్పుల గురించి అధ్యక్షుడికి వివరించాం' అని వైట్ హౌస్ తన ప్రకటనలో పేర్కొంది.

ఉద్యోగం నుంచి తొలగిస్తామని నోటీసు ఎలా ఇస్తారు

టిటిడిని ప్రశ్నించిన హైకోర్టు

మన తెలంగాణ/ హైదరాబాద్: తాను హిందువును కాదని చెప్పి ఉద్యోగంలో చేరాక వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామంటూ తిరుమల తిరుపతి దేవస్థానం ఎలా నోటీసులు జారీ చేస్తుందని హైకోర్టు ప్రశ్నించింది. తాము హిందూవేతరులనే విషయాన్ని గోప్యంగా ఉంచి హిందువని చెప్పి ఉద్యోగంలో చేరిన వారికి నోటీసు జారీ చేశారంటే అర్థం చేసుకోవచ్చునని హైకోర్టు అభిప్రాయపడింది. హిందూవేతర్లనుఉద్యోగం నుంచి తొలగిస్తామని టిటిడి నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ క్రిస్టియన్, ముస్లిం మతాలకు చెందిన ఉద్యోగులు హైకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యం బుధవారం విచారణకువచ్చింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి ఉమాదేవిలతో కూడిన డివిజన్ బెంచ్ రిట్‌ను విచారస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది.ఇన్నేళ్లపాటు ఉద్యోగాలు చేసిన వారిని తొలగిస్తామంటే వారంతా ఎక్కడి వెళ్లాలని, వారికి ఎవరు ఉద్యోగాలు ఇస్తారని, వారి కుటుంబాలు ఏం కావాలని బెంచ్ టిటిడిని ప్రశ్నించింది.నాలుగో తరగతి పనివాళ్లు, తోటపనివాళ్లు, పారిశుద్ధ్య పని వాళ్లను తొలగించేస్తామనడంచెల్లదని,వారి నియామక ఉత్తర్వుల సమయంలో హిందువేతరులు అనర్హులనే షరతు పెట్టలేదని బెంచ్ గుర్తు చేసింది.ఇలాంటి చర్యలు ఆషరతు పెట్టని అప్పటి ఇఒ,ఇతర అధికారులపై ఉంటే బాగుంటుందని బెంచ్ అభిప్రాయపడింది.

CURA TECHNOLOGIES LIMITED

Regd. Off : # 12, Software Units Layout, Cyberabad, Hyderabad - 500 081
CIN: L72200TG1991PLC013479
Ph: 040-23111793, Fax: 040 23100385,
Email: secretarial@curasoftware.com, Website: www.curatechnologies.co.in

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHSENDED 31ST DECEMBER, 2017 (Rs in Lacs)

S. No.	PARTICULARS	Quarter ending 31.12.2017 Unaudited	Nine Months Ended 31.12.2017 Unaudited	Quarter ended 31.12.2016 Unaudited
1.	Total Income from Operations	32.09	288.89	270.55
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(32.59)	(71.60)	69.76
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(32.59)	(71.60)	69.76
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/ or Extraordinary items)	(32.59)	(71.47)	69.76
5.	Equity Share Capital	955.50	955.50	955.50
6.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	(798.89)	(798.89)	5014.19
7.	Earnings Per Share(of Rs.10/-each)(for continuing and discontinued operations)-			
	I. Basic:	(0.34)	(0.75)	0.73
	II. Diluted:	(0.34)	(0.75)	0.73

Note: The above is an extract of the detailed format of Quarterly/Half yearly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Half yearly Financial Results are available on the website of BSE at www.bseindia.com and on the Company's website at www.curatechnologies.co.in

By Order of the Board
For CURA TECHNOLGIES LIMITED
Sd/-
G Bala Reddy
Chairman & Managing Director

Place : Hyderabad
Dated : 14th February, 2018

I C S A (INDIA) LIMITED

Regd. Off: # 12, Ground floor, Software Units Layout, Cyberabad, Hyderabad - 500 081
CIN: L72200TG1994PLC016969
Ph: 040-23114923, Fax: 040 23114921, Email: info@icsa-india.com, Website: www.icsa-india.com

EXTRACT OF STATEMENT OF STANDALONE UN-AUDITED RESULTS FOR THE QUARTER ENDED 31ST DECEMBER, 2017 (Rs in Lacs)

S. No.	PARTICULARS	Quarter ending (Current Year ending 31st December, 2017	Year to date/ Year ending 31st March, 2017	Corresponding 3 months ended in the previous year (31-12-2016)
1	Total income from operations (net)	0.00	286.85	0.00
2	Net Profit / (Loss) from Ordinary activities after tax	21.95	(876.21)	(568.77)
3	Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	21.95	(876.21)	(568.77)
4	Equity Share Capital	962.77	962.77	962.77
5	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of Previous year	(115,344.05)	(114,724.82)	(115,064.83)
6	Earning Per Share (before extraordinary items) (of Rs.2/- each)			
	Basic:	0.05	(1.82)	(1.18)
	Diluted:	0.05	(1.82)	(1.18)
7	Earning Per Share (after extraordinary items) (of Rs.2/- each)			
	Basic:	0.05	(1.82)	(1.18)
	Diluted:	0.05	(1.82)	(1.18)

Note: The above is an extract of the detailed format of un-audited results for the quarter ended 31st December, 2017 filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the un-audited result for the quarter ended 31st December, 2017 are available on the website of the stock exchange www.bseindia.com and on the website of the Company.

By Order of the Board
For ICSA (INDIA) LIMITED
Sd/-
G Bala Reddy
Chairman & Managing Director

Place : Hyderabad
Dated : 14-02-2018

INDO AQUATICS LIMITED

Regd. Office: 502, Vamsee Estate, Ameerpet, Hyderabad-500 016

UNAUDITED FINANCIAL RESULT FOR THE QUARTER ENDED 31ST DECEMBER 2017

Amount (Rs.)

Sl. No.	Particulars	Quarter Ended			9 Months ended December 31st		Year Ended
		31.12.2017 (Un-audited)	30.09.2017 (Un-audited)	31.12.2016 (Un-audited)	2017 (Un-audited)	2016 (Un-audited)	31.03.2017 (Audited)
1	Net Sales/Income from Operations	999750	2151830	9707522	5341473	13662730	15513730
2	Other income	306250	240000	1334750	786250	3914250	2447750
3	**Total Income (1+2)**	**1306000**	**2391830**	**11042272**	**6127723**	**17576980**	**17961480**
4	Total Expenditure						
	a) (increase) or decrease in stock	90870	-94990	1115250	-559430	1054520	679270
	b) consumption of raw material	168670	1113810	2850032	2472533	6125316	8486212
	c) Employee Cost	503950	699670	395049	1395109	706746	1091561
	d) other expenditure	118976	215331	1564477	859464	2617814	3252774
	Total Expenditure (a+b+c+d)	**882466**	**1933821**	**5924808**	**4167676**	**10504396**	**13509817**
5	Interest	-	-	-			
6	Depreciation	316514	316514	316514	949542	949542	1266056
7	**Profit/(Loss) before Tax (3-4-5-6)**	**107020**	**141495**	**4800950**	**1010505**	**6123042**	**3185607**
8	Provision for Taxation	0	0	0			-
9	Provision for defferred Taxation	0	0	0			-
10	Exceptional and Extraordinary Items	0	0	0			-
11	**Profit/(Loss) after Tax (7-8-9-10)**	**107020**	**141495**	**4800950**	**1010505**	**6123042**	**3185607**
12	Paid up Equity Share Capital	137614000	137614000	137614000	137614000	137614000	137614000
	(Face value of Rs.10/- each)						
13	Reserves excluding Revaluation Reserve	-	-	-			-
14	**Basic and Diluted EPS for the period (Rs.)**						
	a) Basic	0.01	0.00	0.63	0.13	0.81	0.02
	b) Diluted	0.01	0.00	0.63	0.13	0.81	0.02
15	Aggregate of Non Promoter Shareholding						
	- Number of Shares	3637000	3616830	3637000	3637000	3637000	3616830
	- Percentage of Shareholding	26.43	26.28	26.43	26.43	26.43	26.28
16	Promoter and Promoter Group Share Holding						
	a) Pledged/Encumbered Number of Shares	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	b) Non-Encumbered - Number of Shares	10124400	10144570	10124400	10124400	10124400	10144570
	-percentage of shares (as a % of the total shareholding of promoter and promoter group)	73.57	73.72	73.57	73.57	73.57	73.72
	-percentage of shares (as a % of the total share Capital of the Company	100.00	100.00	100.00	100.00	100.00	100.00

NOTE:
1. The above Results were reviewed by the Audit Committee of Directors and taken on record by the Board of Directors at their meeting held on 14.02.2018.
2. The Operations of the Company relate to one business segment ie., Aquaculture Products.
3. Previous period / year figures have been regrouped wherever necessary.

Place: Hyderabad
Date: 14.02.2018

For INDO AQUATICS LIMITED
Sd/- DIRECTOR

రోహిత్‌పై నెటిజన్ల ఫైర్



ముంబయి: ఐదో వన్డేలో అద్భుత సెంచరీతో భారత్‌ను గెలిపించిన రోహిత్ శర్మపై నెటిజన్లు మండిపడుతున్నారు. అతను స్వార్థ పరుడని, తన వికెట్‌ను కాపాడుకోవాలనే లక్ష్యంతో సహచర క్రికెటర్లను రనౌట్ చేశాడని వారు విమర్శిస్తున్నాడు. ఐదో వన్డేలో రోహిత్ శర్మ శతకంతో కదం తొక్కిన విషయం తెలిసిందే. అయితే శతకం కొట్టినా అభిమానులు మాత్రం రోహిత్‌పై ఆగ్రహంతోనే ఉన్నారు. రోహిత్ ఈ మ్యాచ్‌లో వ్యవహరించిన తీరుపై అభిమానులు విరుచుకు పడుతున్నారు. స్వార్థం కోసం పోయి సహచర ఆటగాళ్లు విరాట్ కోహ్లి, అజింక్య రహానెలను రనౌట్ చేశాడని వారు ఆరోపిస్తున్నారు. లేని పరుగు కోసం ప్రయత్నించి ఇద్దరిని రనౌట్ చేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. వికెట్‌ను కాపాడు కోవాలనే ఏకైక లక్ష్యంతో సహచర క్రికెటర్ల వికెట్లను బలి తీసుకోవడం క్రీడా స్ఫూర్తిగా విరుద్ధమని వారంటున్నారు. ఈ సందర్భంగా రోహిత్ సాధించిన సెంచరీని కూడా వారు తప్పు పడుతున్నారు. స్వార్థం సాధించిన ఈ సెంచరీని ఎలా ఆస్వాదిస్తాడని వారు ప్రశ్నించారు. సెంచరీ సాధించేందుకు రోహిత్ ఏమాత్రం అర్హుడు కాదని వారు పేర్కొంటున్నారు. క్రికెట్‌లో ఇలాంటి స్వార్థ పరులకు తావు లేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

చారిత్రక విజయమిది...

సఫారీ గడ్డపై సిరీస్‌తో కోహ్లి సేన సంచలనం



మన తెలంగాణ / క్రీడా విభాగం

దక్షిణాఫ్రికా గడ్డపై సిరీస్ గెలిచిన తొలి భారత జట్టుగా విరాట్ కోహ్లి సేన చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఎన్నో సార్లు సౌతాఫ్రికాలో పర్యటించిన టీమిండియా ఏనాడు కూడా సిరీస్ గెలుచు కోలేదు. అయితే ఈసారి మాత్రం కోహ్లి సేన ఆ లోటు తీర్చింది. టెస్టుల్లో కూడా గెలిచే అవకాశాలు లభించినా ప్రతికూల పరిస్థితుల్లో దాన్ని సాధించ లేక పోయింది. కానీ, వన్డేల్లో మాత్రం సిరీస్ గెలిచి కొత్త ఆధ్యాయానికి తెర లేపింది. అసాధారణ ఆటతో భారత జట్టు దక్షిణాఫ్రికాను చిత్తు చేసి 4–1తో సిరీస్‌ను కైవసం చేసుకోవడం మరచి పోలేని విషయం. టెస్టుల్లో ఓటమితో భారత్ వన్డేల్లో గెలుస్తుందని ఎవరూ ఊహించలేదు. అయితే భారత్ మాత్రం అద్భుత పోరాట పటిమతో అందరి అంచనాలను తారు మారు చేస్తూ లక్ష్యం దిశగా సాగింది. ఒక్కో మ్యాచ్‌ను గెలుచుకుంటూ సిరీస్‌ను సొంతం చేసుకుంది. మధ్యలో నాలుగో వన్డేలో ఓటమి ఎదురు కావడంతో సిరీస్ గెలుపుపై మళ్లీ అనుమానాలు నెలకొన్నాయి. కానీ, కీలకమైన ఐదో వన్డేలో గెలిచిన టీమిండియా సిరీస్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై ఎదురు లేని శక్తిగా పేరున్న దక్షిణాఫ్రికాను ఓడించడం ఏ జట్టుకైన దాదాపు అసాధ్యమనే చెప్పాలి. ఒక్క ఆస్ట్రేలియా తప్ప సఫారీ గడ్డపై ఆధిపత్యం చెలాయించిన ఘనత ఏ జట్టుకు లేదు. తాజాగా భారత్ కూడా తాను సఫారీలను ఓడించగలనని చాటి చెప్పింది. భారత క్రికెట్ ఈ విజయం కీలక మలుపుగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. విదేశాల్లో రాణించలేదని పేరును రానున్న రోజుల్లో టీమిండియా చెరి పేసుకోవడం ఖాయమని వారు స్పష్టం చేస్తున్నారు. టెస్టుల్లో కూడా దాదాపు సౌతాఫ్రికాను ఓడించినంత పని చేసిన భారత్ వన్డేల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించడం దీనికి నిదర్శనంగా వారు పేర్కొంటున్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ చాలా బలంగా మారడమే దీనికి కారణమని వారంటున్నారు. టెస్టుల్లో దక్షిణాఫ్రికాను మూడు మ్యాచుల్లోనూ రెండేసి ఆలౌట్ చేసిన ఘనత బౌలర్లకు దక్కింది. దక్షిణాఫ్రికా గడ్డపై గతంలో ఏ జట్టు కూడా ఈ ఫీట్‌ను సాధించలేదు. అంతేగాక ఓడిన రెండు టెస్టుల్లో కూడా చాలా వరకు భారత్ ఆధిపత్యం చెలాయించింది. కీలక సమయంలో ఒత్తిడికి గురి కావడంతో తొలి రెండు టెస్టుల్లో ఓటమి పాలైంది. అయితే మూడో టెస్టులో గెలిచి భారత్ సత్తా చాటింది. సొంత గడ్డపైనే కాకుండా విదేశాల్లోనూ గెలిచే సత్తా తనకుందని ఈ మ్యాచ్ ద్వారా భారత్ చాటింది. తాజాగా వన్డే సిరీస్‌ను గెలిచి తాను సౌతాఫ్రికాకు ఏమాత్రం తీసి పోనని, భవిష్యత్తులో ప్రపంచ క్రికెట్‌ను శాసించే సత్తా తనకుందని భారత్ స్పష్టం చేసింది. ఇదే జోరును రానున్న ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో కూడా భారత్ కనబరచడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే గతంలో విండీస్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాల మాదిరిగానే భారత్ కూడా ప్రపంచ క్రికెట్‌ను ఏలడం ఖాయం.

లోపాలు సరిదిద్దుకోవాలి...

భారత్ వన్డే సిరీస్‌ను గెలుచుకున్నా ఇప్పటికీ కొన్ని లోపాలు జట్టును వెంటాడుతూనే ఉన్నాయి. బ్యాటింగ్‌లో ఓపెనర్ శిఖర్ ధావన్, కెప్టెన్ విరాట్ కోహ్లిలు మాత్రమే రాణించారు.





బౌలింగ్‌లో కూడా యువ స్పిన్నర్లు యజువేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్‌లు మాత్రమే సత్తా చాటారు. టెస్టుల్లో రాణించిన భువనేశ్వర్, బుమ్రాలు వన్డేల్లో అంతగా ప్రభావం చూపలేక పోయారు. బ్యాటింగ్‌లో కూడా టాప్ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. ముఖ్యంగా సీనియర్ ఆటగాడు, ఓపెనర్ రోహిత్ శర్మ వైఫల్యం జట్టును వెంటాడింది. తొలి నాలుగు వన్డేల్లో రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను నిరాశే మిగిల్చాడు. కేవలం ఐదో వన్డేలో మాత్రమే సెంచరీతో కదం తొక్కాడు. అజింక్య రహానె కూడా ఒక మ్యాచ్‌లో మాత్రమే రాణించాడు. మిగిలిన వన్డేల్లో అతను పెద్దగా పరుగులు చేయలేక పోయాడు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో రహానె విఫలమయ్యాడనే చెప్పాలి. అతను ఇప్పటికైన బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇక, యువ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కూడా ఆశించి స్థాయిలో రాణించడం లేదు. నిలకడలేమి బ్యాటింగ్‌తో నిరాశ పరిచాడు. యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య కూడా పేలవమైన ఫాంతో సతమతమవుతున్నాడు. బ్యాట్‌తో, బంతితో జట్టుకు అండగా నిలువలేక పోతున్నాడు. సీనియర్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనిది కూడా ఇటువంటి పరిస్థితే. ఒక్క మ్యాచ్‌లోనే ధోని కాస్త మెరుగ్గా ఆడాడు. మిగతా మ్యాచుల్లో అతను సత్తా చాటడంలో విఫలమ్యాడు. కాగా, రానున్న రోజుల్లో టీమిండియా కోచ్, కెప్టెన్ ఈ వైఫల్యాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. లేకుంటే జట్టుకు ఇబ్బందికర పరిస్థితులు తప్పక పోవచ్చు.

రబడాకు జరిమానా

పోర్ట్ ఎలిజబెత్: భారత ఓపెనర్ శిఖర్ ధావన్‌తో అనుచితంగా ప్రవర్తించిన దక్షిణాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడాకు భారీ జరిమానా విధించారు. మంగళవారం జరిగిన ఐదో వన్డే సందర్భంగా రబడా క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడ్డాడని భావించిన మ్యాచ్ రిఫరీ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఐదో వన్డేలో ధావన్ ఔటైన సందర్భంగా రబడా అభ్యంతకరంగా సైగలు చేస్తూ పెవిలియన్ దారి చూపించాడు. అంతేగాక గుడ్‌బై ధావన్ అంటు వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. దీన్ని గుర్తించిన మ్యాచ్ నిర్వాహకులు విచారణకు ఆదేశించారు. విచారణలో రబడా తాను అనుచితంగా వ్యవహరించినట్టు ఒప్పుకున్నాడు. దీంతో అతనికి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోతను విధించారు. అంతేగాక ఒక డిమెరిట్ పాయింట్‌ను కూడా అతని ఖాతాలో జమచేశారు. ఇప్పటికే రబడా డిమెరిట్ పాయింట్ల సంఖ్య ఐదుకు చేరింది. గతంలో నాలుగు చేరిన క్రమంలోనే ఒక మ్యాచ్ సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. ఇదిలావుండగా రానున్న రోజుల్లో రబడా డిమెరిట్ పాయింట్ల సంఖ్య 8కి చేరితే అతనిను తీవ్ర క్రమశిక్షణ చర్యలు ఎదుర్కొక తప్పదు. అదే జరిగితే రెండు టెస్టు మ్యాచ్‌ల నిషేధం కానీ, ఒక టెస్టు, రెండు వన్డేలు లేదా రెండు టి–20లు ఆడకుండా నిషేధం విధిస్తారు. లేదా నాలుగు వన్డేలను ఆడకుండా సస్పెన్షన్ విధించే అవకాశాలు ఉంటాయి. అయితే 2019 ఫిబ్రవరి లోగా రబడా మరో మూడు డిమెరిట్ పాయింట్లు సాధించి నప్పుడే ఈ శిక్షణ ఎదుర్కొంటాడు. లేకుంటే అతన్ని జరిమానాతో సరిపెడుతారు. కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో రబడా చాలా సార్లు అనుచిత ప్రవర్తనతో వార్తల్లో నిలిచాడు. శిక్షలు పడు తున్నా అతనిలో ఏ మాత్రం మార్పు రాక పోవడం గమనార్హం.



ముంబయికి ఆంధ్రా పంచ్



చెన్నై: ఆంధ్రా జట్టు విజయ్ హజారె ట్రోఫీలో మరో విజయాన్ని సాధించింది. గ్రూప్–సిలో భాగంగా బుధవారం జరిగిన చివరి మ్యాచ్‌లో ఆంధ్రా 29 పరుగుల తేడాతో ముంబయిని ఓడించింది. ఈ విజయంతో ఆంధ్రా గ్రూప్–సిలో అగ్రస్థానాన్ని అందుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్రా నిర్ణీత ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసింది. ఓపెనర్‌గా దిగిన వికెట్ కీపర్ శ్రీకర్ భరత్, కెప్టెన్ హనుమ విహారి సెంచరీలతో జట్టును ఆదుకున్నారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ముంబయి కూడా విజయం కోసం తీవ్రంగా పోరాడింది. అయితే కీలక సమయంలో ఒత్తిడికి గురి కావడంతో విజయానికి 29 పరుగుల దూరంలో నిలిచి పోయింది. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయికు ఓపెనర్లు పృథ్వీ షా, జైగోకుల్ శుభారంభం అందించారు. ధాటిగా ఆడిన పృథ్వీ షా రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో వేగంగా 31 పరుగులు చేశాడు. మరోవైపు గోకుల్ 18 పరుగులు సాధించాడు. వీరిద్దరూ వెంటవెంటనే పెవిలియన్ చేరారు. ఈ దశలో ఇన్నింగ్స్‌ను కుదుట పరిచే బాధ్యతను సిద్ధేశ్ లడ్ తనపై వేసుకున్నాడు. ఆంధ్రా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా తన పోరాటాన్ని కొనసాగించాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన లడ్ 4 భారీ సిక్సర్లు, మరో ఆరు ఫోర్లతో 98 బంతుల్లోనే 118 పరుగులు చేశాడు. అయతే మిగతావారు విఫలమం కావడంతో ముంబయి నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 315 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్రాను ఓపెనర్ భరత్, కెప్టెన్ విహారి ఆదుకున్నారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన భరత్ పది ఫోర్లతో 105 పరుగులు సాధించాడు. విధ్వంసక ఇన్నిగ్స్ ఆడిన హనుమ విహారి 115 బంతుల్లోనే 16 ఫోర్లు, మరో ఏడు భారీ సిక్సర్లతో 169 పరుగులు చేశాడు. రికి బుయ్ కూడా వేగంగా 53 పరుగులు నమోదు చేశాడు. దీంతో ఆంధ్రా స్కోరు 344 పరుగులకు చేరింది.

రితికాకు రోహిత్ అరుదైన కానుక





పోర్ట్ ఎలిజబెత్: ఐదో వన్డేలో తాను సాధించిన శతకాన్ని భార్య రితికాకు ప్రేమికుల రోజు బహుమతిగా అంకితమిస్తున్నట్టు పేర్కొన్నాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్‌ను పెట్టాడు. కీలక సమయంలో సాధించిన ఈ శతకం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపాడు. దీన్ని తన సతీమణి రితికాకు అంకితమిస్తున్నట్టు వివరించాడు. కష్ట కాలంలో తన వెన్నంటి నిలిచే భార్యత రితికా అంటే తనకు ఎంతో ఇష్టమన్నాడు. తాను సాధించిన సెంచరీ, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌ను రితికాకు ప్రేమికుల రోజు బహుమతిగా అందిస్తున్నట్టు తెలిపాడు. రోహిత్ పెట్టిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గతంలో పెళ్లి రోజు తన బ్యాటింగ్‌ను చూసేందుకు స్టేడియానికి వచ్చిన భార్య రితికాకు రోహిత్ డబుల్ సెంచరీతో అపురూపమైన కానుక ఇచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో కూడా రోహిత్ పెట్టిన కామెంట్‌కు నెజిజన్ల నుంచి మంచి స్పందన లభించిన విషయం తెలిసిందే.

ఆనందంగా ఉంది...

మరోవైపు చాలా రోజుల తర్వాత మళ్లీ సెంచరీ సాధించడం ఆనందంగా ఉందని రోహిత్ శర్మ అన్నాడు. ఐదో వన్డేలో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన రోహిత్ మీడియా సమావేశంలో మాట్లాడాడు. కీలక సమయంలో సాధించిన సెంచరీ ఎంతో ఊరటనిచ్చిందన్నాడు. పేలవమైన ఆటతో సతమతమయిన తనకు ఈ ఇన్నింగ్స్ ఎంతో ఆనందం కలిగించిందన్నాడు. తొలి నాలుగు వన్డేల్లో కూడా బాగానే ఆడాలని భావించానని, అయితే అందులో సఫలం కాలేక పోయానన్నాడు. ఇదిలావుండగా ఈ సందర్భంగా కొందరు విలేకరులు అడిగిన ప్రశ్నలకు రోహిత్ సహనం కోల్పోయాడు. రెండు, మ్యాచ్‌లలలో విఫలమైనంత మాత్రాన ఒక క్రికెటర్‌పై అదే పనిగా విమర్శలు చేయడం తగదని హితవు పలికాడు. ఏ ఆటగాడికైన కెరీర్‌లో ఇటువంటి పరిస్థితులు ఎదురు కావడం సర్వ సాధారణం అన్నాడు. అంత మాత్రాన అదే పనిగా విమర్శలు చేయడం మంచి కాదన్నాడు. కొంత కాలంగా తాను నిలకడైన ఆటను కనబరిచానని, అయితే ఈ సిరీస్‌లో విఫలం అయిన విషయం వాస్తవమేనన్నాడు. కానీ, తాను ఫాం కోల్పోయానని, తనని పక్కన బెట్టి ఇతరులకు అవకాశం కల్పించాలని మీడియా ప్రతినిధులు కోరడాన్ని రోహిత్ తప్పుపట్టాడు. ఫాం కోల్పోవడం, ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొవడం ప్రతి క్రికెటర్‌కు సాధరణ అంశమేనని, దీన్ని భూతద్దంలో పెట్టి చూడడం మాత్రం మంచిది కాదని రోహిత్ సూచించాడు.

నాకౌట్‌కు హైదరాబాద్

విజయ్ హజారే ట్రోఫీ



మన తెలంగాణ/ హైదరాబాద్: ప్రతిష్ఠాత్మకమైన విజయ్ హజారే వన్డే టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. బుధవారం జింఖానా మైదానంలో జరిగిన కీలకమైన మ్యాచ్‌లో హైదరాబాద్ 84 పరుగుల తేడాతో చత్తీస్‌గఢ్‌ను ఓడించి నాకౌట్‌కు అర్హత సాధించింది. కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో హైదరాబాద్ ఆల్‌రౌండ్ షో అదరగొట్టింది. ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 280 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన చత్తీస్‌గఢ్ కేవలం 196 పరుగులకే కుప్పకూలింది. మహ్మద్ సిరాజ్ ఐదు, మెహది హసన్ రెండు వికెట్లు తీసి చత్తీస్‌గఢ్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బారీ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ప్రత్యర్థి జట్టును సిరాజ్, హసన్‌లు అద్భుత బౌలింగ్‌తో హడలెత్తించారు. వీరిద్దరూ చెలరేగడంతో చత్తీస్‌గఢ్ ఏ దశలోనూ కోలుకోలేక పోయింది. ఓపెనర్ సానిధ్య (2)ను హసన్, మరో ఓపెనర్ శశాంక్ చంద్రకర్ (0)ను సిరాజ్ పెవిలియన్ పంపించారు. వన్‌డౌన్‌లో వచ్చిన వికెట్ కీపర్ మనోజ్ సింగ్ (7), షాబాన్ ఖాన్ (7) కూడా సిరాజ్ వెనక్కి పంపాడు. దీంతో చత్తీస్‌గఢ్ 19 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ఇన్నిగ్స్‌ను కుదుట పరిచే బాధ్యతను కెప్టెన్ అమన్‌దీప్ తనపై వేసుకున్నాడు. అతనికి విశాల్ అండగా నిలిచాడు. ఇద్దరు కలిసి కొద్ది సేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. అయితే 26 పరుగులు చేసిన విశాల్‌ను సందీప్ వెనక్కి పంపాడు. కాగా, తర్వాత వచ్చిన సంజీత్ దేశాయ్ కుదురుగా ఆడాడు. అమన్‌దీప్‌తో కలిసి స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. ఇద్దరు జాగ్రత్తగా ఆడడంతో చత్తీస్‌గఢ్ ఆశలు మళ్లీ చిగురించాయి. అయితే ఆరు ఫోర్లతో 71 పరుగులు చేసి ప్రమాదకరంగా కనిపించిన అమన్‌దీప్‌ను మెహది హసన్ వెనక్కి పంపి మళ్లీ హైదరాబాద్‌కు పైచేయి అందించాడు. తర్వాత చత్తీస్‌గఢ్ మళ్లీ కోలుకోలేక పోయింది. కీలక ఇన్నింగ్స్ ఆడిన దేశాయ్ 47 పరుగులు చేసి రవికిరణ్ చేతికి చిక్కాడు.

ఆదుకున్న సందీప్, రాయుడు..

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్‌కు ప్రారంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్లు రోహిత్ రాయుడు (13), అక్షత్ రెడ్డి (11) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. వికెట్ కీపర్ సుమంత్ (21) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయాడు. దీంతో హైదరాబాద్ 60 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను కుదుట పరిచే బాధ్యతను కెప్టెన్ అంబటి రాయుడు, సందీప్ తమపై వేసుకున్నారు. ఇద్దరు చత్తీస్‌గఢ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. సందీప్ తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగాడు. రాయుడు కూడా దూకుడుగా ఆడాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన రాయుడు రెండు ఫోర్లు, మరో రెండు సిక్స్‌లతో 46 పరుగులు చేశాడు. సందీప్ 4ఫోర్లు, ఒక సిక్స్‌తో 79 పరుగులు సాధించాడు. రవితేజ వేగంగా ఆడి 35 బంతుల్లోనే 45 పరుగులు చేశాడు. ఆకాశ్ భండారీ (25) కూడా చెలరేగి ఆడాడు. దీంతో హైదరాబాద్ స్కోరు 280కి చేరింది.

విదర్భకు సౌరాష్ట్ర షాక్...

ఎజిసి సెంటర్ గ్రౌండ్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో సౌరాష్ట్ర 8వికెట్ల తేడాతో పటిష్టమైన విదర్భపై సంచలన విజయం సాధించింది. ముదుగా బ్యాటింగ్ చేసిన విదర్భ 159 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ ఫైజ్ (6) విఫలమయ్యాడు. సంజయ్ (29) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయాడు. అయితే వికెట్ కీపర్ జితేష్ శర్మ (55) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా శర్మ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. చివర్లో సౌరాష్ట్ర బౌలర్లు మరింత చెలరేగడంతో విదర్భ ఇన్నింగ్స్ 159 పరుగుల వద్దే కుప్పకూలింది. జైదేవ్ ఉనద్కట్, శౌర్య, జడేజా, కమలేష్ రెండేసి వికెట్లు పడగొట్టి విదర్భ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర 34 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఓపెనర్ అవి బరోట్ 13 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 91 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన పుజారా 46 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. దీంతో సౌరాష్ట్ర ఘన విజయం సాధించింది. ఉప్పల్‌లో జమ్మూకశ్మీర్‌తో జరిగిన మరో మ్యాచ్‌లో జార్ఖండ్ 97 పరుగుల తేడాతో ఘన విజయం నమోదు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ నిర్ణీత ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 296 పరుగులు సాధించింది. కెప్టెన్ విరాట్ సింగ్ 11 ఫోర్లతో 96 పరుగులు చేసి జట్టును ఆఉదకున్నాడు. వికెట్ కీపర్ సుమీత్ కుమార్ (35), కుమార్ దియోబ్రత్ (28), రోహిత్ శుక్లా 12 బంతుల్లో 24 (నాటౌట్) రాణించడంతో జార్ఖండ్ భారీ స్కోరును సాధించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన జమ్మూ 199 పరుగులకే కుప్పకూలింది. శుభం ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన శుభం 8ఫోర్లు, ఒక సిక్స్‌తో 74 పరుగులు చేశాడు. మిగతావారు విఫలం కావడంతో జట్టు ఇన్నింగ్స్ 199 పరుగుల వద్దే ముగిసింది.



Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.